# లోకల్ గైడ్

LGTV

జాతీయ దినపత్రిక

LOCAL NEWS GOBAL FOCUS

తెలంగాణ www.localguidenews.com RNI No:APBIL/2013/50718 ఆంధ్రప్రదేశ్

ప్రచురణ :, తెలంగాణ | సంపుటి 12, | సంచిక 284, | పేజీలు -12 | బుధవారం - 20 - ఆగష్టు - 2025 | వెల రూ.2/-

PUBILSHED FROM RANGAREDDY, HYDERABAD, circulated by Adilabad,Bhadradri Kothagudem,Hanumakonda. Jagtial,,Jangoan,Jayashankar Bhupalapally,Jogulamba Gadwal, Kamareddy,Karimnagar,Khammam, Kumuram Bheem Asifabad, Mahabubabad, Mahabubnagar, Mancherial, Medak ,Medchal Malkajgiri, Mulugu, Nagarkurnool,Nalgonda, Narayanpet, Nirmal, Nizamabad, Peddapalli, Rajanna Sircilla, Sangareddy, Siddipet, Suryapet, Vikarabad, Wanaparthy, Warangal,



లోకల్ గైడ్ తెలంగాణ www.localguidenews.com

విలేకరులు కావలెను

సరికొత్త హంగులతో నూతన ఒరవడితో వెలువడుతున్న లోకల్ గైడ్ జాతీయ తెలుగు దినపత్రికలో పని చేయుటకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో జిల్లా ఇన్చార్జీలు, స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకవర్గాల ఆర్సీలు,మరియుమండలాల వారిగా రిపోర్టర్లు కావలెను.
ADVERTISEMENT మేనేజర్లు కావలెను అనుభవము ఉన్నవారికి ప్రాధాన్యత ఇవ్వబడును సంప్రదించండి

8977761499/9110308094


## విపక్షాల ఉప రాష్ట్రపతి అభ్యర్థిగా
# జస్టిస్ బి.సుదర్శన్‌రెడ్డి

**ప్రతిపక్షాల ఉపరాష్ట్రపతి అభ్యర్థిగా మహాత్మా గాంధీ బంధువు?**



దేశంలోని ప్రఖ్యాత న్యాయనిపుణుల్లో బి.సుదర్శన్ రెడ్డి ఒకరు.

ఉప రాష్ట్రపతి ఎన్నికకు సంబంధించి జాతీయస్థాయిలో విపక్ష కూటమి కీలక నిర్ణయం



ఇంటర్నెట్ డెస్క్: ఉప రాష్ట్రపతి ఎన్నికకు సంబంధించి జాతీయస్థాయిలో విపక్ష కూటమి కీలక నిర్ణయం తీసుకుంది. తమ అభ్యర్థిగా సుప్రీంకోర్టు విశ్రాంత న్యాయమూర్తి జస్టిస్ బి.సుదర్శన్‌రెడ్డి పేరును ఖరారు చేసింది. ఈమేరకు కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే ప్రకటన చేశారు. ఇందుకు విపక్ష పార్టీలన్నీ మద్దతు తెలిపాయన్నారు. మిగతా.. 2లో

## విద్యుత్ స్తంభాలపై కేబుల్ వైర్లను
# వెంటనే తొలగించండి: భట్టి విక్రమార్క

రాష్ట్రంలో పలుచోట్ల టీవీ, ఇంటర్నెట్ కేబుళ్ల (వైర్లు) ఏర్పాటులో



నిర్లక్ష్యంతో విద్యుత్ ప్రమాదాలు

హైదరాబాద్ రామంతాపూర్‌లో ఐదుగురి మృతికి రోడ్డుకు అడ్డంగా లాగిన కేబుల్ తెగి విద్యుత్‌లైనుపై పడటమే కారణం

# మోదీ అంటే... భయమా లేక భక్తా?..

## పార్లమెంట్ లో బీఆర్ఎస్ ఎంపీలు పత్తా లేకుండా పోయారు

- తెలంగాణకు యూరియాను మోదీ అడ్డుకుంటున్నారన్న రేవంత్ రెడ్డి
- ఎన్నిసార్లు విజ్ఞప్తి చేసినా కేంద్రం స్పందించడం లేదని ఆవేదన
- మోదీ భజనలో తెలంగాణ కేంద్ర మంత్రులు బిజీ అని విమర్శ



హైదరాబాద్: తెలంగాణ రైతాంగం విషయంలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం కక్షపూరితంగా వ్యవహరిస్తోందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీవ్ర స్థాయిలో ఆరోపించారు. రాష్ట్రానికి అవసరమైన యూరియా సరఫరాను ప్రధాని మోదీ ఉద్దేశపూర్వకంగానే అడ్డుకుంటున్నారని, ఇది తెలంగాణపై ఆయనకున్న వివక్షకు నిదర్శనమని విమర్శించారు. రాష్ట్ర రైతుల అవసరాలను దృష్టిలో పెట్టుకుని, సరిపడా యూరియాను పంపించాలని లేఖలు, విజ్ఞప్తుల రూపంలో ఎన్నిసార్లు కోరినా కేంద్రం నుంచి స్పందన రావడం లేదని సీఎం ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వ ఈ మొండి వైఖరిని తెలంగాణ కాంగ్రెస్ ఎంపీలు పార్లమెంటులో గట్టిగా ఎండగట్టారని ఆయన ప్రశంసించారు. ఈ విషయంలో తెలంగాణ ఎంపీలకు మద్దతుగా నిలిచి, రైతుల మిగతా.. 2లో

## ఉప రాష్ట్రపతి ఎన్నిక.. ఎన్టీఆర్ స్ఫూర్తితో చంద్రబాబు, కేసీఆర్ సహకరించాలి: రేవంత్‌రెడ్డి

దేశంలో రాజ్యాంగ వ్యవస్థలను ఎన్డీయే దుర్వినియోగం చేస్తోంది

"ప్రజాస్వామ్యాన్ని, ఎన్నికల వ్యవస్థలను ఎన్డీయే అపహాస్యం చేస్తోంది

రాజ్యాంగ రక్షణ కోసం పోరాడుతున్న కూటమి ఒక వైపు.. రాజ్యాంగాన్నే రద్దు చేయాలని చూస్తున్న కూటమి మరో వైపు



## కాళేశ్వరం కమిషన్ నివేదిక... హైకోర్టులో కేసీఆర్, హరీశ్ రావు పిటిషన్లు

- జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ నివేదికను కొట్టివేయాలని కోరుతూ పిటిషన్లు
- పీసీ ఘోష్ కమిషన్‌కు విచారణార్హత లేదన్న కేసీఆర్

## యూరియా సమస్యపై తెలంగాణ కాంగ్రెస్ ఎంపీల ఆందోళన



దిల్లీ: తెలంగాణ రైతాంగం ఎదుర్కొంటున్న యూరియా సమస్యను పరిష్కరించాలంటూ పార్లమెంట్ ఆవరణలో రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ఎంపీలు ఆందోళనకు దిగారు. వారితోపాటు కాంగ్రెస్ అగ్ర నాయకురాలు ప్రియాంకగాంధీ నిరసనలో పాల్గొన్నారు. కేంద్ర ప్రభుత్వం తెలంగాణ రైతులపై వివక్ష చూపిస్తోందని ఆరోపించారు. తెలంగాణకు న్యాయంగా దక్కాల్సిన యూరియాను సరఫరా చేయకుండా తెలంగాణ రైతాంగాన్ని ఇబ్బంది పెడుతున్నారని ఎంపీలు మండిపడ్డారు. యూరియాను భాజపా పాలిత రాష్ట్రాలకు దారి మళ్లిస్తున్నారని కాంగ్రెస్ పార్టీ ఆరోపించింది



## కాలిఫోర్నియా ప్రమాదంపై గవర్నర్, ట్రంప్ పాలనా యంత్రాంగం మధ్య మాటల యుద్ధం

- అక్రమ వలసదారులకు లైసెన్స్ ఇచ్చి అమెరికన్ల ప్రాణాలు తీస్తున్నారన్న ట్రంప్ కార్యాలయం
- ట్రంప్ హయాంలోనే ఆ డ్రైవర్ అమెరికాకు వలస వచ్చాడంటూ తిప్పికొట్టిన గవర్నర్
- రాంగ్ యూటర్న్ తీసుకుంటూ ప్రమాదానికి కారణమైన భారత సంతతి డ్రైవర్

# ఓ వ్యక్తి తిరుమల శ్రీవారికి 121 కిలోల బంగారం ఇస్తున్నాడు...
## పేరు చెప్పొద్దన్నాడు: సీఎం చంద్రబాబు




మంగళగిరిలో పీ4 సభ హాజరైన సీఎం చంద్రబాబు

ఓ అజ్ఞాత భక్తుడి గురించి వెల్లడించిన వైనం

అమరావతి: కలియుగ దైవం తిరుమల వెంకటేశ్వర స్వామికి ఓ అజ్ఞాత భక్తుడు అత్యంత భారీ విరాళాన్ని సమర్పించనున్నారు. ఏకంగా 121 కిలోల మేలిమి బంగారాన్ని స్వామివారికి కానుకగా ఇవ్వాలని నిర్ణయించుకున్నారు. ఈ ఆసక్తికర విషయాన్ని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు స్వయంగా వెల్లడించారు. మంగళగిరిలో మంగళవారం జరిగిన 'పీ4' (ప్రజలు, ప్రభుత్వ, ప్రైవేట్ భాగస్వామ్యం) కార్యక్రమంలో ఆయన ఈ విషయాన్ని ప్రకటించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు మాట్లాడుతూ, ఆ అజ్ఞాత భక్తుడి గురించి కొన్ని వివరాలు పంచుకున్నారు. "నాకు బాగా తెలిసిన ఒక భక్తుడు ఉన్నారు. ఆయన ఒక కంపెనీ పెట్టాలనుకుని, ఎంతో కష్టపడి స్థాపించారు. వ్యాపారంలో విజయవంతం అయ్యారు. ఇటీవల తన కంపెనీలోని 60 శాతం వాటాను విక్రయించారు. దాని ద్వారా ఆయనకు సుమారు 1.5 బిలియన్ డాలర్లు, అంటే మన కరెన్సీలో దాదాపు 6 కోట్ల రూపాయలు వచ్చాయి" అని తెలిపారు. "ఈ సంపద అంతా తనకు ఆ వెంకటేశ్వర స్వామి దయ వల్లే వచ్చిందని ఆయన ప్రగాఢంగా మిగతా.. 2లో




## శ్రీశైలం జలాశయం 10 గేట్లు ఎత్తి నీటి విడుదల..

శ్రీశైలం జలాశయానికి వరద ప్రవాహం క్రమంగా పెరుగుతోంది. జూరాల, సుంకేసుల ప్రాజెక్టుల నుంచి 3,38,218 క్యూసెక్కులు చేరుతోంది. దీంతో శ్రీశైలం జలాశయం 10 స్పిల్ వే గేట్లు ఎత్తి 3,04,690 క్యూసెక్కులు నాగార్జునసాగర్‌కు విడుదల చేస్తున్నారు. పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యులేటరీ నుంచి 30,000 క్యూసెక్కులు, ఎడమ గట్టు విద్యుత్ కేంద్రం నుంచి 35,315 క్యూసెక్కులు, కుడిగట్టు విద్యుత్ కేంద్రం నుంచి 30,153 క్యూసెక్కులు విడుదల చేస్తున్నారు. శ్రీశైలం పూర్తి స్థాయి నీటి మట్టం 885 అడుగులు కాగా ప్రస్తుతం 881.70 అడుగులకు చేరింది. నీటి నిల్వ సామర్థ్యం 215.80 టీఎంసీలు కాగా ప్రస్తుతం 197.46 టీఎంసీలుగా కొనసాగుతోంది






## డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ సినిమాల్లో నటించడంపై హైకోర్టులో పిటిషన్

- మాజీ ఐఏఎస్ అధికారి విజయ్ కుమార్ దాఖలు చేసిన పిటిషన్
- 'హరిహర వీరమల్లు' చిత్రానికి ప్రభుత్వ నిధుల దుర్వినియోగం ఆరోపణ
- పవన్ పై సీబీఐ విచారణకు ఆదేశించాలని పిటిషన్‌లో అభ్యర్థన

# "అమెరికా ద్వంద్వ వైఖరి బయటపడింది.
## మేము పోటీపడుతున్న ప్రతి రంగంలో వారు అడ్డుపుల్లలు వేస్తున్నారు'




పరిస్థితి ఎలా మారిందంటే..

ఆ తర్వాత భారత్‌పై గురిపెట్టి..

అమెరికాలో 6,000 మందికి విద్యార్థి వీసాలు రద్దు..!

భారత్ సంబంధాలను నాడు దెబ్బతీసిన సూపర్ 301?

ఇంటర్నెట్‌డెస్క్: "అమెరికా ద్వంద్వ వైఖరి బయటపడింది. మేము పోటీపడుతున్న ప్రతి రంగంలో వారు అడ్డుపుల్లలు వేస్తున్నారు" అని భారత వాణిజ్య మంత్రి పేర్కొన్నారు. ఈ ఆరోపణ ఇప్పటిది కాదు. దాదాపు 35 ఏళ్ల క్రితం నాటి రాజీవ్ గాంధీ ప్రభుత్వంలోని మిగతా.. 2లో




## ఓర్వలేకే రాజధానిపై వైకాపా దుష్ప్రచారం
### మంత్రి వంగలపూడి అనిత

- ఎన్నికల్లో ప్రజలు గుణపాఠం చెప్పినా వైకాపా నేతల్లో మార్పు రాలేదు
- అమరావతి ముంపునకు గురైందంటూ దుష్ప్రచారం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం
- అవాస్తవాలను వాస్తవాలుగా చిత్రీకరిస్తూ ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారు



## పీ4 కింద దత్తత.. స్వచ్ఛందమే: సీఎం చంద్రబాబు

బంగారు కుటుంబాలు- మార్గదర్శులతో సీఎం ముఖాముఖి

పీ-4లో దాదాపు 13 లక్షల బంగారు కుటుంబాలను గుర్తించింది

మార్గదర్శులుగా 1.40 లక్షల మంది

పారిశ్రామిక వేత్తలు, ప్రవాసాంధ్రులు ముందుకొచ్చారు

## దేశాన్ని నెహ్రూ రెండుసార్లు విభజించారు



ఢిల్లీ: భారత తొలి ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూపై ప్రధానమంత్రి నరేంద్ర మోదీ మరోసారి తీవ్ర విమర్శలు గుప్పించారు. సింధు నదీ జలాల ఒప్పందం విషయంలో నెహ్రూ చారిత్రక తప్పిదానికి పాల్పడ్డారని, తద్వారా దేశ రైతాంగానికి తీరని అన్యాయం చేశారని ఆరోపించారు. మంగళవారం జరిగిన ఎన్డీఏ పార్లమెంటరీ సమావేశంలో ప్రధాని ఈ వ్యాఖ్యలు చేశారు. పార్లమెంట్ లైబ్రరీ భవనంలో జరిగిన ఈ సమావేశంలో మోదీ మాట్లాడుతూ, "నెహ్రూ దేశాన్ని ఒకసారి కాదు, రెండుసార్లు విభజించారు. మొదట రాడ్‌క్లిఫ్ లైన్‌తో, ఆ తర్వాత సింధు జలాల ఒప్పందంతో దేశానికి నష్టం చేకూర్చారు" అని వ్యాఖ్యానించారు. ఈ ఒప్పందం కింద సింధు నది జలాల్లో 80 శాతం నీటిని పాకిస్థాన్‌కు ధారాదత్తం చేశారని ఆయన మండిపడ్డారు. ఆ తర్వాత తన కార్యదర్శి వద్ద ఈ ఒప్పందం వల్ల ఎలాంటి ప్రయోజనం కలగలేదని నెహ్రూ స్వయంగా తన తప్పును అంగీకరించారని మోదీ తెలిపారు. ఈ ఒప్పందం పూర్తిగా రైతు వ్యతిరేకమని ఆయన అభివర్ణించారు. రాజ్యాంగం కల్పించిన వాక్ స్వాతంత్ర్యపు హక్కును కాలరాసేందుకు నెహ్రూ హయాంలో రాజ్యాంగ సవరణ చేశారని మోదీ మండిపడ్డారు. ఎన్నికల్లో ఓడిపోతామనే భయంతో 42వ రాజ్యాంగ సవరణ ద్వారా నియోజకవర్గాల సంఖ్యను పెంచారని విమర్శించారు. వెనుకబడిన వర్గాల అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం ఎప్పుడూ కృషి చేయలేదని, తమ ప్రభుత్వం వచ్చాకే వారి అభివృద్ధి మొదలైందని అన్నారు. ఎన్డీయే హయాంలో దేశం మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఎదిగే దిశగా అడుగులు వేస్తోందని అన్నారు.

### నెహ్రూను నిందించడం అలవాటుగా మారింది: ప్రియాంక

ప్రధాని మోదీ వ్యాఖ్యలపై కాంగ్రెస్ నేత ప్రియాంక గాంధీ తీవ్రంగా స్పందించారు. 11 ఏళ్లుగా అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం, తమ బాధ్యతల నుంచి తప్పించుకోవడానికే పదేపదే నెహ్రూను నిందిస్తోందని ఆమె విమర్శించారు. "గతాన్ని పదేపదే తవ్వడం మానేసి, వర్తమానంలో జరుగుతున్న విషయాలపై సమాధానం చెప్పాలి. ఓట్ల దొంగతనం ఆరోపణలపై ఎందుకు మౌనంగా ఉన్నారు? ప్రజలకు జవాబుదారీగా ఉండాలి" అని పార్లమెంట్ వెలుపల మీడియాతో మాట్లాడుతూ ప్రియాంక డిమాండ్ చేశారు.

## ఓ వ్యక్తి తిరుమల శ్రీవారికి 121 కిలోల బంగారం ఇస్తున్నాడు...

"ఈ సంపద అంతా తనకు ఆ వెంకటేశ్వర స్వామి దయ వల్లే వచ్చిందని ఆయన ప్రగాఢంగా విశ్వసించారు. అందుకే స్వామివారికి తిరిగి కృతజ్ఞతగా ఏదైనా సమర్పించుకోవాలని భావించారు. ఈ క్రమంలోనే 121 కిలోల బంగారాన్ని విరాళంగా ఇస్తున్నారు. దీని విలువ సుమారు రూ. 150 కోట్లు ఉంటుంది. అయితే, తన పేరును ఎక్కడా బయటపెట్టవద్దని ఆయన ఒక లేఖ ద్వారా స్పష్టంగా కోరారు" అని చంద్రబాబు వివరించారు. ఈ విరాళం గురించి మరిన్ని ఆసక్తికర విషయాలను చంద్రబాబు పంచుకున్నారు. "సాధారణంగా తిరుమలలో స్వామివారికి రోజుకు సుమారు 120 కిలోల ఆభరణాలు అలంకరిస్తారు. యాదృచ్ఛికంగా ఈ భక్తుడు కూడా 121 కిలోల బంగారం ఇస్తున్నారు. బహుశా ఈ విషయం ఆయనకు తెలిసి ఉండకపోవచ్చు. ఒకే వ్యక్తి ఇంత పెద్ద మొత్తంలో విరాళం ఇస్తున్నారంటే, అది ఆయనకు దేవుడిపై ఉన్న అపారమైన నమ్మకానికి నిదర్శనం" అని చంద్రబాబు పేర్కొన్నారు.

మంచి పనులు చేస్తేనే జీవితానికి సార్థకత: చంద్రబాబు

మంగళగిరిలో జరిగిన ఈ కార్యక్రమంలో భాగంగా, రాష్ట్రంలో పేదరిక నిర్మూలన లక్ష్యంగా ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన 'పీ4' కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా 'బంగారు కుటుంబాలు - మార్గదర్శకుల'తో ముఖాముఖి నిర్వహించారు. పుట్టిన ప్రతి ఒక్కరికీ మరణం తప్పదని, కానీ జీవించిన కాలంలో నలుగురికీ గుర్తుండిపోయేలా మంచి పనులు చేస్తేనే జీవితానికి సార్థకత లభిస్తుందని చంద్రబాబు పిలుపునిచ్చారు. సమాజ సేవ, దాతృత్వం వంటి గుణాలను అలవర్చుకోవాలని, ఆ అజ్ఞాత భక్తుడిని స్ఫూర్తిగా తీసుకోవాలని సూచించారు. ఉగాది నాడు లాంఛనంగా ప్రారంభమైన ఈ పీ4 కార్యక్రమంలో భాగంగా ఇప్పటివరకు రాష్ట్రవ్యాప్తంగా 13 లక్షల బంగారు కుటుంబాలను, 1.40 లక్షల మంది మార్గదర్శులను గుర్తించినట్లు ప్రభుత్వం వెల్లడించింది.

## విపక్షాల ఉప రాష్ట్రపతి అభ్యర్థిగా జస్టిస్ బి.సుదర్శన్‌రెడ్డి

మొదటి పేజి తరువాయి



ఇందుకు విపక్ష పార్టీలన్నీ మద్దతు తెలిపాయన్నారు. ఎన్డీయే అభ్యర్థి రాధాకృష్ణన్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకోవాలని అధికార పక్షం విజ్ఞప్తి చేసిన సమయంలోనే విపక్ష పార్టీలు తమ అభ్యర్థిని ప్రకటించాయి. " దేశంలోని ప్రఖ్యాత న్యాయనిపుణుల్లో బి.సుదర్శన్ రెడ్డి ఒకరు. ఆంధ్రప్రదేశ్, గువాహటి హైకోర్టులతోపాటు సుప్రీంకోర్టులో సేవలందించారు. సామాజిక, ఆర్థిక, రాజకీయ న్యాయంపై స్పష్టమైన అవగాహన కలిగిన వ్యక్తి. ఉమ్మడి అభ్యర్థిని నిలబెట్టాలని ఇండియా కూటమిలోని పార్టీలన్నీ ఓ అభిప్రాయానికి వచ్చి ఏకగ్రీవంగా ఈ నిర్ణయం తీసుకున్నాయి" అని ఖర్గే పేర్కొన్నారు. ప్రతిపక్షాలన్నీ ఒకే పేరును అంగీకరించడం ఎంతో సంతోషంగా ఉందని, ఇది ప్రజాస్వామ్యానికి అతిపెద్ద విజయమన్నారు.

ఉస్మానియా వర్సిటీ నుంచి..



జస్టిస్ బి.సుదర్శన్ రెడ్డి స్వస్థలం తెలంగాణలోని రంగారెడ్డి జిల్లా ఆకులమైలారం. 1946 జులైలో జన్మించిన ఆయన 1971లో ఉస్మానియా యూనివర్సిటీలో లా పూర్తి చేశారు. అనంతరం అదే ఏడాది డిసెంబర్ 27న బార్ కౌన్సిల్‌లో నమోదు చేసుకున్నారు. 1995 మే 2న ఆంధ్రప్రదేశ్ హైకోర్టులో శాశ్వత న్యాయమూర్తిగా నియమితులయ్యారు. 2005లో గువాహటి హైకోర్టు సీజేగా పని చేశారు. 2007-11 మధ్య సుప్రీంకోర్టు జడ్జిగాను సేవలందించిన ఆయన.. 2013 మార్చిలో గోవా తొలి లోకాయుక్తగా బాధ్యతలు స్వీకరించారు. వ్యక్తిగత కారణాలతో ఏడు నెలల్లోనే ఆ పదవికి రాజీనామా చేశారు. మరోవైపు ఉప రాష్ట్రపతి అభ్యర్థిగా సీపీ రాధాకృష్ణన్‌ను ప్రకటించిన ఎన్డీయే.. ఆ ఎన్నికను ఏకగ్రీవం చేయాలని ప్రయత్నాలు చేసింది. ఇందులో భాగంగా కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేకు రక్షణ మంత్రి రాజ్‌నాథ్‌సింగ్ ఫోన్ చేసి మద్దతు ఇవ్వాలని కోరినట్లు సమాచారం. అంతకుముందు భాజపా అధ్యక్షుడు జేపీ నడ్డా కూడా రాధాకృష్ణన్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకోవాలని విపక్షాలకు విజ్ఞప్తి చేశారు. తాజాగా విపక్షాలు కూడా అభ్యర్థిని ప్రకటించడంతో రాధాకృష్ణన్, జస్టిస్ బి.సుదర్శన్ రెడ్డిల మధ్య పోటీ అనివార్యమైంది.

ప్రతిపక్షాల ఉపరాష్ట్రపతి అభ్యర్థిగా మహాత్మా గాంధీ బంధువు?

దేశంలో ఉపరాష్ట్రపతి ఎన్నికల వేడి నెలకొంది. త్వరలో జరగబోయే ఉపరాష్ట్రపతి ఎన్నికలకు ప్రతిపక్షాల ఇండియా కూటమి రాజకీయేతర, పార్టీయేతర అభ్యర్థిని నిలబెట్టే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఈ కోవలో పలువురు ప్రముఖుల పేర్లు పరిశీలనలో ఉన్నాయి. మీడియాకు అందిన వివరాల ప్రకారం ఈ జాబితాలో ఒక శాస్త్రవేత్త, మహాత్మా గాంధీ వారసుడు కూడా ఉన్నారు. వీరిలో ఇస్రో మాజీ శాస్త్రవేత్త ఎం. అన్నాదురై పేరు ప్రముఖంగా వినిపిస్తోంది. భారతదేశ చంద్రయాన్, మంగళయాన్ మిషన్లలో అన్నాదురై కీలక పాత్ర పోషించారు. పద్మశ్రీ అవార్డు గ్రహీత, మహాత్మా గాంధీ ముని మునిమనవడు తుషార్ గాంధీని కూడా ఉప రాష్ట్రపదవికి నామినేట్ చేసే అవకాశాలు కనిపిస్తున్నాయి. రాజకీయేతర వ్యక్తికి మద్దతు ఇవ్వడం ద్వారా, పార్టీ శ్రేణులకు అతీతంగా, విస్తృత ఆమోదం పొందే అవకాశం ఉంటుందని కాంగ్రెస్ భావిస్తోంది. సెప్టెంబర్ 9న జరగనున్న ఉపరాష్ట్రపతి ఎన్నికలకు అభ్యర్థిని నిర్ణయించేందుకు ప్రతిపక్ష పార్టీలు ఈరోజు(మంగళవారం) మధ్యాహ్నం 12.30 గంటలకు న్యూఢిల్లీలోని కాంగ్రెస్ చీఫ్ మల్లికార్జున్ ఖర్గే నివాసంలో సమావేశం కానున్నారు. ఈ సమావేశం అనంతరం ఉపరాష్ట్రపతి అభ్యర్థిపై అధికారిక ప్రకటన వెలువడే అవకాశం ఉంది.

## కాళేశ్వరం కమిషన్ నివేదిక... హైకోర్టులో కేసీఆర్, హరీశ్ రావు పిటిషన్లు

హైదరాబాద్: కాళేశ్వరం ప్రాజెక్టుపై జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ నివేదికను రద్దు చేయాలని కోరుతూ మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్, మాజీ మంత్రి హరీశ్ రావు హైకోర్టులో పిటిషన్లు దాఖలు చేశారు. ప్రస్తుతం ఈ పిటిషన్లు హైకోర్టు రిజిస్ట్రీ పరిశీలనలో ఉన్నాయి. జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్‌కు విచారణార్హత లేదని, ఆ కమిషన్ సమర్పించిన నివేదికను కొట్టివేయాలని వారు కోరారు. జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ తమ విజ్ఞప్తులను పరిగణనలోకి తీసుకోలేదని పిటిషన్‌లో పేర్కొన్నారు. ఈ మేరకు కేసీఆర్, హరీశ్ రావు వేర్వేరుగా పిటిషన్లు దాఖలు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం రాజకీయ కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతోందని వారు ఆరోపించారు. ప్రభుత్వానికి ఏది కావాలో కమిషన్ నివేదిక ఆ విధంగా ఉందని వారు పేర్కొన్నారు. కాళేశ్వరం కమిషన్ ఛైర్మన్ జస్టిస్ పీసీ ఘోష్ సమర్పించిన నివేదికకు ఇటీవల రాష్ట్ర మంత్రివర్గం ఆమోదం తెలిపింది. విచారణకు సంబంధించిన వివరాలను కమిషన్ విశ్లేషణాత్మకంగా నివేదికలో పొందుపరిచిందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. ఈ నివేదికను త్వరలో అసెంబ్లీలో ప్రవేశపెడతామని, అన్ని రాజకీయ పార్టీల అభిప్రాయాలను స్వీకరిస్తామని రేవంత్ రెడ్డి ప్రకటించారు.

## విద్యుత్ స్తంభాలపై కేబుల్ వైర్లను వెంటనే తొలగించండి: భట్టి విక్రమార్క

హైదరాబాద్: విద్యుత్ స్తంభాలపై కేబుల్ వైర్లను యుద్ధప్రాతిపదికన తొలగించాలని ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అధికారులను ఆదేశించారు. ఇటీవల రాష్ట్రంలో పలుచోట్ల టీవీ, ఇంటర్నెట్ కేబుళ్ల (వైర్లు) ఏర్పాటులో నిర్లక్ష్యంతో విద్యుత్ ప్రమాదాలు చోటుచేసుకున్నాయి. తాజాగా హైదరాబాద్ రామంతాపూర్‌లో ఐదుగురి మృతికి రోడ్డుకు అడ్డంగా లాగిన కేబుల్ తెగి విద్యుత్‌లైనుపై పడటమే కారణమని విద్యుత్ పంపిణీ సంస్థ (డిస్కం) అధికారులు ప్రభుత్వానికి నివేదిక ఇచ్చారు. దీంతో మంగళవారం విద్యుత్ శాఖ ఉన్నతాధికారులతో భట్టి సమీక్షా నిర్వహించారు. అనుమతులు లేకుండా ఎలాంటి విద్యుత్ కనెక్షన్లు ఉన్నా వెంటనే తొలగించాలన్నారు. కేబుల్ వైర్లు తొలగింపునకు ఏడాది సమయం ఇచ్చినా ఆపరేటర్లు స్పందించలేదన్నారు. వారి నిర్లక్ష్యం వల్ల ప్రజల ప్రాణాలు పోతున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు.

## కాలిఫోర్నియా ప్రమాదంపై గవర్నర్, ట్రంప్ పాలనా యంత్రాంగం మధ్య మాటల యుద్ధం

అమెరికా: అమెరికాలోని కాలిఫోర్నియాలో జరిగిన ఓ ఘోర ప్రమాదం ప్రస్తుతం ఆ రాష్ట్ర గవర్నర్ కు, దేశ అధ్యక్షుడి పాలనా యంత్రాంగం మధ్య మాటల యుద్ధానికి దారితీసింది. అక్రమ వలసదారులకు డ్రైవింగ్ లైసెన్స్ ఇస్తూ అమెరికన్ల ప్రాణాలు తీస్తున్నారంటూ కాలిఫోర్నియా గవర్నర్ గవిన్ న్యూసమ్ పై అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కార్యాలయం తీవ్రంగా మండిపడింది. గవిన్ తీరు సరిగా లేదని ఆరోపించారు. ఇంకెంతమంది అమెరికన్లు ప్రాణాలు కోల్పోవాలంటూ సోషల్ మీడియా వేదికగా హోంలాండ్ సెక్యూరిటీ ప్రశ్నించింది. అయితే, సదరు డ్రైవర్ ట్రంప్ పాలనలోనే అక్రమంగా దేశంలోకి అడుగుపెట్టాడని, అక్రమ చొరబాట్లను అడ్డుకోవడంలో ఆయన విఫలమయ్యారని గవిన్ కౌంటర్ ఇచ్చారు. ఈ ప్రమాదానికి నువ్వంటే నువ్వే కారణమని పరస్పరం విమర్శలు చేసుకుంటున్నారు. అతడి ఇమిగ్రేషన్ స్టేటస్ ప్రస్తుతం పరిశీలనలో ఉందని, స్థానిక చట్టాల ప్రకారమే లైసెన్స్ మంజూరు చేశామని గవిన్ న్యూసమ్ స్పష్టం చేశారు.

### అసలేం జరిగిందంటే..

భారత సంతతికి చెందిన హర్జిందర్ సింగ్ అమెరికాలోకి అక్రమంగా ప్రవేశించి అక్కడే ఉండిపోయాడు. కాలిఫోర్నియాలో డ్రైవింగ్ లైసెన్స్ తీసుకుని ట్రక్ డ్రైవర్ గా స్థిరపడ్డాడు. ఈ క్రమంలో ఫ్లోరిడా హైవేపై కంటైనర్ ట్రక్కు నడుపుతూ రాంగ్ యూటర్న్ తీసుకున్నాడు. దీంతో వెనకే వచ్చిన ఓ కారు అదుపుతప్పి కంటైనర్ ను ఢీ కొట్టింది. ప్రమాద తీవ్రతకు కారులోని ముగ్గురు అమెరికన్లు అక్కడికక్కడే మరణించారు. కారు మొత్తం ధ్వంసమైంది. ఈ ప్రమాదంపై ట్రంప్ కార్యాలయం స్పందిస్తూ.. అమెరికాలో అక్రమంగా ఉంటున్న హర్జిందర్ సింగ్ కు డ్రైవింగ్ లైసెన్స్ ఇవ్వకుంటే ఈ ప్రమాదం జరిగేది కాదని కాలిఫోర్నియా గవర్నర్ ను నిందించింది.

## డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ సినిమాల్లో నటించడంపై హైకోర్టులో పిటిషన్

అమరావతి: ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ సినిమాల్లో నటించకుండా నిరోధించాలంటూ దాఖలైన పిటిషన్‌పై హైకోర్టులో విచారణ జరిగింది. అయితే, ఈ దశలో ప్రతివాదులకు నోటీసులు జారీ చేసేందుకు న్యాయస్థానం నిరాకరించింది. తదుపరి విచారణను వచ్చే వారానికి వాయిదా వేసింది. వివరాల్లోకి వెళితే, మాజీ ఐఏఎస్ అధికారి విజయ్ కుమార్ సోమవారం ఏపీ హైకోర్టులో ఈ పిటిషన్‌ను దాఖలు చేశారు. ఉప ముఖ్యమంత్రిగా ఉన్న పవన్ కల్యాణ్ సినిమాల్లో నటించడం, వాటిని నిర్మించడం, ప్రచారం చేయడం, వాణిజ్య ప్రకటనల్లో కనిపించడం వంటివి చేయకుండా మధ్యంతర ఉత్తర్వులు ఇవ్వాలని ఆయన తన పిటిషన్‌లో కోరారు. ముఖ్యంగా, 'హరిహర వీరమల్లు' సినిమా నిర్మాణంలో పవన్ కల్యాణ్ తన పదవిని, ప్రభుత్వ నిధులను దుర్వినియోగం చేశారని విజయ్ కుమార్ ఆరోపించారు. ఈ వ్యవహారంపై సీబీఐతో నిష్పక్షపాతంగా విచారణ జరిపించేలా ఆదేశాలు ఇవ్వాలని న్యాయస్థానాన్ని అభ్యర్థించారు. ఈ పిటిషన్‌పై న్యాయమూర్తి డాక్టర్ జస్టిస్ వెంకట జ్యోతిర్మయి ప్రతాప విచారణ చేపట్టారు. ప్రతివాదులైన సీబీఐ, ఏసీబీ, పవన్ కల్యాణ్‌లకు వెంటనే నోటీసులు జారీ చేయాలని పిటిషనర్ తరఫు న్యాయవాది కోరారు. అయితే, న్యాయమూర్తి ఈ అభ్యర్థనను తోసిపుచ్చారు. విచారణను వచ్చే వారానికి వాయిదా వేస్తున్నట్లు ప్రకటించారు. విచారణ జాబితాలో సీబీఐ, ఏసీబీ తరఫు న్యాయవాదుల పేర్లను చేర్చాలని రిజిస్ట్రీకి ఆదేశాలు జారీ చేశారు.

## ఓర్వలేకే రాజధానిపై వైకాపా దుష్ప్రచారం

అమరావతి: ఎన్నికల్లో ప్రజలు గుణపాఠం చెప్పినా వైకాపా నేతల్లో మార్పు రాలేదని ఏపీ మంత్రి వంగలపూడి అనిత అన్నారు. అమరావతి ముంపునకు గురైందంటూ దుష్ప్రచారం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అవాస్తవాలను వాస్తవాలుగా చిత్రీకరిస్తూ ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని.. సొంత మీడియాలో విషం చిమ్ముతున్నారని మండిపడ్డారు. సచివాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో అనిత మాట్లాడారు. "అమరావతిపై వైకాపా అనుకూల మీడియా, సోషల్ మీడియాలో మూకుమ్మడిగా దాడి చేస్తున్నారు. ప్రజల్లో అభద్రతాభావం నింపుతున్నారు. రాజధానిగా అమరావతి కొనసాగాలని లక్షలాదిగా మహిళలు బయటకు వచ్చి పోరాడారు. రాజధాని నిర్మాణం కోసం కేంద్ర ప్రభుత్వ సహకారంతో ఒక్కో ఇటుకా పేర్చుకుంటూ సీఎం చంద్రబాబు ముందుకెళ్తున్నారు. అది చూసి ఓర్వలేక దుష్ప్రచారం చేస్తున్నారు. రాజకీయంగా ఎదుర్కోలేక రాష్ట్ర బ్రాండ్ ఇమేజ్‌ను దెబ్బతీసేందుకు యత్నిస్తున్నారు. ఇలాంటి చర్యలకు పాల్పడేవారిపై రాజద్రోహం కింద కేసులు పెట్టాలి. ప్రకాశం బ్యారేజ్‌లో ఒక్క గేటుకు చిన్న రిపేర్ వస్తే రాద్ధాంతం చేశారు. వైకాపా సొంత పత్రికలో రోజుకో నకిలీ వార్త రాస్తున్నారు. మహిళలపై అసభ్య వ్యాఖ్యలు చేసేవారిపై కఠిన చర్యలు తీసుకోవాలని సీఎం చంద్రబాబు ఆదేశించారు. సోషల్ మీడియా పోస్టులపై ఫ్యాక్ట్ ఫైండింగ్ కమిటీ ఏర్పాటు చేసి నిజానిజాలు పరిశీలిస్తాం. అనంతరం బాధ్యులపై చట్టపరంగా చర్యలు తీసుకుంటాం. ఇలాంటి పోస్టులను అరికట్టేందుకు అవసరమైతే చట్టం తీసుకొచ్చేందుకు కూడా సిద్ధం. తిరుపతి జిల్లా గూడూరుకు చెందిన శ్రీకాంత్ ఇప్పటికే నెల్లూరు జైల్లో జీవిత ఖైదు అనుభవిస్తున్నాడు. పెరోల్ ఇచ్చిన వారంలోపు రద్దు చేసి జైలుకు పంపాం. పెరోల్ ఎవరు ఇచ్చారనేదానిపై దర్యాప్తు చేపట్టాం.. చర్యలు తీసుకుంటాం. దీని వెనుక ఏం జరిగిందో.. ఎవరున్నారో పరిశీలిస్తున్నాం. మాజీ సీఎం జగన్ కొందరిని పెంచి పోషించారు. గతంలో ఉన్నట్లే ఇప్పుడు కూడా కొనసాగుతుందని అనుకోవద్దు. అసాంఘిక శక్తులు, ముఠాలు, రౌడీలు జాగ్రత్తగా ఉండాలి. ఇది వైకాపా ప్రభుత్వం కాదు.. కూటమి ప్రభుత్వమని తెలుసుకోవాలి. అసాంఘిక శక్తులను ఎలా అరికట్టాలో సీఎం చంద్రబాబుకు బాగా తెలుసు" అని హోం మంత్రి అన్నారు.

## "అమెరికా ద్వంద్వ వైఖరి బయటపడింది

ఈ ఆరోపణ ఇప్పటిది కాదు. దాదాపు 35 ఏళ్ల క్రితం నాటి రాజీవ్ గాంధీ ప్రభుత్వంలోని వాణిజ్య మంత్రి దినేష్ సింగ్ చేసిన ప్రకటన. 1989లో భారత్‌పై అమెరికా ప్రభుత్వం 'సూపర్ 301' చర్యలపై స్పందన..!. ఇప్పటి చైనా వలే 1980ల చివర్లో అమెరికా ఆర్థిక వ్యవస్థతో జపాన్ తీవ్ర స్థాయిలో పోటీపడింది. దానిని లక్ష్యంగా చేసుకొని అమెరికా చేపట్టిన చర్యలకు చివర్లో భారత్ బాధిత దేశంగా మారింది. ఇక 2025లో చైనాను టార్గెట్ చేసుకొని ట్రంప్ సర్కారు వాణిజ్య యుద్ధం మొదలుపెట్టింది. వాషింగ్టన్ నుంచి తయారీ రంగాన్ని బీజింగ్ లాగేసుకోవడంతోనే ఈ చర్యలు అని పేర్కొనడం అర్థం చేసుకోవచ్చు. ఇప్పుడు అగ్రరాజ్యం అసలు విషయాన్ని పక్కనపెట్టి భారత్‌పై చర్యలకు నడుం బిగించడం విడ్డూరంగా ఉంది. భారీగా వాణిజ్య మిగులు సాధించిన చైనాకు మినహాయింపులు ఇస్తూ.. భారత్‌తో వాణిజ్య చర్చలను నిలిపివేసింది. నవంబర్ 10 వరకు బీజింగ్‌కు పన్నుల నుంచి ఊరట కల్పించింది. చైనాపై ఆంక్షలు విధిస్తే అంతర్జాతీయ చమురు రేట్లు పెరుగుతాయంటూ అమెరికా విదేశాంగ మంత్రి మార్కో రూబియో పేర్కొనడం మరీ విడ్డూరంగా ఉంది. అమెరికా చర్యలపై ఆ దేశ మాజీ ఎన్ఎస్ఏ జాన్ బోల్టన్ స్పందిస్తూ "చైనా విషయంలో ఉదారంగా ఉండటం.. భారత్‌పై కఠిన వైఖరిని ట్రంప్ అవలంభిస్తున్నారు. రష్యా, చైనా నుంచి భారత్‌ను దూరం చేయడానికి ఏళ్ల తరబడి అమెరికన్లు పడిన శ్రమ వృథాగా మారింది" అని వ్యాఖ్యానించారు. 1980ల్లో జపాన్ రెండో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరించింది. దీనికి వాణిజ్యంలో అమెరికా ప్రధాన ప్రత్యర్థి. టెక్నాలజీ విషయంలో రెండు దేశాలు సహకరించుకొంటున్నా.. వాణిజ్యం విషయంలో మాత్రం విపరీతమైన పోటీ ఉండేది. అమెరికాతో వాణిజ్యంలో జపాన్‌కు బిలియన్ల కొద్దీ మిగులు ఉండేది. అప్పట్లో అమెరికా పత్రికలు దీనిని




తరచూ ఎద్దేవా చేసేవి.

అమెరికాలో 6,000 మందికి విద్యార్థి వీసాలు రద్దు..!

1981లో రోనాల్డ్ రీగన్ అధ్యక్షుడిగా శ్వేతసౌధంలోకి అడుగుపెట్టాక.. వాణిజ్య లోటు తగ్గించుకోవడానికి జపాన్ ఆర్థిక వ్యవస్థను తెరవాలని అమెరికా ఒత్తిడి తీసుకురావడం మొదలుపెట్టింది. కానీ, 1988లో జార్జ్ హెచ్‌డబ్ల్యూ బుష్ హయంలో కఠిన చర్యలు చేపట్టింది. ఆ దేశం ఓమ్నీ బస్ ట్రేడ్ అండ్ కాంపిటేటీవ్‌నెస్ యాక్ట్, 1974 అమెరికా ట్రేడ్ యాక్ట్ సెక్షన్ 301 సవరణలను తీసుకొచ్చింది. అసమంజస వాణిజ్య విధానాలు చేస్తున్న దేశాలను గుర్తించి వాణిజ్య ఆంక్షలు విధించింది. సెక్షన్ 301ను 'సూపర్ 301'గా పిలవడం మొదలుపెట్టారు. మొదట్లో జపాన్ దీని లక్ష్యంగా మారింది. అప్పట్లో పారిశ్రామిక వేత్త అయిన డొనాల్డ్ ట్రంప్ కూడా జపాన్ అమెరికన్ల రక్తం పీల్చేస్తోందని విమర్శించినట్లు 2019లో సీఎన్ఎన్ పేర్కొంది.

ఆ తర్వాత భారత్‌పై గురిపెట్టి..

1989 మే నెలలో సూపర్ 301 దేశాల జాబితాను అమెరికా విడుదల చేసింది. దీనిలోని 8 దేశాల్లో జపాన్, బ్రెజిల్, భారత్ ఉన్నాయి. అప్పట్లో అమెరికాతో వాణిజ్యం కారణంగా భారత్‌కు కేవలం 690 మిలియన్ డాలర్లు మాత్రమే మిగిలేవి. ఇక జపాన్‌కు బిలియన్ల డాలర్ల లబ్ధి ఉండేది. ఆ తర్వాత రాజీవ్ ప్రభుత్వం అధికారం కోల్పోయి వీపీ సింగ్ ప్రధానిగా పగ్గాలు చేపట్టారు. ఆయన కూడా రాజీవ్ వలే అమెరికా ఒత్తిడికి తలొగ్గలేదు. భారత్‌కు అత్యాధునిక టెక్నాలజీ రాకుండా, ఎగుమతులను నిలిపివేయడంతో వాణిజ్య యుద్ధానికి తెరతీసింది. భారత్ బీమా రంగంలోకి అమెరికా కంపెనీలకు అనుమతి, సినీరంగం, హోం వీడియోస్ మార్కెట్లో అవకాశాలు, అగ్రరాజ్య కంపెనీలు ఇక్కడ సంస్థల్లో 50శాతం కంటే వాటాలను కొనుగోలు చేయడానికి అవకాశం వంటివి కీలక డిమాండ్లుగా ఉన్నాయి. భారత్ మాత్రం చాలా సహనంగా ఓపిక పట్టింది.

అమెరికాలోని ఓ చట్టం కారణంగా భారత్‌పై ఆంక్షల్లో జాప్యం జరిగింది. అప్పట్లో ఏ దేశంపైన అయినా చర్యలు చేపట్టాలంటే యూఎస్‌టీఆర్ దర్యాప్తు చేపట్టి.. సదరు దేశం వల్ల అమెరికా కంపెనీలు ఎంత నష్టపోతున్నాయో గుర్తించాలి. దీని వల్ల కొంత జాప్యం చోటు చేసుకొంది. 1990 ఏప్రిల్‌లో చర్చల కారణంగా సూపర్ 301 జాబితా నుంచి జపాన్, బ్రెజిల్‌ను తప్పించారు. భారత్ మాత్రం కొంతకాలం కొనసాగింది. అయితే భారత్‌పై చర్యలు మాత్రం తీసుకోలేదు. ఆ తర్వాత పీవీ నరసింహారావు ప్రభుత్వం భారతలో ఆర్థిక సంస్కరణలను తీసుకొచ్చింది. దీంతో మన మార్కెట్లు తెరుచుకోవడంతో భారత్ తప్పించుకొంది. అమెరికా హఠాత్తుగా సంబంధం లేని దేశాలపై చర్యలకు తెగబడుతుందనడానికి సూపర్ 301 ఓ బలమైన ఉదాహరణగా నిలిచింది. నాడు జపాన్ కోసం నేడు చైనా కోసం మొదలుపెట్టిన వాణిజ్య యుద్ధంలో చివరికి భారత్ లక్ష్యంగా మారింది.

## మోదీ అంటే భయమా లేక భక్తా?.. పార్లమెంట్ లో బీఆర్ఎస్ ఎంపీలు పత్తా లేకుండా పోయారు

ఈ విషయంలో తెలంగాణ ఎంపీలకు మద్దతుగా నిలిచి, రైతుల పక్షాన గొంతు విప్పిన ఎంపీ ప్రియాంక గాంధీకి ఆయన 'ఎక్స్' వేదికగా హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా రాష్ట్రం నుంచి కేంద్రంలో మంత్రులుగా ఉన్న కిషన్ రెడ్డి, బండి సంజయ్‌లపైనా రేవంత్ రెడ్డి విమర్శలు గుప్పించారు. రాష్ట్ర రైతాంగానికి అండగా నిలవాల్సిన వారు, తమ బాధ్యతను మరిచి కేవలం మోదీ భజనకే పరిమితమయ్యారని దుయ్యబట్టారు. మరోవైపు, బీఆర్ఎస్ ఎంపీల తీరుపైనా ఆయన వ్యంగ్యాస్త్రాలు సంధించారు. "గల్లీలో లొల్లి చేసే బీఆర్ఎస్ నేతలు, ఢిల్లీలో రైతుల సమస్యలపై మోదీని ప్రశ్నించడానికి ఎందుకు ముందుకు రావడం లేదు? మోదీ అంటే భయమా లేక భక్తా?" అని సీఎం నిలదీశారు. రైతుల కోసం కేంద్రంపై ఒత్తిడి తేవాల్సిన సమయంలో పార్లమెంటులో బీఆర్ఎస్ ఎంపీలు కనిపించకుండా పోయారని ఆయన ఎద్దేవా చేశారు.

### ఉప రాష్ట్రపతి ఎన్నిక.. ఎన్టీఆర్ స్ఫూర్తితో చంద్రబాబు, కేసీఆర్ సహకరించాలి: రేవంత్‌రెడ్డి

దేశంలో రాజ్యాంగ వ్యవస్థలను ఎన్డీయే దుర్వినియోగం చేస్తోందని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి విమర్శించారు. జూబ్లీహిల్స్‌లోని నివాసంలో ఏర్పాటు చేసిన మీడియా



సమావేశంలో ఆయన మాట్లాడారు. "ప్రజాస్వామ్యాన్ని, ఎన్నికల వ్యవస్థలను ఎన్డీయే అపహాస్యం చేస్తోంది. రాజ్యాంగ రక్షణ కోసం పోరాడుతున్న కూటమి ఒక వైపు.. రాజ్యాంగాన్నే రద్దు చేయాలని చూస్తున్న కూటమి మరో వైపు. పీవీ నరసింహారావు తర్వాత తెలుగువాడిని కీలక పదవిలో కూర్చోబెట్టే అవకాశం మనకు వచ్చింది. తెలుగు రాష్ట్రాలకు చెందిన లోక్‌సభ, రాజ్యసభ సభ్యులు ఏకతాటి మీదకు రావాలి. తెదేపా, వైకాపా, భారత రాష్ట్ర సమితి, ఎంఐఎం సహా అన్ని పార్టీలు.. ఇండియా కూటమి ఉప రాష్ట్రపతి అభ్యర్థి జస్టిస్ సుదర్శన్‌రెడ్డికి మద్దతు తెలపాలి. చంద్రబాబు, కేసీఆర్, జగన్, పవన్ కల్యాణ్‌కు విజ్ఞప్తి చేస్తున్నా. రాజకీయాలకు అతీతంగా తెలుగు రాష్ట్రాల నేతలంతా కలిసి రావాలి. ఆనాడు ప్రధాని పీవీ నరసింహారావుకు ఎన్టీఆర్ మద్దతు ఇచ్చారు. నంద్యాల ఉప ఎన్నికలో పీవీపై పోటీ పెట్టకుండా గెలిపించారు. తెలుగువాడు అత్యున్నత స్థానంలో ఉండాలనే భావనతో సహకరించారు. ఇప్పుడు మరోసారి తెలుగు నేతలంతా ఎన్టీఆర్ స్ఫూర్తితో సహకరించాలి. జస్టిస్ సుదర్శన్‌రెడ్డి రైతు కుటుంబం నుంచి వచ్చారు. న్యాయమూర్తిగా, లోకాయుక్తగా దేశానికి సేవలందించారు" అని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు.

## పీ4 కింద దత్తత.. స్వచ్ఛందమే: సీఎం చంద్రబాబు

### బంగారు కుటుంబాలు- మార్గదర్శులతో సీఎం ముఖాముఖి

మంగళగిరి: ఏపీలో పేదరిక నిర్మూలన కోసం ప్రభుత్వం తీసుకొచ్చిన పీ4 అమలు కార్యక్రమాన్ని సీఎం చంద్రబాబు ప్రారంభించారు. బంగారు కుటుంబాలు- మార్గదర్శులతో సీఎం ముఖాముఖి నిర్వహించారు. ఉగాది రోజు కార్యక్రమాన్ని లాంఛనంగా ప్రారంభించిన సంగతి తెలిసిందే. ఇప్పటి వరకు ప్రభుత్వం బంగారు కుటుంబాలు, మార్గదర్శుల ఎంపిక ప్రక్రియ చేపట్టింది. పీ-4లో దాదాపు 13 లక్షల బంగారు కుటుంబాలను గుర్తించింది. మార్గదర్శులుగా 1.40 లక్షల మంది పారిశ్రామిక వేత్తలు, ప్రవాసాంధ్రులు ముందుకొచ్చారు. పీ4 ద్వారా హెచ్‌సీఎల్ కంపెనీలో ఉద్యోగం కల్పించడంతో భావోద్వేగానికి గురైన కృష్ణా జిల్లా వాసి పావని కంటతడిపెట్టుకున్నారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు మాట్లాడారు. " డొక్కా సీతమ్మ అంటే పేదల పెన్నిధి. అన్నదాతగా ఇప్పటికీ ప్రజల్లో గుర్తుండిపోయారు. మంచి కార్యక్రమం చేస్తే చరిత్ర గుర్తుపెట్టుకుంటుంది. సుదీర్ఘ రాజకీయ జీవితంలో అనేక కార్యక్రమాలు చేశాను. జన్మభూమి, ప్రజల వద్దకు పాలన, శ్రమదానం వంటి కార్యక్రమాలు చేశాం. పచ్చదనం-పరిశుభ్రత, నీరు-మీరు వంటి అనేక కార్యక్రమాలు చేశాం. పేదరిక నిర్మూలన ఇప్పటిది కాదు.. ఎన్టీఆర్ సిద్ధాంతమిది. ఆనాడు వెలుగు కార్యక్రమం తీసుకొచ్చాం. దీని ముఖ్య ఉద్దేశం పేదరిక నిర్మూలన. ఆర్థిక సంస్కరణ వల్ల సంపద సృష్టించడం చాలా సులభమైంది. భూమిపై ఎవరూ శాశ్వతం కాదు.. వెళ్లేటప్పుడు ఏం తీసుకెళ్లలేరు. మనుషులుగా బతకాలి.. చనిపోయాక కూడా మనల్ని గుర్తుపెట్టుకునేలా పనులు చేయాలి. మానవత్వంతో మంచి సమాజం కోసం పనిచేయాలని కోరుతున్నా. మార్గదర్శుల చేయూతను బంగారు కుటుంబాలు అందిపుచ్చుకోవాలి. పీ4 కార్యక్రమం కింద దత్తత తీసుకోవడం స్వచ్ఛందమే. దీనిలో ఎలాంటి ఒత్తిడి లేదు. 15లక్షల టార్గెట్‌ను త్వరలోనే చేరుకుంటాం." అని సీఎం అన్నారు. బంగారు కుటుంబాలను దత్తత తీసుకునేందుకు సౌదీ అరేబియాకు చెందిన పలువురు తెలుగువాళ్లు ముందుకొచ్చారు. కుప్పం నియోజకవర్గానికి చెందిన 250 కుటుంబాలను దత్తత తీసుకున్నట్లు చంద్రబాబు తెలిపారు. దత్తతకు సంకేతంగా అడాప్ట్ ట్రీని బంగారు కుటుంబాలకు ఆయన అందజేశారు.

## వికారాబాద్ ఐటిఐ క్యాంపస్ ఆగస్టు 21 జాబ్ మేళా
## జిల్లా ఉపాధి కల్పన అధికారి షేక్ అబ్దుస్ సుభాన్



వికారాబాద్ జిల్లా, లోకల్ గైడ్: ప్రవేట్ లిమిటెడ్ నందు హెూమ్ కేర్ నర్సస్ ఉద్యోగాల కొరకు దరఖాస్తు చేసుకోవాలని జిల్లా ఉపాధి కల్పనా అధికారి షేక్ అబ్దుస్ సుభాన్ ఒక ప్రకటన తెలిపారు.జిల్లా ఎంప్లాయిమెంట్ కార్యాలయము, ఐటిఐ క్యాంపస్ వికారాబాదు నందు ఆగష్టు 21 గురువారం ఉదయము 10:30 గంటలకు"జాబ్ మేళా "ను నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. అపోలో హెూమ్ హెల్త్ కేర్ నందు సుమారు "50 (హెూమ్ కేర్ నర్సస్ /హెూమ్ కేర్ నర్సింగ్ అసిస్టెంట్స్ /పేషెంట్ కేర్ అసిస్టెంట్స్) పోస్టులు ఉన్నాయని వీటికి కనీస వయస్సు 18 నుంచి 40 సంవత్సరం లోపు నిరుద్యోగ యువతీ యువకులు అందరూ అర్హులని ఆయన తెలిపారు. ఇట్టి ఉద్యోగానికి GDA, MPHW, ANM, GNM, & B.SC.నర్సింగ్. విద్యా అర్హత కలిగి ఉండాలని ఆయన అన్నారు. నెలసరి వేతనం 10,000%-%40,000/- ఉంటుందని అన్నారు. ఇట్టి ఉద్యోగాలు హైదరాబాద్ లో ఉన్నాయని ఈ జాబ్ మేళ ద్వారా ఎంపిక అయినా వారికీ నేరుగా ఉద్యోగం కల్పించబడును అని ఆయన అన్నారు.ఇట్టి అవకాశాన్ని నిరుద్యోగ యువత సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.ఇతర వివరములకు జాబ్ మేళా నిర్వాహకుడు మియా సాబ్ 9676047444 ద్వారా సంప్రదించవచ్చునని ఆయన ఆ ప్రకటనలో తెలిపారు.

## కురుమ సంఘం నూతన కమిటీ ఏకగ్రీవం

### - కురుమ సంఘం అధ్యక్షులుగా జి మహేష్



వికారాబాద్ జిల్లా,లోకల్ గైడ్:వికారాబాద్ మండల కురుమ సంఘం నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా జి మహేష్ కురుమ కొటాలగూడ, గౌరవాధ్యక్షులుగా డి గంగులు కురుమ మైలార్ దేవరంపల్లి ప్రధాన కార్యదర్శిగా కురువ సంగమేశ్ కురుమ పీలారం, ఉపాధ్యక్షులుగా టి.గోపాల్ కురుమ పులిమద్ది, కోశాధికారిగా రాములు కురుమ పులుసుమామిడి, కార్యదర్శిగా శంకరయ్య కురుమ జైదుపల్లి, కార్యవర్గ సభ్యులుగా వెంకటయ్య కురుమ పులుమద్ధి, బీరప్ప కురుమ కొట్టాల కూడా గొల్ల మల్లేశం కురుమ మదనపల్లి గార్లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

## కాంగ్రెస్ ప్రభుత్వంలో
## రోడ్లకు మహర్దశ ప్రతిగామా గ్రామానికి తారు రోడ్డు

సుల్తానాబాద్ నుండి కాల్వ శ్రీరాంపూర్ వెళ్లే రోడ్డు విస్తరణ పనుల వేగవంతం...



సుల్తానాబాద్, ఆగస్టు. 19: ( లోకల్ గైడ్)సుల్తానాబాద్ పట్టణంలోని కాల్వ శ్రీరాంపూర్ వైపు వెళ్ళే రోడ్డు విస్తరణ పనులను అతి త్వరలో పూర్తిచేయడం జరుగుతుందని, ఇందుకు అవసరమైన నిధులను సమకూర్చి రోడ్డు విస్తరణలో భాగంగా ప్రస్తుతం ఉన్న ఆర్అండ్ బి గదులను కూల్చివేసి వాటి స్థానంలో కొత్తగా రూ. 65 లక్షల నిధులతో చేపట్టిన గదుల నిర్మాణ పనులను మంగళవారం రోజున స్థానిక నాయకులతో కలిసి పరిశీలించిన గౌరవ పెద్దపల్లి శాసనసభ్యులు శ్రీ. చింతకుంట విజయరమణ రావు గారు.. ఈ సందర్భంగా మాట్లాడుతూ...ఐబీ చౌరస్తా నుంచి శాంతినగర్ చౌరస్తా వరకు రోడ్డు వెడల్పు నిర్మాణ పనులు వేగవంతం చేస్తున్నట్టు చెప్పారు. ఈ నేపథ్యంలో ఐబి చౌరస్తా నుంచి ఉన్న వాణిజ్య సముదాయ గదులను కూల్చివేసి వాటి వెనుక భాగంలో కొత్తగా గదులను నిర్మిస్తున్నామని అన్నారు. కొత్త గదుల నిర్మాణం పూర్తయిన తర్వాతనే ముందున్న దుకాణాలను కూల్చివేయాలని ఆయన అధికారులను ఆదేశించారు. నెల రోజుల్లోగా ఈ ప్రక్రియ పూర్తవుతుందన్నారు. పనులను వేగవంతం చేయాలని కాంట్రాక్టర్ కు సూచించారు. సుల్తానాబాద్ పట్టణాన్ని అభివృద్ధి చేయడంలో భాగంగా ఐబి చౌరస్తాను విస్తరించి రోడ్డును వెడల్పు చేసేందుకు జిల్లా కలెక్టర్ చొరవతో ముందుకు వెళుతున్నట్లు గౌరవ ఎమ్మెల్యే విజయరమణ రావు గారు తెలిపారు. పట్టణాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడం జరుగుతుందని తెలిపారు.

## ఘనంగా సుభాష్ చంద్రబోస్ జన్మదిన వేడుకలు

### -పాల్గొన్న..బేరి రామచందర్ యాదవ్, ఖాసీం



శేరిలింగంపల్లి, (లోకల్ గైడ్ ప్రతినిధి): శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని గచ్చిబౌలి డివిజన్ నేతాజీనగర్లో నేతాజీసుభాష్ చంద్రబోస్ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమాన్ని తెలంగాణ రాష్ట్ర బీసీ ఐక్యవేదిక అధ్యక్షులు బేరి రామచంద్ర యాదవ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. నేతాజీ చిత్రపటానికి పూలమాలలు వేసి, కొబ్బరికాయలు కొట్టి నివాళులర్పించారు. ఈ సందర్భంగా బేరి రామచంద్ర యాదవ్ మాట్లాడుతూ.. "సుభాష్ చంద్రబోస్ స్వాతంత్ర్య సమరయోధుల లో అగ్రగణ్యులు. ఆయన త్యాగం, పోరాటం వలనే ఆజాద్ హింద్ సైన్యం రూపుదిద్దుకుంది. బ్రతికి ఉండి ఉంటే ఆయనే దేశ ప్రధాని అయ్యేవారు" అన్నారు. ఈ కార్యక్రమంలో గుల్మోహర్ పార్క్ కాలనీ అధక్షులు ఖాసిం, బీసీ ఫెడరేషన్ అధ్యక్షులు ఆర్కే సాయన్న ముదిరాజ్, నేతాజీ నగర్ కాలనీ ఉపాధ్యక్షులు నరసింహ యాదవ్, కాలనీ పెద్దలు, మహిళలు, యువత, తదితరులు పాల్గొన్నారు

## పేకాట రాయలుపై పోలీసుల దాడి

### -11 మంది అరెస్ట్, రూ.3.62 లక్షల సొత్తు స్వాధీనం

### -అరెస్ట్ అయిన వారిలో కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ ఉన్నారు



కూకట్పల్లి, ఆగస్టు (లోకల్ గైడ్ ప్రతినిధి): బాలానగర్ ఎస్ఓటీ పోలీసులు విశ్వసనీయ సమాచారం మేరకు కూకట్పల్లి వైష్ణవి కాలనీలోని ఓ గెస్ట్హౌస్పై ఆదివారం దాడి చేశారు. ఈ దాడిలో పేకాట నిర్వహిస్తున్న 11 మందిని అదుపులోకి తీసుకున్నారు. అరెస్ట్ అయిన వారిలో ఆర్గనైజర్ తులసిరావు నాయకినేని (58), బాలారావు గన్నంనేని, (61), అనిల్ కుమార్ చింతపట్ల (59), భాస్కరరావు (62), శ్రీనివాసరావు తిలగ (55), కొండలరావు (72), అల్విన్ కాలనీ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ (64), వాడేలా భాస్కర్ (60), కల్వకుంట్ల రంగారావు (57), అవధూత నాగేశ్వరరావు (61), మురళీమోహన్ కృష్ణ కుమార్ (79), తో పాటు మరికొంత మంది ఉన్నారు .దాడిలో రూ.2.52 లక్షల నగదు,11 మొబైల్ ఫోన్ లు (విలువ రూ.1.10 లక్షలు) స్వాధీనం చేసుకున్నారు. మొత్తం స్వాధీనం చేసుకున్న ఆస్తి విలువ రూ.3.62 లక్షలు అని పోలీసులు వెల్లడించారు.అరెస్టయిన వారిని, స్వాధీనం చేసిన వస్తువులను కూకట్పల్లి పోలీస్ స్టేషన్కు తరలించి కేసు నమోదు చేసి విచారణ కొనసాగిస్తున్నారు.



## ప్రాథమిక ఆరోగ్య కేంద్రం,
## ఫర్టిలైజర్ షాప్, పాఠశాలలను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్



మహబూబాబాద్ జిల్లా డోర్నకల్ మండలం లోలోకల్ గైడ్:జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్ డోర్నకల్ మండలంలో విస్తృతంగా పర్యటించారు, మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, మండల ప్రజా పరిషత్ పాఠశాల, ఫర్టిలైజర్ షాప్, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు,ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాలలో చదువుతున్న పిల్లలకి నూతన టెక్నాలజీ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, డిజిటల్ క్లాసుల ద్వారా తరగతుల నిర్వహించాలని, ప్రతి సబ్జెక్టు వారీగా పిల్లలకు అర్థమయ్యే విధంగా విద్యా బోధనలు అందించాలన్నారు, ప్రభుత్వం కల్పించిన డైట్ మెనూ ప్రకారం రుచికరమైన నాణ్యమైన ఆహారాన్ని పిల్లలకు అందించాలని, పాఠశాల పరిసరాలు డైనింగ్ హాల్, కిచెన్ షెడ్ మరుగుదొడ్లు తదితర ప్రదేశాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, క్రమం తప్పకుండా షెడ్యూలు ప్రకారం నిత్యం సానిటేషన్ నిర్వహించాలని ఆదేశించారు, భోజనం సిద్ధం చేసే సిబ్బంది తగిన జాగ్రత్తలు వహిస్తూ ఉండాలన్నారు,పిల్లల విద్యాసామర్థ్యాలను స్వయంగా కలెక్టర్ పరిశీలించారు, జిల్లాలో యూరియా కృత్రిమ కొరత సృష్టించద్దని, అధిక ధరలకు అమ్మ వద్దని, రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా యూరియాను అమ్మకాలు జరపాలని, రైతులకు అందుబాటు సమయాలలో సంబంధిత ఫర్టిలైజర్ షాపులను ప్రారంభించాలని, ఆన్లైన్ విధానం ద్వారా మాత్రమే రైతు యొక్క వివరాలు పాసుబుక్ ఆధార్ కార్డు ద్వారా అమ్మకాలు జరపాలని, దుకాణంలోని ఆన్లైన్ ఓపి ఎమ్మెస్, ఫిజికల్ గోడౌన్ నిలువలు కచ్చితంగా ఉండాలన్నారు,స్వయంగా రిజిస్టర్ లను పరిశీలించి ఖచ్చితమైన సమాచారం రైతులకు చేరవేయాలని ఆరోజు స్టాక్ వివరాలు రావలసిన స్టాక్ వివరాలు అన్ని రైతులకు విషయ సూచిక ద్వారా తెలియజేయాలన్నా, నానో యూరియా వినియోగంపై రైతులకు అవగాహన కల్పించాలని, ప్రస్తుతం రైతులు వేసుకున్న పంటలకు అనుగుణంగా ఫర్టిలైజర్స్ మందుల వినియోగం పూర్తిగా తెలిసే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు, వానాకాలం సీజన్ లో విష జ్వరాలు ప్రబలకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని,ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో తగినన్ని మందులు సిద్ధంగా ఉంచుకోవాలని, అవసరం ఉన్నచోట వైద్య శిబిరాలు నిర్వహించాలని, నిత్యం ప్రజలకు వైద్య సిబ్బంది అందుబాటులో ఉండాలని ఆదేశించారు, మందుల స్టాక్ వివరాలు సిబ్బంది హాజరు వివరాలు ఆయన పరిశీలించారు, సాధారణ ప్రసవాలను ప్రోత్సహించాలని, సీజన్కు అనుగుణంగా వైద్య కార్యాచరణ ప్రకారం చర్యలు తీసుకోవాలని ఆయన సంబంధిత సిబ్బందిని ఆదేశించారు, జిల్లాలోని ప్రత్యేక అధికారులందరూ వారికి కేటాయించిన మండలాలలో వర్షాకాలం వరదల కారణంగా ఎలాంటి ఇబ్బందులు రాకుండా ముందస్తు చర్యలు తీసుకొని సిద్ధంగా ఉండాలని, ప్రతి ఫర్టిలైజర్స్ షాపులను తనిఖీ నిర్వహించి, యూరియా నిలువలను సరిచూసుకోవాలన్నారు, వసతి గృహాలు, పాఠశాలలు క్రమం తప్పకుండా సందర్శించాలన్నారు,ఈ పర్యటనలో కలెక్టర్ వెంట జిల్లా వ్యవసాయ శాఖ అధికారిని విజయనిర్మల, డోర్నకల్ తహసిల్దార్ ఇమ్మానియేల్, ఎంపీడీవో తదితరులు ఉన్నారు



## డీప్ ఫేక్, సైబర్ భద్రతపై గీతంలో కార్యశాల లాంఛనంగా

### -ప్రారంభించిన ఐఐటీ హైదరాబాద్ ప్రొఫెసర్ డాక్టర్ నరహరి శాస్త్రి





పఠాన్ చేరు, (లోకల్ గైడ్ ప్రతినిధి): గీతం స్కూల్ ఆఫ్ టెక్నాలజీలోని కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ విభాగం (సీఎస్ఈ) ఆధ్వర్యంలో 'సైబర్ భద్రతలో డీప్ ఫేక్ బెదిరింపులు, గుర్తింపు, నివారణ, నైతిక సవాళ్లు' అనే అంశంపై రెండు వారాల (12 రోజుల) అధ్యాపక వికాస కార్యక్రమాన్ని (ఎఫ్ డీపీ) నిర్వహిస్తున్నారు. అఖిల భారత సాంకేతిక విద్యా మండలి (ఏఐసీటీఈ) శిక్షణ, అభ్యాసం (ఏటీఏఎల్) అడ్వాన్స్ డ్ పథకం కింద ఏర్పాటు చేసిన ఈ కార్యశాలను ఐఐటీ హైదరాబాదు ప్రొఫెసర్ డాక్టర్ నరహరి శాస్త్రి లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..ప్రాథమిక పరిజ్ఞానంలో భారతీయుల శక్తి, సామర్థ్యాలను ప్రముఖంగా ప్రస్తావించారు. డిజిటల్ యుగంలో ముందుకు సాగడానికి కృత్రిమ మేధస్సు (ఏఐ), మెషిన్ లెర్నింగ్, పెద్ద భాషా నమూనాలు (ఎల్ఎల్ఎం) వంటి అభివృద్ధి చెందుతున్న సాంకేతికలను మనం స్వీకరించాల్సిన అవసరాన్ని ఆయన నొక్కి చెప్పారు. ఇప్పటికే మనం పారిశ్రామిక విప్లవం, ఆటోమేషన్ వంటి వాటిని అందిపుచ్చు కోలేకపోయామని, కానీ ఈసారి అది పునరావృతం కాకూడదన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొంటున్న వారంతా వినూత్న విధానాలను అవలంబించా లని ప్రోత్సహించారు. ప్రతిభను పెంపొందించు కోవాలని, బోధనతో పరిశోధనను అను సంధానించాలని, సురక్షితమైన డిజిటల్ విధానాన్ని నిర్మించడంపై దృష్టి పెట్టాలని అధ్యాపకులకు డాక్టర్ నరహరి శాస్త్రి సూచించారు. ఇంత మంచి కార్యశాల నిర్వహణ బాధ్యతను తమపై ఉంచినందుకు గీతం హైదరాబాదు అదనపు ఉప కులపతి ప్రొఫెసర్ డీ.ఎస్. రావు ఏఐసీటీఈకి కృతజ్ఞతలు తెలియజేశారు. మనం (భారతీయులు) ఎవరికీ తీసిపోమని, జ్ఞాన ఉత్పత్తి, సాంకేతిక ఆవిష్కరణలలో ముందుండి ప్రపంచాన్ని ఏలాలని ఆయన అభిలషించారు. సీఎస్ఈ విభాగాధిపతి ప్రొఫెసర్ షేక్ మహబూబ్ బాషా ఈ ప్రతిష్ఠాత్మక కార్యక్రమాన్ని గీతంకు తీసుకొచ్చేందుకు కృషిచేసిన అధ్యాపక బృందాన్ని ప్రశంసించారు. కార్యక్రమ సమన్వయకర్త డాక్టర్ అక్కలక్ష్మి తన స్వాగతోపన్యాసంలో అతిథులను ఆహ్వానించారు. ఐఐటీ హైదరాబాదు, ట్రిబుల్ ఐటీ, హైదరాబాదు విశ్వవిద్యాలయం, ఐబీఎం, గూగుల్, టెక్ మహీంద్రా, ఇతర ఐటీ సంస్థల నుంచి ప్రముఖ వక్తలు ఈ రెండు వారాల కార్యశాలలో పాల్గొంటారని తెలియజేశారు.ఆగస్టు 30 వరకు కొనసాగనున్న ఈ అధ్యాపక వికాస కార్యక్రమంలో డీప్ ఫేక్ బెదిరింపుల పెరుగుతున్న ముప్పుకు వ్యతిరేకంగా సైబర్ భద్రతను బలోపేతం చేయడంపై ఇందులో పాల్గొనేవారికి విలువైన అంతర్దృష్టులను అందించనున్నారు.

## మండల తహసిల్దార్ కార్యాలయంలో
## రెవెన్యూ ఇన్ స్పెక్టర్ ని నియమించాలి



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల : లోకల్ గైడ్ :చర్ల మండల తహసీల్దార్ కార్యాలయంలో రెవెన్యూ ఇన్ స్పెక్టర్ ని (గిర్దా వార్ 2) నియమించాలని తెలంగాణ ఆదివాసి గిరిజన సంఘం జిల్లా సహాయ కార్యదర్శి కారం నరేష్ డిమాండ్ చేసారు. చర్ల మండలం తహసిల్దార్ కార్యాలయంలో రెవెన్యూ ఇన్స్పెక్టర్ లేక ప్రజల ఇబ్బందికి గురవుతున్నారని, తెలంగాణ ఆదివాసి గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి కారం నరేష్ అన్నారు. విద్యార్థులకు సర్టిఫికెట్లు, భూ సమస్యలు అనేక విషయాల్లో కార్యాలయానికి వస్తే వారు రెవిన్ ఇన్స్పెక్టర్ లేక చర్లలో ప్రజలానికి ఇబ్బందులు గురౌతూ, రోజు కార్యాలయం చుట్టూ తిరగడంతో చాలా ఇబ్బందులు పడుతున్నారని, అనేక సమస్యలతో ప్రజలు కార్యాలయానికి చేరుకుంటే ఉద్యోగులు లేక వెనక్కి తిరిగి వెళ్లే పరిస్థితి కనపడుతుందన్నారు. ఇది సరైన విధానం కాదని ఇతర ఉద్యోగులకు ఇన్చార్జ్ ఇవ్వడం వలన ప్రజల అయోమయానికి గురవుతున్నారని తక్షణమే రెవెన్యూ ఇన్స్పెక్టర్ ని చర్లలో ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో రామ్మూర్తి మడకం శ్రీను పాల్గొన్నారు.

## నేతాజీనగర్లో ఘనంగా
## సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి వేడుకలు



శేరిలింగంపల్లి, (లోకల్ గైడ్ ప్రతినిధి): శేరిలింగంపల్లి నియోజకవర్గం లోని గచ్చిబౌలి డివిజన్ పరిధిలో గల నేతాజీనగర్ కాలనీలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతిని బీసీ ఐక్యవేదిక అధ్యక్షులు భేరి రామచందర్ యాదవ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాపన్న గౌడ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..భేరి రామచందర్ యాదవ్,"సర్దార్ పాపన్న గౌడ్ మామూలు కార్మికుడిగా మొదలై దొరలు, నిజాం సైన్యానికి సవాల్ విసిరి అనేక ఖిల్లాలను స్వాధీనం చేసుకున్న వీరుడు. ఆయన ఆశయాలే నేటి బీసీ ఉద్యమాలకు దారిదీపం" అన్నారు."పేదరిక నిర్మూలన, విద్య, వైద్యం, ఉపాధి రంగాలలో న్యాయం సాధించాలంటే బీసీలు, ఎస్సీలు, ఎస్టీలు, మైనార్టీలు ఐక్యంగా పోరాడాలి. ఉద్యమమే ఊపిరి, అధికారమే లక్ష్యం" అని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గుల్మోర్ పార్క్ అధ్యక్షులు షేక్ ఖాసిం, బీసీ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు ఆర్కే సాయన్న ముదిరాజ్, నరసింహ యాదవ్, రాయుడు, బేరి చంద్రశేఖర్ యాదవ్, యువజన నాయకులు, మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

## వరకట్న వేధింపులకు బలై ఆత్మహత్య చేసుకున్న ఇల్లాలు




శేరిలింగంపల్లి, (లోకల్ గైడ్ ప్రతినిధి): చందానగర్ పోలీస్స్టేషన్ పరిధిలో కట్న వేధింపులు మరో ప్రాణం బలిగొన్నాయి. పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి, జమ్మికుంట, గణేశ్నగర్కు చెందిన జి.సుమలత (34) తన సోదరి జి.కావ్య, అలియాస్ మనసా (29) వివాహాన్ని మూడేళ్ల క్రితం గోపనపల్లి గ్రామానికి చెందిన జి.రాజుతో పెళ్లి జరిగింది. పెళ్లి తర్వాత నుంచే భర్త రాము, అత్త లక్ష్మి, మామ ఐలయ్య, మరదలు రాము కలిసి కావ్యను అదనపు కట్నం కోసం వేధిస్తూ, ఆమెకు సంతానం కలగలేదని అవమానిస్తూ మానసికంగా, శారీరకంగా హింసించేవారని సుమలత ఫిర్యాదులో తెలిపింది. అంతేకాక మరదలు రాము, "డబ్బులు తీసుకురావడం లేదంటూ" హేళన చేస్తూ, హార్బల్ మందులు తాగమని బలవంతం చేసిందని పేర్కొంది. గత మూడు రోజులుగా ఫోన్లో సంప్రదించ లేకపోయిన పిర్యాదు, ఆగస్టు 17న మధ్యాహ్నం రాజు ఫోన్ చేసి, కావ్య ఉరేసుకుని ఆత్మహత్య చేసుకుందని తెలిపాడు. నిరంతర వేధింపుల వల్లే ఆత్మహత్యకు పాల్పడిందని అనుమానిస్తూ, భర్త రాజు, అత్తమామలు, మరదలపై చర్యలు తీసుకోవాలని సుమలత పోలీసులకు ఫిర్యాదు చేసింది. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు కొనసాగిస్తున్నట్లు చందానగర్ పోలీసులు తెలిపారు.

## వలస ఆదివాసులకు కులం సర్టిఫికెట్లు ఇవ్వాలి

### వలస ఆదివాసుల బ్రతుకులు నాశనం చేసిన బీఆర్ఎస్ ని
### ఆదివాసులకు ఇచ్చిన మాట తప్పిన కాంగ్రెస్ ను
### వచ్చే ఎన్నికల్లో చిత్తుచిత్తుగా ఓడించి బుద్ధి చెప్పాలి
### బీ ఎస్ పీ భద్రాచలం అసెంబ్లీ నియోజకవర్గం ఇన్చార్జి గుర్రాల దుర్గ భవాని



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల : లోకల్ గైడ్ :చర్ల మండలంలో బహుజన్ సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో వలస ఆదివాసి గ్రామాలను పర్యటించారు. ఈ సందర్భంగా సింగసముద్రం గ్రామంలో ని ప్రజలతో మాట్లాడారు. అనేక సమస్యలు పార్టీ దృష్టికి ప్రజలు తీసుకొచ్చారు. ఈ పర్యటనలో బహుజన సమాజ్ పార్టీ భద్రాచలం అసెంబ్లీ నియోజకవర్గ ఇన్చార్జి గుర్రాల దుర్గాభవాని పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గతంలోని బీఆర్ఎస్ ప్రభుత్వం ఆధ్వర్యంలో వలస ఆదివాసుల కులం సర్టిఫికెట్లు రద్దు చేయడం వల్ల కొత్త సర్టిఫికెట్లు ఇవ్వకపోవడం వల్ల భద్రాచలం నియోజకవర్గంలోని వలస ఆదివాసి బిడ్డల బ్రతుకులు నాశనం అవుతున్నాయని, ఆదివాసి విద్యార్థుల చదువులు పాడవుతున్నాయని ఆదివాసి బిడ్డలు ఉద్యోగాలకు దూరం అవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఆదివాసి బిడ్డలకు ఈ రకమైన నష్టానికి కష్టానికి కారణం గతంలో ఉన్న బీఆర్ఎస్ ప్రభుత్వమేనని విమర్శించారు. కచ్చితంగా బీఆర్ఎస్ పార్టీకి ఆ పార్టీ నాయకత్వానికి వలస ఆదివాసుల ఉసురు తప్పకుండా తగులుతుందన్నారు. ఎన్నికల్లో వలస ఆదివాసులకు కులం సర్టిఫికెట్లు ఇస్తామని హామీ ఇచ్చి ఓట్లు వేయించుకొని గద్దెనెక్కిన కాంగ్రెస్ ఏమాత్రం కూడా ఈ సమస్య పరిష్కారం కోసం పనిచేయడం లేదని విమర్శించారు. ఓట్ల కోసం కాంగ్రెస్ టీఆర్ఎస్ పార్టీలు వలసాదివాసుల బ్రతుకులతో చెలగాటం ఆడుతున్నయని, తక్షణమే వలసాధి వాసుల చుట్టూ కాంగ్రెస్ టీఆర్ఎస్ కు ఆడుతున్న నాటకాన్ని నిలిపివేయాలని లేకుంటే బహుజన సమాజ్ పార్టీగా ఊరుకోమని హెచ్చరించారు. ఆదివాసీలు వచ్చే ఎన్నికల్లో ఈ రెండు పార్టీలకు తగిన గుణపాఠం చెప్పాలన్నారు. ఆదివాసులను భూమి నుంచి వెల్లగొట్టడం కోసం గతంలో బీఆర్ఎస్ చేసిన కుట్ర ఫలితమే ఆదివాసులు పడుతున్న బాధలకు నిదర్శనమని మండిపడ్డారు. ఫిఫ్త్ షెడ్యూల్ లోని చట్టాలను ఏమాత్రం లెక్కచేయకుండా పాటించకుండా ప్రభుత్వాలు వ్యవహరించడం వల్లనే ఆదివాసి చట్టాలు అమలకు గౌరవానికి నోచుకోవడం లేదని వాపోయారు. బీఎస్పీ మాత్రమే భారత రాజ్యాంగాన్ని గౌరవిస్తుందని భారత రాజ్యాంగ రక్షణకై ఉద్యమిస్తుందని తెలిపారు. భద్రాచల నియోజకవర్గంలోని ప్రాంతం అభివృద్ధి కావాలంటే గిరిజన చట్టాలకు రక్షణ ఉండాలంటే బీఎస్పీకి బహుజన జాతులైన ఎస్సీ, ఎస్టీ, బీసీ, మత మైనారిటీ ప్రజలు ఐక్యమై బిఎస్పీకే అధికారం ఇవ్వాలని అన్నారు. భద్రాచలం నియోజకవర్గం నుండి బీఎస్పీ అధికారంలోకి వస్తే వలస ఆదివాసుల సర్టిఫికెట్లు సమస్య పరిష్కారం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో బహుజన్ సమాజ్ పార్టీ భద్రాచలం అసెంబ్లీ నియోజకవర్గ అధ్యక్షులు కొండా చరణ్, భద్రాచలం అసెంబ్లీ నియోజకవర్గ ఉపాధ్యక్షులు సామల ప్రవీణ్, చర్ల మండలం బిఎస్పి అధ్యక్షులు గోగీకార్ లక్ష్మణ్, చర్ల మండలం ఉపాధ్యక్షులు కొండా కౌశిక్, బీఎస్పీ చర్ల మండలం కార్యదర్శి గుర్రాల విజయ్ కుమార్, చర్ల మండలం బిఎస్పి కోశాధికారి చెన్నం మోహన్, బిఎస్పి చర్ల మండల ఈసీ మెంబర్ ఎస్కే జహీరుద్దీన్ భాష, ఉప్పరగూడెం సెక్టార్ కార్యదర్శి మొడేమ్ నరసయ్య తదితరులు పాల్గొన్నారు

## నాగర్ కర్నూల్‌లో ఘనంగా ఫోటోగ్రఫీ దినోత్సవం



నాగర్ కర్నూల్ జిల్లాలోకల్ గైడ్ : ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవాన్ని పురస్కరించుకొని నాగర్ కర్నూల్ ఫోటో అండ్ వీడియో గ్రాఫర్స్ సంఘం ఆధ్వర్యంలో మంగళవారం కార్యక్రమం నిర్వహించబడింది. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు రాజు మాట్లాడుతూ ఫోటో గ్రాఫీ ఒక వ్యాపారం కాదు ఇది ఒక కల అని అన్నారు గతం లో ఫోటో గ్రాఫర్ లకు మంచి విలువ ఉండేదని నేడు మనం కూడా విలువ లతో కూడిన జీవితం అలవారుచుకోవాలని అన్నారు ఫోటో సృష్టి కర్త దాగురే కు నివాళులు తెలిపారునియర్ ఫోటో గ్రాఫర్ లకు మరియు కస్టమర్ లకు ఫోటో గ్రాఫీ శుభాకాంక్షలు తెలియజేశారు అనంతరం ఫోటోగ్రఫీ రంగంలో చేస్తున్న సేవలు, సాంకేతిక మార్పులపై మాట్లాడుతూ సభ్యులు పరిశ్రమలో ఎదురవుతున్న సవాళ్ళ, అవకాశాలపై విశ్లేషణ చేశారు. ఫోటోగ్రఫీ ఒక కళతో పాటు సమాజాన్ని ప్రతిబింబించే శక్తిగా మారిందని వారు పేర్కొన్నారు.ఈ కార్యక్రమం లో జిల్లా కార్యదర్శి తాలూకా అధ్యక్షులు శ్రీకాంత్ కార్యదర్శి శివ కోశాధికారి సలామ్ మాజీ జిల్లా అధ్యక్షులు కొప్పుల రమేష్ గంధం ప్రసాద్ సభ్యులు సుధాకర్ రెడ్డి రఘు అజయ్ వీరేందర్ శ్రీనివాసులు సహదేవుడు రంజిత్ నాగరాజు తదితరులు పాల్గొన్నారు

## ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్



ఖమ్మం జిల్లా సత్తుపల్లి : లోకల్ గైడ్ :సత్తుపల్లి పట్టణంలోని సింగరేణి క్వార్టర్స్ లో పోచమ్మ తల్లి, పోతురాజు స్వామి విగ్రహ గుడి ప్రతిష్ఠ మహోత్సవ సందర్భంగా భక్తులు, సింగరేణి ఉద్యోగులు, సింగరేణి కుటుంబ సభ్యులు తో కలిసి పూజా కార్యక్రమం లో రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమం లో సత్తుపల్లి ఏఎంసీ చైర్మన్ దోమ ఆనంద్ బాబు, సత్తుపల్లి పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గాదె చెన్నారావు, సీనియర్ నాయకులు దొడ్డా శ్రీను, ఐ ఎన్ టీ యూ సీ నాయకులు, సింగరేణి ఉద్యోగులు, భక్తులు, సత్తుపల్లి పట్టణ, మండలం కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## మానవాళికి మేలు చేసే మొక్కలను విరివిగాపెంచాలి.

జిల్లా అటవీ శాఖ అధికారి రాజశేఖర్.



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి. (లోకల్ గైడ్).మానవాళికి మేలు చేసే మొక్కలను విరివిగా పెంచాల్సిన అవసరం ఉందని జిల్లా అటవీ శాఖ అధికారి రాజశేఖర్ అన్నారు. వనమహోత్సవం కార్యక్రమంలో భాగంగా మంగళవారం ఆయన నల్గొండ జిల్లా కేంద్రంలోని రెవెన్యూ డివిజనల్ అధికారి కార్యాలయ ఆవరణలో సామాజిక కార్యకర్త సురేష్ గుప్తాతో కలిసి మొక్కలు నాటారు.జీవితం లో మొక్కలను నాటకపోవడం, అడవులను నాశనం చేయడం తదితర కారణాల వల్ల వాతావరణ అసమతుల్యం ఏర్పడుతుందని, ఇది భవిష్యత్లో వాతావరణ సమతుల్యానికి అడ్డంకిగా మారుతుందని, ఈ విషయాన్ని అందరూ గుర్తించి పెద్ద ఎత్తున మొక్కలు నాటాల్సిన అవసరం ఉందని అన్నారు. ఆర్ డి ఓ కార్యాలయంలో మొక్కలు నాటడం, ప్రత్యేకించి కార్యాలయ ఆవరణ మొత్తం మొక్కలు నాటేందుకు పూనుకోవడం పట్ల ఆయన ఆర్ డి ఓ అశోక్ రెడ్డిని అభినందించారు. ప్రభుత్వ కార్యాలయాలలో ఇలాగే అందరు మొక్కలు నాటి కాలుష్యాన్ని నివారించేందుకు కృషి చేయాలని అన్నారు. .ఆర్డిఓ అశోక్ రెడ్డి మాట్లాడుతూ తమ కార్యాలయంలో మొక్కలు పెంపకం తో పాటు, వాన నీటి సంరక్షణకు నీటి నిలువ కట్టడాలను ప్రోత్సహిస్తున్నామని, ఇందులో భాగంగా సోక్ ఫిట్ ను తవ్వడం జరిగిందని, దీనివల్ల వాననీరు భూమిలో ఇంకిపోయి భూగర్భ జలాలు పెరిగేందుకు ఆస్కారం ఉందని, కార్యాలయ ఆవరణ మొత్తం పూలు ,పండ్లను ఇచ్చే మొక్కలను నాటేందుకు నిశ్చయించడం జరిగిందని, దీని వలన చుట్టుపక్కల వాతావరణం ఆహ్లాదకరంగా ఉంటుందని తెలిపారు.సామాజిక కార్యకర్త సురేష్ గుప్త ఉన్నారు.

## పిట్టల సత్తయ్య మృతి

### నివాళులర్పించిన మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు



మల్కాజిగిరి, ఆగస్ట్ 19, (. లోకల్ గైడ్ ): వినాయక్ నగర్ డివిజన్ కు చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు పిట్టల శ్రీనివాస్ తండ్రి పిట్టల సత్తయ్య మంగళవారం మృతి చెందారు. సమాచారం తెలుసుకున్న మల్కాజిగిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావువారి నివాసానికి వచ్చి కుటుంబీకులను పరామర్శించారు. భౌతిక కాయానికి పూలమాల వేసినివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు లక్ష్మీకాంతరెడ్డి, వెంకటేష్ యాదవ్, గుండా నిరంజన్, పిట్టల నాగరాజు, మహ్మద్ యూసిఫ్, సయ్యద్ ముజ్జు, ఎస్ ఆర్ ప్రసాద్, నైనాల ప్రవీణ్, సంతోష్ రాంచాస్,బాలరాజుయాదవ్, అగమయ్య,యాదగిరి, ఆశా, ప్రభ,అర్జున్, యాది, ఇస్రార్ తదితరులు పాల్గొన్నారు

## వ్యక్తిగత పరిశుభ్రతకు ప్రాధాన్యత ఇచ్చినప్పుడే వ్యాధులను అరికట్టవచ్చు

జిల్లా కలెక్టర్ ఎలా త్రిపాఠి.




నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి. (లోకల్ గైడ్).వ్యక్తిగత పరిశుభ్రతకు ప్రాధాన్యతా ఇచ్చినప్పుడే వ్యాధులను అరికట్టవచ్చని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. మంగళవారం ఆమె నల్గొండ జిల్లా కేంద్రంలోని ఏ ఆర్ నగర్ లో పర్యటించారు .గత సంవత్సరం ఇక్కడి నుండి ఎక్కువ డెంగ్యూ కేసులు నమోదైన విషయాన్ని దృష్టిలో ఉంచుకొని ఈ సంవత్సరం పరిస్థితులను పరిశీలించేందుకు ఆమె ఏ ఆర్ నగర్ లో పర్యటించారు.అయితే ఈ సంవత్సరం ఏ ఆర్ నగర్ నుండి ఇలాంటి డెంగ్యూ కేసులు నమోదు కాలేదు. వార్డు లో పరిసరాలతో పాటు, మురికి కాలువలు, ఇండ్లను జిల్లా కలెక్టర్ తిరిగి పరిశీలించారు.ప్రజలు పాటిస్తున్న వ్యక్తిగత పరిశుభ్రత,పరిసరాల పరిశుభ్రతను గమనించారు.వార్డు లో ఓపెన్ డ్రైనేజ్ సిస్టం ఉండడం, పరిశుభ్రత లోపించడాన్ని గమనించిన జిల్లా కలెక్టర్ తక్షణమే ఓపెన్ డ్రైనేజీ సిస్టం మూసివేయాలని మున్సిపల్ కమిషనర్ సయ్యద్ ముసాబ్ అహ్మద్ ను ఆదేశించారు. ప్రతి ఒక్కరూ వ్యక్తిగత పరిశుభ్రత, పరిసరాల పరిశుభ్రత పాటించాలని, వాటికి ప్రాధాన్యత ఇచ్చినప్పుడే వ్యాధులను అరికట్టవచ్చని అన్నారు. మనుషులు, పరిసరాలు పరిశుభ్రంగా ఉన్నప్పుడు ఎలాంటి వ్యాధులు రావని చెప్పారు. వార్డులో నిర్వహిస్తున్న జ్వర సర్వే సందర్భంగా మలేరియా సిబ్బందితో మాట్లాడారు.ఇప్పటివరకు నమోదైన జ్వర కేసులు,మలేరియా,టైఫాయిడ్,డెంగ్యూ తదితర వివరాలను అడిగి తెలుసుకున్నారు. డాక్టర్లు వచ్చారా? రక్తం నమూనాలు తీసుకున్నారా? అని ఇంటి యజమానుల ద్వారా అడిగి తెలుసుకున్నారు . వర్షాన్ని దృష్టిలో ఉంచుకొని సీజనల్ వ్యాధులు, అంటువ్యాధుల వంటివి రాకుండా తాగునీటిని కాచి చల్లార్చి వడపోసి తాగాలని, తాజా ఆహారాన్ని తినాలని, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడంతో పాటు, వ్యక్తిగత పరిశుభ్రతను పాటించాలని ఆమె వార్డు ప్రజలకు సూచించారు. అనంతరం జిల్లా కలెక్టర్ లైన్ వాడ పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేశారు. అక్కడ అందుబాటులో ఉన్న మందులు, నమోదైన హై రిస్క్ కేసులు, ప్రసవ కేసుల నమోదు, ప్రసవానికి సిద్ధంగా ఉన్న గర్భిణీ స్త్రీల ఈ డి డి కేసులు, క్యాలెండర్ ప్రకారం చికిత్స అందిస్తున్నది లేనిది పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. లైన్ వాడ వార్డులో జనాభా ఎక్కువగా ఉన్నందున ఇక్కడ మరో పట్టణ ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రం అవసరం ఉంటుందని, అందువల్ల ప్రభుత్వానికి ప్రతిపాదన పంపించేందుకు సిద్ధం చేయాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిని ఆదేశించారు .జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ పుట్ల శ్రీనివాస్ ,డిప్యూటీ డిఎంహెచ్ఓ డాక్టర్ వేణుగోపాల్, ఆర్డిఓ వై.అశోక్ రెడ్డి ,మున్సిపల్ కమిషనర్ సయ్యద్ ముసాబ్ అహ్మద్ ,లైన్ వాడ పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ ఇంతియాజ్, మలేరియా సిబ్బంది, తదితరులు ఉన్నారు.

## అవసరం ఉన్న చోటనే యూరియాను ఇవ్వాలి

అనవసరమైన చోట ఎట్టి ఎట్టి పరిస్థితులలో యూరియాను డంపు చేయవద్దు.జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి.



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి లోకల్ గైడ్: అవసరమున్నచోటనే యూరియాను ఇవ్వాలని, అనవసరమైన చోట ఎట్టి పరిస్థితులలో యూరియాను డంపు చేయవద్దని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అధికారులను ఆదేశించారు. మంగళవారం ఆమె నల్గొండ జిల్లా కేంద్రంలోని వెంకటేశ్వర ఆగ్రో ఏజెన్సీ ఎరువుల దుకాణాన్ని, గోదామును ఆకస్మికంగా తనిఖీచేశారు .ఇప్పటివరకు అమ్మిన యూరియా, ఇతర ఎరువుల వివరాలను, స్టాక్ రిజిస్టర్ ,ఆన్లైన్ లో పరిశీలించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ వ్యవసాయ అధికారులు రైతుల అవసరాన్ని దృష్టిలో ఉంచుకొని అవసరం ఉన్నంత మేరకే యూరియాను ఇవ్వాలని ,ప్రత్యేకించి గ్రామీణ ప్రాంతంలో వ్యవసాయ అధికారులు తహసిల్దారు కలిసి పరిశీలించి పూర్తి వివరాలు తెలుసుకున్న తర్వాతనే యూరియాను కేటాయించాలని, అవసరం లేని చోట ఎట్టి పరిస్థితులలో యూరియాను డంప్ చేయవద్దని చెప్పారు.ఎవరైనా వ్యవసాయానికి కాకుండా ఇతర అవసరాలకు యూరియా వాడినట్లయితే కఠిన చర్యలు తీసుకుంటామని, అవసరమైతే క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు.ప్రభుత్వం నిర్దేశించిన ధరలకే యూరియాను అమ్మాలని చెప్పారు.యూరియా, ఇతర ఎరువుల సక్రమ సరఫరాకు ఏర్పాటు చేసిన టాస్క్ ఫోర్స్ బృందాలు ఎప్పటికప్పుడు నిరంతరం పర్యవేక్షణ చేస్తూ తనిఖీలు చేయాలని ,అలాగే వ్యవసాయ అధికారులు ఎరువుల దుకాణాలను తనిఖీ చేసి యూరియా దుర్వినియోగం కాకుండా ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని, అవసరమైన మేర యూరియా వాడే విధంగా రైతులకు అవగాహన కల్పించాలని ఆదేశించారు. నల్గొండ ఆర్డీవో వై .అశోక్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ సయ్యద్ ముసాబ్ అహ్మద్, తదితరులు ఉన్నారు.

## స్టేట్ ఫస్ట్ అవార్డు గెలుపొందిన సిహెచ్ నరేందర్.




నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి .(లోకల్ గైడ్).ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర సమాచార శాఖ ఆధ్వర్యంలో హైదరాబాద్ గ్రీన్ పార్క్ హెూటల్ లో అవార్డు కార్యక్రమం లో స్టేట్ ఫస్ట్ గెలుపొందిన చిలుముల నరేందర్ ను మంత్రి పొంగిలేటి శ్రీనివాస్ రెడ్డి, చీఫ్ సెక్రటరీ రామకృష్ణారావు, మీడియా అకాడమిక్ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి, ఐ పీ.ఆర్ కమిషనర్ సిహెచ్ ప్రియాంక, చేతుల మీదుగా మెమొంటో శాలువా ?20000చెక్కు ఇచ్చి ఘనంగా సన్మానించారూ

## శిథిలావ్యవస్థకు చేరుకున్న ఎస్ సీ గర్ల్స్ హాస్టల్ భవనం

### అధికారులు స్పందించి తక్షణమే అద్దె భవనం ఏర్పాటుచేయాలి

పీవైఎల్ జిల్లా ఉపాధ్యక్షుడు కామ్రేడ్ ముసలి సతీష్




భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల : లోకల్ గైడ్:చర్ల మండల కేంద్రంలో ఉన్న ఎస్ టీ గర్ల్స్ హాస్టల్ భవనం శిథిలావ్యవస్థలో కూలిపోయే పరిస్థితిలో ఉందని, విద్యార్థినీలకు ప్రమాదం పొంచి ఉందని, అధికారులు తక్షణమే అద్దె భవనం ఏర్పాటుచేసి, నూతన భవనం కట్టించాలని, పీ డీ ఎస్ యూ పీవైఎల్ ఆధ్వర్యంలో విద్యార్థినీ లతో మంగళవారం ధర్నా నిర్వహించారు. అనంతరం పీ డీ ఎస్ యూ మండల నాయకురాలు శిరీష అధ్యక్షతన ధర్నా నిర్వహించారు. ఈ ధర్నాలో పీవైఎల్ జిల్లా ఉపాధ్యక్షుడు కామ్రేడ్ ముసలి సతీష్ పాల్గొని మాట్లాడుతూ 130 మంది విద్యార్థులు ఈ భవనంలో ఉంటున్నారని, ఈ భవనం నుంచే స్కూలు వెళ్లి చదువుకుంటున్నారని, అలాంటి భవనం శిథిలవస్తులో ఉన్నదని, వర్షాలు తీవ్రతరం కావడంతోటి గోడలు మొత్తం నాని కురుస్తున్నాయని, పెచ్చులు ఊడిపోయి మీద పడుతున్నాయని ఆయన అన్నారు. విద్యార్థినీలు భయాందోళనలో ఉన్నారని ఈ బిల్డింగు శిథిలా వ్యవస్థలో ఉన్న విషయం అధికారులకు తెలిసినా పట్టించుకునే పరిస్థితుల్లో వాళ్ళు లేరని అన్నారు బాత్రూములు కూడా సరిపోను లేవని తక్షణమే నూతన బిల్డింగును ఏర్పాటు చేయాలని కోరారు ఈ బిల్డింగ్లో విద్యార్థినిలకు ప్రమాదం జరిగే అవకాశం ఉందని ముందే ఆ ప్రమాదాన్ని గమనించి ప్రభుత్వ అధికారులు అప్పటివరకు తాత్కాలిక హాస్టల్ నీ ఏర్పాటు చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో విద్యార్థినిలు తదితరులు పాల్గొన్నారు

## ఖరీఫ్ 2025-26 సీజన్ కు పంట ఉత్పత్తులపై కనీస మద్దతు ధర పెంపు

అదనపు కలెక్టర్ శ్రీనివాస రెడ్డి

నిర్దేశించిన మద్దతు ధరకు రైతులు పంటను విక్రయించాలి



ఖమ్మం: లోకల్ గైడ్:భారత ప్రభుత్వం ఖరీఫ్ 2025-26 సీజన్ కు పంట ఉత్పత్తులపై కనీస మద్దతు ధర పెంచడం జరిగిందని, నిర్దేశించిన మద్దతు ధరకు రైతులు తమ పంటను విక్రయించాలని అదనపు కలెక్టర్ పీ శ్రీనివాస రెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. క్వింటాకు వరి కామన్ గ్రేడ్ రూ 2369, గ్రేడ్ ఏ రూ. 2389, జొన్నలు హైబ్రిడ్ రూ. 3699, మాల్దండి రూ. 3749, సజ్జలు రూ. 2775, రాగులు రూ. 4886, మొక్కజొన్న రూ. 2400, కందులు రూ. 8000, పెసర్లు రూ. 8768, మినుములు రూ. 7800, పల్లికాయ రూ. 7263, పొద్దు తిరుగుడు గింజలు రూ. 7721, సోయాబీన్ ఎల్లో రూ. 5328, నువ్వులు రూ. 9846, నైజర్ సీడ్ రూ. 9537, పత్తి పొడగాటి మధ్య రకం (29.5-30.5) రూ. 8110, మధ్య రకం (24.5- 25.5) రూ. 7710 రూపాయలు మద్దతు ధరగా నిర్ణయించడం జరిగిందని అదనపు కలెక్టర్ తెలిపారు. మద్దతు ధర అంశాన్ని రైతులు గమనించి తమ పంట ఉత్పత్తులను ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలలో అమ్ముకొని కనీస మద్దతు ధర పొందాలని, అదనపు కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## డీలర్స్ ఎరువులను అధిక ధరలకు విక్రయించినట్లయితే కఠిన చర్యలు తప్పవు. ( శ్రీ చేత్రునాయక్ జిల్లా వ్యవసాయ అధికారి).




తెలంగాణ:ఆగస్టు 19.లోకల్ గైడ్ :మంచిర్యాలజిల్లా లక్షెట్టిపేట పట్టణంలో ఫర్టిలైజర్ షాపులను జిల్లా వ్యవసాయ అధికారి తనిఖీ చేయడం జరిగింది. యూరియా సరిపడా రైతులకు అందుబాటులో ఉంచడం జరిగింది అని తెలిపారు మరియు ఎవరైనా డీలర్స్ ఎరువులను అధిక ధరలకు విక్రయించినట్లయితే కఠిన చర్యలు తీసుకుంటామని తెలియజేయడం జరిగింది. డీలర్లు విధిగా స్టాక్ బోర్డ్ అప్డేట్ చేయాలని ఆదేశాలు ఇవ్వడం జరిగింది మరియు రైతులు వారి అవసరం మేర మాత్రమే ఎరువులు తీసుకోవాలని మరియు పంట కాల మొత్తానికి అవసరమైన ఫర్టిలైజర్ ఒకేసారి తీసుకోవడం వల్ల మిగతా రైతులకు ఇబ్బంది కలుగుతుందని మరియు యూరియా అవసరానికి మించి వాడడం వల్ల చీడపీడలు వచ్చే ప్రమాదం ఉంటుందని తెలియజేయడం జరిగింది. ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం జెండా వెంకటాపూర్, ఇటిక్యాల మరియు గుల్ల కోట ద్వారా 300 టన్నుల యూరియాను రైతులకు ఇదివరకే పంపిణీ చేయడం జరిగిందని తెలియజేశారు.ఇట్టి తనిఖీలో జిల్లా వ్యవసాయ అధికారి శ్రీ చత్రునాయక్, సహాయ వ్యవసాయ సంచాలకులు గోపి మరియు మండల వ్యవసాయ అధికారి ఆర్. శ్రీకాంత్ పాల్గొనడం జరిగింది.

# జిల్లాలో యూరియా కొరత లేదు

- రైతులు అవసర నిమిత్తమే యూరియా కొనుగోలు చేయాలి
- ఫర్టిలైజర్ యజమాన్యాలు కృత్రిమ కొరత సృష్టిస్తే కఠిన చర్యలు తీసుకుంటాం
- నానో యూరియా వాడకంతో పెట్టుబడి ఖర్చు తగ్గి,పంటల దిగుబడి పెరుగుతుంది
- వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద






వరంగల్ ( లోకల్ గైడ్ ) : యూరియా సరఫరా లో ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని వ్యవసాయ అధికారులను జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద ఆదేశించారు. రాయపర్తి మండలంలోని ప్రాథమిక వ్యవసాయ సంఘాలు, ప్రైవేట్ ఫర్టిలైజర్ షాపులను మంగళవారం రోజున కలెక్టర్ డాక్టర్ సత్య శారద వ్యవసాయ అధికారులతో కలిసి ఆకస్మికంగా తనిఖీ చేశారు. దుకాణాల్లోని యూరియా, ఇతర ఎరువులు నిల్వలను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రైవేట్ ప్రాథమిక వ్యవసాయ సంఘాల ద్వారా యూరియా సరఫరా సక్రమంగా జగేటట్లు చూడాలన్నారు. వ్యవసాయ సంఘాల వారు వారి సొసైటీల ఎదుట ఎక్కువ జనం ఉండకుండా ఒక ఊరికి ఏ రోజు ఇస్తారో ముందుగానే ప్రకటిస్తూ టోకెన్లు అందజేసి యూరియా పంపిణీ మేనేజ్మెంట్ చేయాలన్నారు.ఈ సందర్భంగా రైతులకు స్వయంగా కలెక్టర్ సత్య శారద యూరియా బస్తాలను అందజేశారు. మన జిల్లా రైతులకు మాత్రమే యూరియా అందేటట్లు , యూరియా పక్క జిల్లాకు వెళ్లకుండా తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. రైతు పాస్ పుస్తకం చూసి ఎవరికి ఎంత యూరియా కావాలో అంత తగు మోతాదులోనే ఇవ్వాలన్నారు. యూరియా బస్తాలను పక్కదారి పట్టించి కృత్రిమ కొరత సృష్టిస్తూ వ్యక్తులచే అమ్మిస్తున్నారని పలువురు రైతులు కలెక్టర్ దృష్టికి తీసుకురాగా వ్యవసాయ అధికారులు అనునిత్యం పర్యవేక్షిస్తూ, అలాంటి వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.జిల్లాలో యూరియా కొరత లేదని తగినంతగా అందుబాటులో ఉందని, అవసరం మేరకు ప్రతి రైతుకు యూరియా అందిస్తామని కలెక్టర్ తెలిపారు. ప్రైవేట్ షాపుల వద్ద అధికారుల ఉండి యూరియా పంపిణీ పర్యవేక్షించాలని కలెక్టర్ ఆదేశించారు. సబ్సిడీ యూరియా ఎక్కడ పక్కదోవ పట్టకుండా నిత్యం పర్యవేక్షించాలని అన్నారు. యూరియాకు ప్రత్యామ్నాయంగా రైతులకు నానో యూరియా చాలా ఉపయోగకరంగా ఉంటుందని, నానో యూరియా ధర తక్కువ ఉండడంతో పాటు 45 కిలోల యూరియా బస్తాకు సమానంగా 500 మిల్లీలీటర్ల నానో యూరియా సరిపోతుందని తెలిపారు.

### ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల వెరిఫికేషన్ చేసిన కలెక్టర్

రాయపర్తి మండల కేంద్రం, పిరికెడు గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల వెరిఫికేషన్ ను జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద స్వయంగా నిర్వహించారు. ఎంపీడీవో ఎంపిక చేసిన లబ్ధిదారుల జాబితాలో నుండి కొందరి లబ్ధిదారుల వద్దకు కలెక్టర్ నేరుగా వెళ్లి లబ్ధిదారులతో ముఖాముఖి నిర్వహించి అద్దె ఇంట్లో ఉంటున్నారా, తదితర అర్హత వివరాలను పరిశీలించారు.అనంతరం లబ్ధిదారులు నిర్మించుకుంటున్న ఇందిరమ్మ ఇండ్లను పరిశీలించి వేగవంతంగా పూర్తి చేసుకోవాలని సూచించారు.

### సోషల్ వెల్ఫేర్ గర్ల్స్ రెసిడెన్షియల్ పాఠశాలలో ఆరోగ్య శిబిరాన్ని పరిశీలించిన కలెక్టర్

రాయపర్తి సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ గర్ల్స్ రెసిడెన్షియల్ పాఠశాలలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న కిశోర రక్ష ఆరోగ్య శిబిరాన్ని కలెక్టర్ పరిశీలించారు. వసతి గృహంలో ఇంటర్మీడియట్ ల్యాబ్ టెక్నీషియన్ కోర్సు చేస్తున్న విద్యార్థులచే కలెక్టర్ రక్త పరీక్షలు చేయించారు. రెసిడెన్షియల్ పాఠశాలలో పరిసరాలు, వంట గదులు, నిలువ చేసే ఆహార పదార్థాలు, కూరగాయలు, పళ్ళను పరిశీలించారు. తాజా నాణ్యమైన కూరగాయలు, పళ్లు నిత్యము అందుబాటులో ఉంచాలని అధికారులకు సూచించారు. మెనూ ప్రకారం విద్యార్థులకు ఆహార పదార్థాలు వడ్డించాలని సూచించారు. హాస్టల్ ఆవరణతో పాటు వంట గదులు కచ్చితంగా శుభ్రంగా ఉంచాలని, నిర్లక్ష్యం చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రతిరోజు అందిస్తున్న భోజనం పై విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. భోజన నాణ్యతను పరిశీలించి, విద్యార్థులతో కలిసి కలెక్టర్ భోజనం చేశారు . ఈ కార్యక్రమాల్లో జిల్లా వ్యవసాయ అధికారి అనురాధ, డి ఎం హెచ్ ఓ డాక్టర్ సాంబశివరావు, గృహ నిర్మాణాల శాఖ పిడి గణపతి శ్రీనివాస్, ఎంపీడీవో కిషన్,మండల తాసిల్దార్,మండల వ్యవసాయ అధికారి సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు

## నన్ను నమ్ముకున్న కాంగ్రెస్ కార్యకర్తలకు అండగా ఉండి స్థానిక ఎన్నికల్లో నా అభ్యర్థులను గెలిపించుకుంటాము



దేవరుప్పుల (లోకల్ గైడ్)దేవరుప్పుల మండలకేంద్రంలో దేవరుప్పుల పిఏసిఎస్ డైరెక్టర్ పెద్ది కృష్ణమూర్తి గౌడ్ వారి నివాసంలో మీడియా సమావేశాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్యే యశస్విని రెడ్డి గెలుపు కోసం ఎలాంటి బెదిరింపులకు లొంగకుండా కాంగ్రెస్ పార్టీ కోసం అహర్నిశలు కృషిచేసి గెలిపించుకున్నామని,ఎవరైతే కాంగ్రెస్ పార్టీ భూ స్థాపితం చేయాలని చూశారో ఇవాళ అధికారం రాగానే మీచెంత చేరారని,పార్టీకోసం జెండా మోసిన కార్యకర్తలను హింసిస్తున్నారని,వాన కొండయ్య గుట్ట అభివృద్ధికి కోటి రూపాయలు మంజూరు చేయించారని చెబుతున్నారు. కానీ ఆ గుట్ట వెనకాల మైనింగ్ పనులకు పర్మిషన్ రద్దు చేయాలని అప్పుడు కొట్లాడినందుకేనా ఈ శిక్ష?ఆ మైనింగ్ పనులను ఆపినందుకు ఆ కాంట్రాక్టర్ నాకు కోటి ఇరవై లక్షల రూపాయలు జరిమానా విధించి ఒక పత్రం పంపించారని,బిఆర్ఎస్ ప్రభుత్వంలో అక్రమ ఇసుక రవాణాను అడ్డుకున్నందుకు కేసులకు భయపడలేదని,కానీ మళ్ళీ ఇప్పుడు అడ్డగోలుగా అక్రమ ఇసుక రవాణా జరుగుతుంటే పోలీసులు,రెవిన్యూ అధికారులు ఏం చేస్తున్నారని,పాలకుర్తి గడ్డ అంటేనే పోరాటాల గడ్డని,ఈ సంవత్సర కాలంలో నన్ను కాంగ్రెస్ పార్టీ నుండి ఎందుకు సస్పెండ్ చేశారో సమాధానం చెప్పలేదని,కాంగ్రెస్ జెండా మోసిన కార్యకర్తలను ఝూన్సీ రెడ్డి గుర్తించడం లేదని,నమ్ముకున్న కార్యకర్తలకు అండగా ఉంటానని,రానున్న రోజుల్లో రెండు,మూడు వేల మందితో భారీ బహిరంగ సభను పెట్టబోతున్నానని,ఒకవేళ టికెట్ నాకు రాకున్నా వచ్చినా నన్ను నమ్ముకున్న కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలను గెలిపించుకుంటామని,ఒకవేళ అధిష్టానం మళ్ళీ నన్ను కాంగ్రెస్ లో తీసుకుంటే పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు,యువజన నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## గణేష్ నిమజ్జనంపై పోలీసుల సూచనలు

-స్టేషన్ హౌస్ ఆఫీసర్ చందానగర్

శేరిలింగంపల్లి, (లోకల్ గైడ్ ప్రతినిధి): చందానగర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని గణేష్ నవరాత్రుల సందర్భంగా నిమజ్జన మహోత్సవాలు శాంతి యుతంగా సాగేందుకు సిటీ పోలీసు కమిషనరేట్ పలు మార్గదర్శకాలు జారీ చేసింది.పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం, మద్యం మత్తులో ఉత్సవాల్లో పాల్గొనరాదు. డీజే సౌండ్, బాణాసంచా, ర్యాలీలలో ఆవేశ ప్రదర్శనలు, రాజకీయ ప్రసంగాలు నిషేధం. అశ్లీల నృత్యాలు, లాఠీలు, డండాలు, ఆయుధాలు తీసుకురావడం కఠినంగా నిషేధించబడింది. మహిళలపై అసభ్య ప్రవర్తనకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని పోలీసులు హెచ్చరించారు.నిమజ్జన సమయంలో ట్రాఫిక్ రూల్స్ పాటించి, ఎలాంటి అపశృతి చోటుచేసుకున్నా వెంటనే డయల్ - 100 లేదా స్థానిక పోలీస్ స్టేషన్‌కు సమాచారం ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. అవసరం అయితే ఈ కింది ఫోన్ నంబర్లకు చందానగర్ పోలీస్ స్టేషన్ ఎస్ఐలు ఎం.అంజనేయులు, 8008029073, జి.సంధ్య 8712663184, ఎన్. కిష్టయ్య 8712568201, ఏం.ఖాజమైనోద్దీన్ 8712663182, టి.చంద్రకళ 8712554099, 8712566921. ఈ ఫోన్ నెంబర్ లను సంప్రదించండి.

## భారీ వర్షాల నేపథ్యంలో నేడు (బుధవారం) విద్యాసంస్థలకు సెలవు

జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్.



నిర్మల్ : లోకల్ గైడ్ : జిల్లాలో కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో నేడు(బుధవారం) నిర్మల్ జిల్లాలోని విద్యాసంస్థలకు సెలవు ప్రకటించారు. విద్యార్థుల రవాణా, ఆరోగ్య భద్రతను దృష్టిలో పెట్టుకొని ఈ నిర్ణయం తీసుకున్నట్లు జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ ఒక ప్రకటనలో తెలిపారు. గత వారం రోజులుగా జిల్లాలో కురుస్తున్న వర్షాల కారణంగా రహదారులు జలమయం కావడం, చెరువులు, ప్రాజెక్టులు నిండిపోవడం, లోతట్టు ప్రాంతాలు ముంపునకు గురవుతున్నాయని కలెక్టర్ వెల్లడించారు. ఈ పరిస్థితుల్లో విద్యార్థులు ప్రయాణించడం కష్టసాధ్యమని పేర్కొన్నారు.రేపు (ఆగస్టు 20) జిల్లా పరిధిలోని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు, కళాశాలలకు ఒకరోజు సెలవు అమల్లో ఉంటుందని స్పష్టం చేశారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, అత్యవసరం అయితే తప్ప బయటకు వెళ్లవద్దని కలెక్టర్ సూచించారు. అత్యవసర పరిస్థితుల్లో కలెక్టరేట్ కంట్రోల్ రూమ్ నంబర్ 9100577132లో సంప్రదించవచ్చని తెలిపారు.

## చందానగర్‌లో ఆర్టీసీ బస్సు ఢీకొని వ్యక్తి మృతి



శేరిలింగంపల్లి, (లోకల్ గైడ్ ప్రతినిధి): చందానగర్ బస్‌స్టాప్ వద్ద సోమవారం రాత్రి ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం, సుమారు 50-60 ఏళ్ల వయస్సు గల ఓ వ్యక్తి రోడ్డు దాటుతున్న సమయంలో పఠాన్ చేరు నుండి సిటీ వైపు వస్తున్న ఆర్టీసీ బస్సు (నంబర్ %టూ08%0170) అతడిని ఢీకొట్టింది. బస్సును అధిక వేగం, నిర్లక్ష్యంగా నడిపిన డ్రైవర్ ఢీకొట్టడంతో ఆ వ్యక్తి తల, శరీరానికి తీవ్ర గాయాలు కాగా అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుని వద్ద నుంచి మద్యం సీసా లభ్యమైంది. మృతదేహాన్ని పోస్ట్‌మార్టం కోసం పంపించి, కేసు నమోదు చేసినట్లు చందానగర్ పోలీసులు తెలిపారు.

## కో లివింగ్ హాస్టల్స్‌లో అసాంఘిక కార్యకలాపాలకు

-కేంద్రాలుగా మారుతున్నాయి సైబరాబాద్ పోలీస్ కమిషనర్ కు పిర్యాదు

-మదర్ సేవా సమితి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్..బద్దం కొండల్ రెడ్డి





MOTHER SEVA SAMITHI
Social Welfare & Charitable Trust
Baddam Kondal Reddy
Chairman
Cell : 9396844747
మానవ సేవే - మాధవ సేవ
Ref.
తేది: 2025

శ్రీయుత గౌరవనీయులైన సైబరాబాద్ పోలీస్ కమీషనర్ గార్లకు !

విషయం : శేరిలింగంపల్లి నియోజక వర్గంలోని తదితర ప్రాంతలలో కోలివింగ్ హాస్టల్స్ మరియు ప్రవేటు పిజి హాస్టళ్ల యందు అసాంఘిక కార్యక్రమాలకు అడ్డగా మారి నడుపుతున్న వాటి పై కఠిన చర్యలు తీసుకోనగలరని మనవి.

మాదపూర్, కొండపూర్, మియాపూర్, హఫీజ్‌పేట్, శ్రీరామ్ నగర్, రాఘవేంద్రకాలనీ, గచ్చిబౌలి, ఆంజయ్యనగర్, నానక్‌రామ్‌గూడ, గౌలిదొడ్డి తదితర ప్రాంతల యందు ఈ కోలివింగ్ హస్టళ్ల దందా అసాంఘిక కార్యక్రమాలకు అనాధికర వ్యభిచార గృహలుగా మారినవి. ఒకే రూమ్‌లో అబ్బాయి, అమ్మాయి నయా ట్రేండ్ వీరి వికృత చేష్టలతో హస్టల్స్ చుట్టు ప్రక్కల ఉన్న కుటుంబాలకు ఇబ్బంది కలిగిస్తున్నారు. ఈ యొక్క హస్టల్స్ & కోలివింగ్ హస్టళ్ల జిహెచ్‌యంసి, అగ్నిమాపక అనుమతులు లేకుండా 100, 200 గజాలలో 5 ఫ్లోర్లు, 6 ఫ్లోర్లు అక్రమా నిర్మాణం చేసి లక్షల రూపాయలు హస్టల్స్‌కు అద్దెకి ఇచ్చుకోనుచు సోమ్ము చేసుకోనుచున్నారు. ఈ యొక్క అక్రమా నిర్మాణలకు వాహనాలకు పార్కింగ్ లేకుండా ఫ్లాటు మొత్తంలో నిర్మాణం చేయడం వలన ఇందులో ఉండే వారి కార్లు బైక్‌లు రోడ్లపైన నిలిపి మద్యం తాగి ఎవరైన అడిగితే వారి పై దాడులు చేస్తు ఇతరులకు ఇబ్బందులు కలిగిస్తున్నారు.

ఈ యొక్క కోలివింగ్ హస్టల్స్ నిర్వహకులు వారి వద్దకు వచ్చే యువతి యుకులకు వారి యొక్క ఆధార్ కార్డులు చూసుకోని ఆడ, మగ వచ్చిన ఇష్టాను రీతిగా వారికి రూమ్‌లను కేటాయించి వేలాది రూపాయలు తీసుకొని వారికి సకల సౌకర్యాలు కల్పిస్తూ అసాంఘిక కార్యక్రమానికి అడ్డగా మార్చి నిర్వహకులు లక్షల రూపాయలు సోమ్ముచేసుకుంటున్నారు. కావున ఈ యొక్క కోలివింగ్ హస్టల్స్, పిజి హస్టల్స్ పై వెంటనే విచారణ చేపట్టి అసాంఘిక కార్యక్రమాలను కట్టడి చేసి మన భారతదేశ ఔన్నత్యాన్ని పెళ్లి అనే మూడుముళ్ల బంధానికి ఉన్న విలువలకు న్యాయం చేయగలరని తమరితో మనవి విన్నవిస్తున్నాము.

19 AUG 2025
CYBERABAD-HYDERABAD

కోలివింగ్ హస్టల్స్ పై వచ్చిన పేపరు ప్రచురణలు జతపరచనైనది.

ఇట్లు
మీ విధేయులు
బద్దం కొండల్ రెడ్డి

శేరిలింగంపల్లి, (లోకల్ గైడ్ ప్రతినిధి): శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని మాదాపూర్, కొండపూర్, మియాపూర్, హఫీజ్‌పేట్, గచ్చిబౌలి, నానక్ రామగూడ తదితర ప్రాంతాలలో కోలివింగ్, ప్రైవేట్ పిజి హాస్టల్స్ లో అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాగా మారుతున్నాయని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.జిహెచ్ఎంసి, అగ్నిమాపక అనుమతులు లేకుండానే చిన్న స్థలాలలో 5-6 అంతస్తుల అక్రమ నిర్మాణాలు చేసి, వందలాది గదులను అద్దెకు ఇస్తున్నారని వారు ఆరోపించారు. పార్కింగ్ సౌకర్యం లేక వాహనాలు రోడ్లపై నిలిపి మద్యం సేవించడం, చుట్టుపక్కల వారిపై దాడులు చేయడం వంటి సమస్యలు పెరుగుతున్నాయని పేర్కొన్నారు. ఒకే గదిలో అబ్బాయిలు, అమ్మాయిలను కలిపి కేటాయించడం వలన హాస్టల్ పరిసరాలలో నివసించే కుటుంబాలకు ఇబ్బందులు తలెత్తు తున్నాయని తెలిపారు. నిర్వాహకులు ఆధార్ కార్డులు సరిగా చెక్ చేయకుండా గదులు కేటాయించి, వేలాది రూపాయలు వసూలు చేస్తూ అసాంఘిక కార్యకలాపాలకు ప్రోత్సాహం ఇస్తున్నారని ఫిర్యాదు చేశారు. ఈ హాస్టల్స్‌పై కఠిన చర్యలు తీసుకొని, అసాంఘిక కార్యకలాపాలను అరికట్టాలని స్థానికులు సైబరాబాద్ పోలీస్ కమిషనర్ ని కోరుతున్నారు

## భారీ వర్షాలపై అప్రమత్తం కడెం ప్రాజెక్టు ను పరిశీలించిన మంత్రి జూపల్లి



నిర్మల్ : లోకల్ గైడ్ : జిల్లాలో కురుస్తున్న భారీ వర్షాల కారణంగా కడెం ప్రాజెక్టును ఉమ్మడి జిల్లా ఇంచార్జి మంత్రి జూపల్లి కృష్ణారావు మంగళవారం సందర్శించారు. ప్రాజెక్టులోకి వస్తున్న వరదనీటి ఇన్ఫ్లో, అవుట్‌ఫ్లోపై ఇంజనీరింగ్ అధికారుల నుంచి వివరాలు సేకరించారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, భారీ వర్షాలు నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అన్నారు. ప్రాజెక్టు వద్ద ఎలాంటి ప్రమాదం తలెత్తకుండా ఇప్పటికే 9 కోట్ల రూపాయల నిధులతో మరమ్మతు పనులు పూర్తిచేశామని వెల్లడించారు. వర్షాల ప్రభావంతో లోతట్టు ప్రాంతాలు, గ్రామాల్లో రహదారులు దెబ్బతిన్నాయని, రవాణా సౌకర్యాన్ని మెరుగుపరచేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. భారీ వరదల కారణంగా పంట పొలాలు, నివాస గృహాలు, రహదారులు నష్టపోయాయని మంత్రి పేర్కొన్నారు. వర్షాలు తగ్గిన అనంతరం సంబంధిత శాఖలు సర్వే చేసి, నష్టాన్ని అంచనా వేసి, ప్రభుత్వానికి నివేదిక పంపుతాయని, అనంతరం బాధితులకు ఆర్థిక సాయం అందజేస్తామని హామీ ఇచ్చారు.వరద నీటిలో కొట్టుకుపోయిన ఒక మత్స్యకారుని కోసం గాలింపు చర్యలు జరుగుతున్నాయని, ఆ కుటుంబాన్ని ప్రభుత్వం అన్ని విధాల ఆదుకుంటుందని మంత్రి అన్నారు. కడెం ప్రాజెక్టు పరిసర ప్రాంతాల్లో టూరిజం అభివృద్ధిపై దృష్టి పెట్టి, స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు కల్పించే చర్యలు చేపడతామని వెల్లడించారు.ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు సమాచారం అందించాలని, అవసరమైన సహాయక చర్యలు వెంటనే చేపట్టాలని మంత్రి అధికారులను ఆదేశించారు. వాగులు, నదులు, ప్రాజెక్టు లోతట్టు ప్రాంతాల్లో నివసించే ప్రజలను అప్రమత్తం చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్, జిల్లా ఎస్పీ జానకి షర్మిల, ఎమ్మెల్సీ దండేవిట్టల్,ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్, అదనపు కలెక్టర్లు ఫైజాన్ అహ్మద్, కిషోర్ కుమార్, ఆర్డీఓ రత్నాకళ్యాణి, అధికారులు, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## సీఎం ఇలాకా కొడంగల్ లో కాంగ్రెస్ నాయకుల ఆగడాలు



లోకల్ గైడ్/ దౌల్తాబాద్:కొడంగల్ నియోజకవర్గం దౌల్తాబాద్ మండల కేంద్రంలోని బీసీ హాస్టల్ నూతన కంపౌండ్ మంజూరు కాగా దాన్ని కాంట్రాక్ట్ తీసుకున్న కాంగ్రెస్ సీనియర్ నాయకులు బోడి వెంకట్ రెడ్డి, వీరన్న సీఎం రేవంత్ రెడ్డి,తిరుపతి రెడ్డి అండదండలు ఉన్నాయని మొదలు ఉన్నా కంపౌండ్ కాకుండా దాన్ని కుదించి రెండు గుంటల భూమి కబ్జా చేసి నిర్మాణ పనులు మొదలు పెట్టారు.విషయం తెలుసుకున్న మాజీ జెడ్పిటిసి కోట్ల మైహిపాల్ మరియు మండల బిఆర్ఎస్ నాయకులు మరియు విద్యార్థి నాయకులు యువకులు నిర్మాణ పనులను అడ్డుకొని దౌల్తాబాద్ మండల ఎమ్మార్వో కి వారిపై వెంటనే చర్యలు తీసుకోవాలని వినతి పత్రం అందించడం జరిగింది.బీసీ హాస్టల్ భూమి కబ్జా చేసిన కాంగ్రెస్ నాయకులను మరియు వారి వెంట ఉన్న బడా నాయకులపై వెంటనే చర్య తీసుకొని పక్షంలో మండల కేంద్రంలో బిఆర్ఎస్,బిఆర్ఎస్ వి విద్యార్థి నాయకులతో యువకులతో పెద్ద ఎత్తున ధర్నా కార్యక్రమం నిర్వహిస్తామని హెచ్చరిస్తున్నాను.ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ కోట్ల మహిపాల్ ముదిరాజ్ మార్కెట్ ఏఎమ్సి వై చైర్మన్ బీములు మాజీ జెడ్పిటిసి వెంకటమ్మ పాకీరప్ప ముదిరాజ్ సంఘం అధ్యక్షులు తోక ఆశప్ప అధికార ప్రతినిధి సంతోష్ కుమార్ మాజీ సర్పంచ్ లు అశోక్ బాలరాజ్ మహిపాల్ రమేష్ పట్నం భీమ్ రెడ్డి బాలరాజ్ మండలం బి ఆర్ ఎస్ నాయకులుపాల్గొన్నారు

## అదుపు తప్పిన ఆర్టీసీ బస్సు



కామారెడ్డి,లోకల్ గైడ్ : కామారెడ్డి జిల్లాలో ఆర్టీసీ బస్సు అదుపుతప్పిందన సంఘటన గాంధారి మండలంలోని సీతాయిపల్లి మార్గంలో మంగళవార ఉదయం చోటు చేసుకుంది.బాన్సువాడ డిపోకు చెందిన బస్సు సీతాయిపల్లి మీదుగా ఎల్లారెడ్డి వెళ్తున్న క్రమంలో రోడ్డు సరిగా లేనందున సీతాయిపల్లి శివారులో అదుపు తప్పి రోడ్డు కిందికి దిగబడింది. దీంతో బస్సులో ప్రయాణిస్తున్న 20 మంది ప్రయాణికులకు స్వల్ప గాయాలయ్యాయి. బస్సులో ఎక్కువ మంది ప్రయాణికులు లేకపోవడం , డ్రైవర్? చాకచక్యంగా వ్యవహరించడంతో పెనుప్రమాదం తప్పిందని గ్రామస్థులు పేర్కొన్నారు.సీతాయిపల్లికి వెళ్లే రోడ్డు పూర్తిగా గుంతలు పడి శిథిలావస్థకు చేరుకొంది . రోడ్డు మార్గం కూడా ఇరుకుగా మారడంతో తరుచుగా ప్రమాదాలు జరుగుతున్నాయని గ్రామస్థులు ఆందోళన వ్యక్తం చేశారు . గుంతలమయమైన సీతాయిపల్లి రోడ్డును బాగు చేయాలని సంబంధిత అధికారులకు పలు మార్లు విన్నవించిన స్పందించడం లేదని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు . ఎల్లారెడ్డి నియోజక వర్గం ఎమ్మెల్యే , జిల్లా కలెక్టర్ ఈ రోడ్డు దుస్థితిని సందర్శించి ,సీతాయిపల్లి రోడ్డు మార్గాన్ని మెరుగుపర్చుటకు చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు .

## భారీ వర్షాలతో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా తక్షణ సహాయక చర్యలు చేపట్టాలి.

మంత్రి జూపల్లి కృష్ణారావు.

జిల్లా స్థాయి అధికారులతో సమీక్ష సమావేశం.




నిర్మల్ : లోకల్ గైడ్ :జిల్లాలో కురుస్తున్న నిరంతర భారీ వర్షాల కారణంగా ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా తక్షణ సహాయక చర్యలు చేపట్టాలని ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఇంచార్జి మంత్రి జూపల్లి కృష్ణారావు అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఆయన జిల్లా స్థాయి అధికారులతో సమీక్ష నిర్వహించారు ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, భారీ వర్షాలతో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అవసరమైన సహాయక చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. గత వారం రోజులుగా విస్తారంగా వర్షాలు కురుస్తుండడంతో నదులు, వాగులు ఉప్పొంగి ప్రవహిస్తున్నాయని, పరివాహక ప్రాంతాల ప్రజలను ఎప్పటికప్పుడు అప్రమత్తం చేయాలని సూచించారు. ఎగువ ప్రాంతాల్లో అధిక వర్షపాతం కారణంగా కడెం, స్వర్ణ, గడ్డన్న వాగు ప్రాజెక్టుల నుండి నీటిని దిగువకు విడుదల చేయడం జరుగుతుందని, లోతట్టు గ్రామాల ప్రజలను ముందుగానే సమాచారం ఇచ్చి రక్షణ చర్యలు చేపట్టాలని మంత్రి అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. రైతులు, మత్స్యకారులు, పశువుల కాపరులు నదీ పరివాహక ప్రాంతాలకు వెళ్లవద్దని గ్రామాల వారీగా ప్రజలకు హెచ్చరికలు జారీ చేయాలని సూచించారు. భారీ వర్షాలు, వరదల కారణంగా రహదారులు, వంతెనలు, నివాస గృహాలు దెబ్బతిన్న నేపథ్యంలో సంబంధిత శాఖలు తక్షణమే సర్వే చేసి నివేదికలను సిద్ధం చేసి ప్రభుత్వానికి సమర్పించాలని ఆదేశించారు. దెబ్బతిన్న రహదారులు, వంతెనల మరమ్మత్తులను నాణ్యతతో పునర్నిర్మించేలా అంచనాలు సిద్ధం చేయాలని సూచించారు. అలాగే వరదల కారణంగా నీట మునిగిన వరి, మొక్కజొన్న, పత్తి, కూరగాయల పంటలను తక్షణమే సర్వే చేసి నివేదికలను ప్రభుత్వానికి పంపాలని వ్యవసాయ శాఖ అధికారులకు ఆదేశించారు. పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో త్రాగునీటి సరఫరాలో ఎలాంటి అంతరాయం లేకుండా చర్యలు తీసుకోవాలని, క్లోరినేషన్ తప్పనిసరిగా చేపట్టాలని ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులను ఆదేశించారు. వర్షాకాలం కారణంగా సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశం ఉన్నందున వైద్య శాఖ అధికారులు తక్షణమే వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి చికిత్సలు అందించాలని ఆదేశించారు. ఫీవర్ సర్వే చేపట్టి డెంగ్యూ, మలేరియా, టైఫాయిడ్ వంటి వ్యాధులకు ప్రత్యేక చికిత్సలు అందించాలని సూచించారు. ప్రతి శాఖ సమన్వయంతో పనిచేయాలని, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా తక్షణ సహాయక చర్యలు చేపట్టాలని మంత్రి స్పష్టంచేశారు. అంతకుముందు జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ మండలాల వారీగా, శాఖల వారీగా భారీ వర్షాల వల్ల జరిగిన నష్టాన్ని ఫోటో ఎగ్జిబిషన్, పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా మంత్రికి వివరించారు.ఈ సమావేశంలో ఎమ్మెల్సీ దండె విట్టల్, ఖానాపూర్ శాసనసభ్యులు వెడ్మ బొజ్జు పటేల్, జిల్లా ఎస్పీ జానకి షర్మిల, అదనపు కలెక్టర్లు ఫైజాన్ అహ్మద్, కిషోర్ కుమార్, వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు

## హెూం గార్డు కుటుంబానికి 35 లక్షల సహాయం

-సైబరాబాద్ పోలీసులు, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ సహాయం

-జాయింట్ కమిషనర్ డాక్టర్..గజరావు భూపాల్



శేరిలింగంపల్లి, (లోకల్ గైడ్ ప్రతినిధి): మియాపూర్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్‌కు చెందిన హెూంగార్డు ఎన్.సింహాచలం (42) విధి నిర్వహణలో ఉండగా ఏప్రిల్ 7న రోడ్డు ప్రమాదంలో మృతిచెందారు. ఆయన కుటుంబానికి సైబరాబాద్ ట్రాఫిక్ జాయింట్ సీపీ డాక్టర్ గజరావు భూపాల్ మంగళవారం రూపాయలు 35 లక్షల చెక్కును అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉన్నతాధి కారులు, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ అధికారులు పాల్గొన్నారు.సింహాచలం హెచ్‌డీఎఫ్‌సీ జీతం ఖాతా నిర్వహిస్తు న్నందున, బ్యాంకు పర్సనల్ యాక్సిడెంట్ డెత్ కవరేజ్ బీమా కింద ఈ మొత్తాన్ని మంజూరు చేసింది. ఇప్పటి వరకు రాష్ట్ర హెూంగార్డులకు చెందిన 6 ప్రమాద మరణ బీమా క్లెయిమ్‌లు పరిష్కరించబడగా, మొత్తం 2.26 కోట్లు మంజూరైనట్లు హెచ్‌డీఎఫ్‌సీ అధికారులు తెలిపారు. సైబరాబాద్ పోలీసులు బ్యాంక్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో హెూంగార్డ్ కుటుంబ సభ్యులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ శ్రీ శ్రీ జమ్ములమ్మ అమ్మ వారికి పట్టువస్త్రాలు సమర్పించిన ఎమ్మెల్యే



గద్వాల, లోకల్ గైడ్:జిల్లా కేంద్రంలోని జమ్మిచేడు శ్రీ శ్రీ శ్రీ జమ్ములమ్మ పరశురాముడు స్వామి దేవాలయంలో శ్రీ శ్రీ శ్రీ జమదగ్ని సమేత శ్రీ శ్రీ శ్రీ జమ్ములమ్మ అమ్మ కళ్యాణోత్సవం సందర్భంగా గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి అమ్మవారికి సాంప్రదాయం ప్రకారం పట్టు వస్త్రాలను, ముత్యాల తలంబ్రాలు సమర్పించారు. అనంతర దేవాలయంలో ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు నిర్వహించారు. శ్రీ జమ్ములమ్మ అమ్మ వారి ఆలయం నూతన వెండి ద్వారం (తలుపుల) ను ఎమ్మెల్యే చేతుల మీదుగా ప్రారంభించారు. చివరి మంగళవారం పురస్కరించుకొని వేద పండితులచే సాంప్రదాయబద్ధంగా పచ్చటి పందిరిలో లోక జనని జమదగ్ని సమేత శ్రీ జమ్ములమ్మ అమ్మ వారి కళ్యాణోత్సవం కమనీయంగా జరిగినది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. నడిగడ్డ ప్రజల ఇలవేల్పు అయిన శ్రీ శ్రీ శ్రీ జమ్ములమ్మ అమ్మవారి కళ్యాణ మహోత్సవం 5వ వార్షికోత్సవంలో గత సంవత్సరం లాగానే ఈ సంవత్సరం అంగరంగ వైభవంగా వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగినదన్నారు. జమ్ములమ్మ అమ్మవారి దర్శించుకోవడానికి ఆంధ్ర, కర్ణాటక, మహారాష్ట్ర,



తమిళనాడు వంటి ప్రాంతాల నుండి వేలాది మంది భక్తులు తమ మొక్కలను తీర్చుకోవడానికి అమ్మవారిని దర్శించుకోవడానికి ప్రతి సంవత్సరం జనవరి నుండి జూన్ వరకు విచ్చేస్తుంటారని తెలిపారు. వారికి అన్ని సౌకర్యాలను కల్పిస్తూ భవిష్యత్తులో జమ్ములమ్మ అమ్మవారి పుణ్యక్షేత్రంగా ఏర్పడే విధంగా కృషి చేస్తామని తెలిపారు. జాతరకు, కళ్యాణోత్సవము వచ్చే భక్తులకు అన్ని వసతులను కల్పించే విధంగా ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. అమ్మవారి ఆశీస్సులతో తెలంగాణ రాష్ట్రం, నడిగడ్డ ప్రాంతంలో రైతులకు సకాలంలో వర్షాలు పండాలన్నారు. రైతుల పండించిన పంటకు సరైన గిట్టుబాటు ధర రావాలని, రైతు అభివృద్ధి చెందాలన్నారు. వ్యాపార వ్యవహార, విద్యా వైద్య రంగాలలో సి.ఎం రేవంత్ రెడ్డి పాలనలో అన్ని వర్గాల ప్రజలు అభివృద్ధి చెందాలన్నారు. అదేవిధంగా ప్రజలందరూ సుఖ సంతోషాలతో, ఆయురారోగ్యాలతో, అష్టైశ్వర్యాలతో, నిండు నూరేళ్లు జీవించాలని మనస్ఫూర్తిగా అమ్మవారిని కోరుకోవడం జరిగినదని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయం కమిటీ చైర్మన్ బోయ వెంకటరాములు, ఉమ్మడి జిల్లా డైరెక్టర్ సుభాన్, వ్యవసాయ మార్కెట్ యార్డ్ చైర్మన్ కురువ హనుమంతు, మాజీ జడ్పీ చైర్మన్ బండారి భాస్కర్, జిల్లా గ్రంథాలయ మాజీ చైర్మన్ జంబు రామన్ గౌడు, జిల్లా సీనియర్ నాయకులు గడ్డం కృష్ణారెడ్డి జి. వేణుగోపాల్, మాజీ ఎంపీపీలు విజయ్, రాజారెడ్డి, మాజీ ఛైర్మన్ సతీష్, మాజీ కౌన్సిలర్ మురళి, శ్రీను ముదిరాజ్, ఆలయ కమిటీ డైరెక్టర్లు, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఏఐయుకేఎస్ తెలంగాణ రాష్ట్ర ప్రథమ మహాసభలను విజయవంతం చేయండి

.జిల్లా ప్రధాన కార్యదర్శి అమరలపూడి రాము



లోకల్ గైడ్ : అశ్వారావుపేట : మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలో ఆగస్టు 25 26 తేదీలలో జరుగు అఖిలభారత ఐక్య రైతు సంఘం (ఏఐయుకేఎస్) రాష్ట్ర ప్రథమ మహాసభలను విజయవంతం చేయాలని ఏఐయుకేఎస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రధాన కార్యదర్శి అమర్లపుడి రాము ప్రజలకు పిలుపునిచ్చారు. దమ్మపేట మండలంలోని గండుగలపల్లి, గొర్రెగుట్ట, లింగాలపల్లి గ్రామాలలో మహాసభల సందర్భంగా ముద్రించిన గోడ ప్రతులను ఆవిష్కరించి, కరపత్రాలతో విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా అఖిలభారత ఐక్య రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి అమర్లపూడి రాము మాట్లాడుతూ రాష్ట్రంలో రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రావడానికి ముందు సన్న వడ్లు పండిస్తున్న రైతుల కష్టాలను తీరుస్తామని సన్న ధాన్యంకు రు.500లు బోనస్ ఇస్తామని ప్రకటించినప్పటికీ ఇంతవరకు పూర్తిస్థాయిలో ఇవ్వలేదని బకాయిలను తక్షణమే చెల్లించాలన్నారు. ఖరీఫ్ కు రైతులకు అవసరమైన యూరియా, ఎరువులు, పురుగు మందులు సబ్సిడీతో విరివిగా అందించాలని, బ్లాక్ మార్కెట్ లో విక్రయిస్తున్న నకిలీ మందులను విక్రయిస్తున్న వ్యాపారస్తులపై కఠిన చర్యలు తీసుకోవాలని, రుణమాఫీ రైతు భరోసా ఏకకాలంలో అందరికీ అందించాలని, ఇచ్చిన హామీలన్నింటిని అమలు చేయాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వము ఈ ఖరీఫ్ రైతులకు ప్రకటించిన మద్దతు ధరలు బాగా తక్కువ ఉన్నాయని, పంట ఖర్చులు ప్రకటించిన ఎంఎస్పీ మధ్య ఉన్న లోటును రాష్ట్ర ప్రభుత్వం బోనస్ రూపంలో అన్ని పంటలకు అందించి ఆదుకోవాలని డిమాండ్ చేశారు. రైతాంగం పండించిన అన్ని రకాల పంటలకు స్వామినాథన్ సిఫారసుల ప్రకారం ఎంఎస్ పి చట్టం చేయాలని డిమాండ్ చేశారు. అఖిలభారత ఐక్య రైతు సంఘం రైతాంగ సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాటం చేస్తుందన్నారు. అందులో భాగంగా రాష్ట్ర మహాసభలు మహబూబ్ నగర్ పట్టణ కేంద్రంలో ఆగస్టు 25, 26 తేదీలలో ప్రథమ మహాసభలు జరగనున్నాయని, ఈ మహాసభలలో ఆహ్వాన సంగ%శీ% అధ్యక్షులు టీ దామోదర్ రావు, సిపిఐ ఎం.ఎల్ మాస్ లైన్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి పీ రంగారావు, ఏఐయుకేఎస్ రాష్ట్ర అధ్యక్షులు కెచ్చెల రంగారెడ్డి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వీ ప్రభాకర్, మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నరసయ్య, మాజీ ఎమ్మెల్సీ ప్రొఫెసర్ నాగేశ్వర్, తదితరులు పాల్గొంటారని తెలిపారు. ఈ మహాసభల విజయవంతం కోసం మండలంలోని గ్రామాలలో విస్తృతంగా కరపత్రాల ప్రచారం నిర్వహించాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. రైతాంగ సమస్యలపై రైతులందరూ ఐక్యంగా పోరాడాలని పిలుపునిస్తూ ప్రచారం నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమం లో కురసం ముత్యాలరావు, బండి ఆదినారాయణ, కేసరి వెంకటేష్, బొంత కుమార్, సోయం లక్ష్మయ్య, సోయం నాగేశ్వరావు, బాబురావు, తాటి శ్రీను, సోయం రాములమ్మ, వాడే గిరి, సున్నం లక్ష్మి, కాకా రమేష్, కాక మాహాలక్ష్మి, వాడే కన్నారావు తదితరులు పాల్గొన్నారు.

## ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ వారి ఆధ్వర్యంలో ఉచితంగా వైద్య శిబిరం



నిర్మల్ : లోకల్ గైడ్ :ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ స్థాపించి 60 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా మంగళవారం నిర్మల్ జిల్లా బైంసా మండలం మాటేగాం లో ఉచిత ఆరోగ్య మెగా శిబిరాన్ని ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్. లిమిటెడ్ సికింద్రాబాద్ డివిజన్ ఐటిపిఎల్ మేనేజర్ మహేష్ మిట్ట గారు ప్రారంభించారు .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ నిరుపేదలకు వైద్యం అందించాలనే లక్ష్యంతో కార్యక్రమాన్ని రూపొందించామని ఈ శిబిరంలో 300 మందికి పైగా రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశామని అన్నారు. దేశంలో ఎల్పిజి వంటగ్యాస్ వినియోగదారులు 32 కోట్లు ఉన్నారని,వీరిలో 13 కోట్ల మంది ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ వినియోగదారులు ఉన్నారని పేర్కొన్నారు. ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో వినియోగదారులకు ఉత్తమ సేవలు అందించే దిశగా విజయవంతంగా పనిచేస్తున్నామని పేర్కొన్నారు. అదేవిధంగా గ్రామీణ ప్రాంతంలో పేద ప్రజలకు ఉచిత వైద్యం అందించాలనే లక్ష్యంతో మెగా వైద్య శిబిరం నిర్వహించినట్లు పేర్కొన్నారు. వినియోగదాల భద్రత తమ కర్తవ్యం ఆ దిశగానే కృషి చేస్తున్నామని పేర్కొన్నారు. వైద్య శిబిరం విజయవంతం కావడానికి సహకరించిన బైంసా డాక్టర్స్ అసోసియేషన్ సభ్యులందరికీ , గ్రామ పెద్దలు, ప్రజలకు ధన్యవాదాలు తెలిపారు. బైంసా డాక్టర్స్ అసోసియేషన్ అధ్యక్షులు డాక్టర్ దామోదర్ రెడ్డి, డాక్టర్ కాశీనాథ్, డాక్టర్ నగేష్ డాక్టర్ స్నేహ రెడ్డి, డాక్టర్ ముత్యంరెడ్డి, డాక్టర్ రాజారెడ్డి, డాక్టర్ కుమార్ యాదవ్, డాక్టర్ మనోజ్, డాక్టర్ చంద్రశేఖర్ రెడ్డి, డాక్టర్ నమిత, కృప గ్యాస్ సప్లయర్స్ యజమాని వి. సత్యనారాయణ గౌడ్, మాజీ సర్పంచులు లక్ష్మణరావు పటేల్, మధుసూదన్ రెడ్డి, ప్రజా ప్రతినిధులు పండితరావు సతీష్ రెడ్డి, శేషు నారాయణ,వీడీసీ చైర్మన్ రాజేశ్వర్, ఆర్.ఎం.పి అసోసియేషన్ తాలూకా అధ్యక్షులు మోహన్ తుకారాం విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు

# ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ వారి ఆధ్వర్యంలో ఉచితంగా వైద్య శిబిరం



నిర్మల్ : లోకల్ గైడ్ :ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ స్థాపించి 60 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా మంగళవారం నిర్మల్ జిల్లా బైంసా మండలం మాటేగాం లో ఉచిత ఆరోగ్య మెగా శిబిరాన్ని ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్. లిమిటెడ్ సికింద్రాబాద్ డివిజన్ ఐఓపిఎల్ మేనేజర్ మహేష్ మిట్ట గారు ప్రారంభించారు .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ నిరుపేదలకు వైద్యం అందించాలనే లక్ష్యంతో కార్యక్రమాన్ని రూపొందించామని ఈ శిబిరంలో 300 మందికి పైగా రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశామని అన్నారు. దేశంలో ఎల్పిజి వంటగ్యాస్ వినియోగదారులు 32 కోట్లు ఉన్నారని,వీరిలో 13 కోట్ల మంది ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ వినియోగదారులు ఉన్నారని పేర్కొన్నారు. ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో వినియోగదారులకు ఉత్తమ సేవలు అందించే దిశగా విజయవంతంగా పనిచేస్తున్నామని పేర్కొన్నారు. అదేవిధంగా గ్రామీణ ప్రాంతంలో పేద ప్రజలకు ఉచిత వైద్యం అందించాలనే లక్ష్యంతో మెగా వైద్య శిబిరం నిర్వహించినట్లు పేర్కొన్నారు. వినియోగదాల భద్రత తమ కర్తవ్యం ఆ దిశగానే కృషి చేస్తున్నామని పేర్కొన్నారు. వైద్య శిబిరం విజయవంతం కావడానికి సహకరించిన బైంసా డాక్టర్స్ అసోసియేషన్ సభ్యులందరికీ , గ్రామ పెద్దలు, ప్రజలకు ధన్యవాదాలు తెలిపారు. బైంసా డాక్టర్స్ అసోసియేషన్ అధ్యక్షులు డాక్టర్ దామోదర్ రెడ్డి, డాక్టర్ కాశీనాథ్, డాక్టర్ నగేష్ డాక్టర్ స్నేహ రెడ్డి, డాక్టర్ ముత్యంరెడ్డి, డాక్టర్ రాజారెడ్డి, డాక్టర్ కుమార్ యాదవ్, డాక్టర్ మనోజ్, డాక్టర్ చంద్రశేఖర్ రెడ్డి, డాక్టర్ నమిత, కృప గ్యాస్ సప్లయర్స్ యజమాని వి. సత్యనారాయణ గౌడ్, మాజీ సర్పంచులు లక్ష్మణరావు పటేల్, మధుసూదన్ రెడ్డి, ప్రజా ప్రతినిధులు పండితరావు సతీష్ రెడ్డి, శేషు నారాయణ,వీడీసీ చైర్మన్ రాజేశ్వర్, ఆర్.ఎం.పి అసోసియేషన్ తాలూకా అధ్యక్షులు మోహన్ తుకారాం విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# పోలిసుల అధీనంలో ఓ పావురం



నిజామాబాదు ,లోకల్ గైడ్ : నిజామాబాదు జిల్లా బోధన్? మండలంలో దొరికిన ఓ పావురం సంఘటన చర్చనీయాంశంగా మారింది . బోధన్ మండలం భవానిపేట గ్రామంలో బాలుడికి పావురం దొరికింది. అయితే దాని కాలికి కోడ్? రింగ్? ఉండడంతో స్థానికులు విస్తూపోయారు . గూఢాచారి పావురం అయి ఉండవచ్చని భావించారు . కాలికి కోడ్ రింగుతో పాటు రెక్కలపై కోడ్ లెటర్స్ ఉండడంతో గ్రామస్థులకు అనుమానం వచ్చి పోలీసులకు సమాచారం ఇచ్చారు. దీంతో పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని పావురాన్ని స్వాధీనం చేసుకున్నారు. దానిని ఠాణాకు తరలించి దర్యాప్తు చేస్తున్నామని బోధన్? రూరల్? ఎస్సై మచ్చేందర్? ?తెలిపారు . అది గూఢాచారి పావురం కాదని, రేసింగ్? పావురంగా గుర్తించినట్లు ఎస్సై తెలిపారు.

# సిపిఎస్ అంతమే పి ఆర్ టి యు టీయస్ లక్ష్యం



నాగర్ కర్నూల్ జిల్లాలోకల్ గైడ్ :సిపిఎస్ అంతమే లక్ష్యంగా పి ఆర్ టి యు టీయస్ సంఘం పని చేస్తుందని నాగర్ కర్నూల్ జిల్లా ఉపాధ్యాయ జేఏసీ చైర్మన్ దొడ్ల సత్యనారాయణ రెడ్డి అన్నారు. మంగళవారం నాగర్ కర్నూల్ కలెక్టరేట్ కార్యాలయంలో నిర్వహించిన పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా జిల్లా తెలంగాణ ప్రభుత్వ ఉద్యోగ జేఏసీ అధ్యక్షులు భావండ్ల వెంకటేష్, ఉద్యోగ జేఏసీ జిల్లా సెక్రెటరీ జనరల్ పి రాజశేఖర్ రావు లు హాజరై మద్దతు తెలిపారు.ఉపాధ్యాయ, ఉద్యోగస్థులకు ఆశనిపాతంగా మారి నటువంటిటువంటి కంట్రిబ్యూటరీ పెన్షన్స్ స్కీం ను సమూలంగా రూపుమాపడానికి తెలంగాణ రాష్ట్రంలోనే అతిపెద్ద ఉపాధ్యాయ సంఘమైన పి ఆర్ టి యు టీఎస్ పూనుకుందని, దానిలో భాగంగానే రాష్ట్ర సంఘ ఆధ్వర్యంలో సెప్టెంబర్ 01 న హైదరాబాదులోని ఇందిరా పార్కు వద్ద గల ధర్నా చౌక్ నందు తలపెట్టిన మహాధర్నా కు సంబంధించిన మహాధర్నా పోస్టర్ ను నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలో మంగళవారం ఆవిష్కరించారు. ఉద్యోగ, ఉపాధ్యాయ నాయకులు ఈ సందర్భంగా మాట్లాడుతూ.... సిపిఎస్ ను సంపూర్ణంగా అంతం చేసే ఓ పి ఎస్ ను తీసుకొచ్చే బాధ్యత పి ఆర్ టి యు సంఘం తీసుకుందని,ఈ మహాధర్నాన్ని విజయవంతం చేయడానికి అధిక సంఖ్యలో ఉపాధ్యాయులు, ఉద్యోగులు హాజరై, ప్రతి సిపిఎస్ ఉపాధ్యాయుడు మహాధర్నాకు తరలిరావాలని పిలుపునిచ్చారు మహాధర్నా ను విజయవంతం చేయాలని తెలియజేయడం కోరారు.ఈ కార్యక్రమంలో పి ఆర్ టి యు టీఎస్ జిల్లా అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు దొడ్ల సత్యనారాయణ రెడ్డి, తుమ్మల సురేందర్ రెడ్డి, సంఘం నాయకులు సభావట్ బీర్య నాయక్, మాజీ జిల్లా అధ్యక్షులు బల్మూరు రామచంద్రరావు, 20 మండల అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు, రాష్ట్ర, జిల్లా, మండల బాధ్యులు,సీనియర్ కార్యకర్తలు, సంఘ శ్రేయోభిలాషులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఏసీబీ ఉచ్చులో సీనియర్ అసిస్టెంట్.

- రూ. 15 వేలు లంచం తీసుకుంటూ పట్టుబడ్డ బెజ్జు రమేష్.
- తాండూర్ మున్సిపల్ కార్యాలయంలో ఏసీబీ దాడులు కలకలం.
- వివరాలు వెల్లడించిన ఏసీబీ డీఎస్పీ ఆనంద్ కుమార్.



లోకల్ గైడ్/తాండూర్: వికారాబాద్ జిల్లా తాండూర్ మున్సిపల్ కార్యాలయంలో మంగళవారం ఏసీబీ దాడులు కలకలం రేపింది. ఏసీబీ డీఎస్పీ ఆనంద్ కుమార్ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి.... తాండూర్ పట్టణానికి చెందిన ఓ వ్యక్తి, తాండూర్ పట్టణంలోని హైదరాబాద్ రోడ్డులో...తన దగ్గర ఉన్న ప్లాట్ సర్వే నంబర్ 266లో షెడ్డు నిర్మించుకున్నాడు.షెడ్డుకు నెంబర్ కావాలని మున్సిపల్ కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్ గా విధులు నిర్వర్తిస్తున్న ఆర్ ఐ బెజ్జు. రమేష్ ను బాధితుడు సంప్రదించాడు. ఈ నేపథ్యంలో సీనియర్ అసిస్టెంట్ రమేష్, బాధితునితో షెడ్ నెంబర్ కావాలంటే రూ.20 వేలు అవుతుంది. నీవు లోకల్,తెలిసిన వ్యక్తి కాబట్టి తక్కువ అడుగుతున్నాను. వేరే వాళ్లకు అయితే గనుక ఇంకా ఎక్కువ అడిగే వాన్ని డిమాండ్ చేశారు.ఈ సమయంలో బాధితుడు ఏసీబీ అధికారులను సంప్రదించి ఫిర్యాదు చేసినట్లు ఆయన తెలిపారు.ఈ క్రమంలో సీనియర్ అసిస్టెంట్ రమేష్ బాధితుడి నుంచి రూ.15 వేలు లంచం తీసుకుంటూ అందగా రెడ్ హ్యాండెడ్ గా పట్టుబడ్డట్లు ఏసీబీ డీఎస్పీ ఆనంద్ కుమార్ స్పష్టం చేశారు.కాగా లంచం తీసుకుంటూ పట్టుబడిన రమేష్ ను అదుపులోకి తీసుకున్నట్లు ఆయన తెలిపారు.ఇందుకు సంబంధించి ఇంకా ఎవరైనా ఉన్నారా అనే కోణంలో దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన వెల్లడించారు.

# ప్రారంభోత్సవాలకు ముస్తాబైన ఇందిరమ్మ ఇళ్లను పరిశీలించిన కలెక్టర్

లబ్ధిదారులకు అన్ని సదుపాయాలు కల్పించాలని అధికారులకు ఆదేశం



నిజామాబాద్ ,లోకల్ గైడ్ : నిజామాబాద్ జిల్లా ఎడపల్లి మండలం జైతాపూర్ గ్రామంలో నిర్మాణాలు పూర్తి అయి , ప్రారంభోత్సవాలకు సిద్ధంగా ఉన్న ఇందిరమ్మ ఇళ్లను కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి మంగళవారం అదనపు కలెక్టర్ అంకిత్, బోధన్ సబ్ కలెక్టర్ వికాస్ మహతోతో కలిసి పరిశీలించారు. జైతాపూర్ లో 74 ఇందిరమ్మ ఇండ్ల పనులు ప్రారంభమై, వివిధ దశలలో నిర్మాణ పనులు కొనసాగుతున్నాయని అధికారులు కలెక్టర్ దృష్టికి తెచ్చారు. వీటిలో 15 ఇండ్ల నిర్మాణాలు పూర్తయ్యాయని తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ నిర్మాణాలు పూర్తి అయిన ఇండ్లను క్షేత్రస్థాయిలో సందర్శిస్తూ, ఒక్కో ఇంటి వారీగా పరిశీలన జరిపారు. ఒకటి, రెండు ఇండ్లకు సంబంధించి తుది దశలో అసంపూర్తిగా ఉన్న చిన్న చిన్న పనులను గుర్తించిన కలెక్టర్, యుద్ధప్రాతిపదికన వాటిని పూర్తి చేసుకోవాలని లబ్ధిదారులకు సూచించారు. నిర్మాణాలు పూర్తయిన ఇళ్లకు బిల్లుల చెల్లింపులు పూర్తి స్థాయిలో జరిగాయా? అని ఆరా తీశారు. వివిధ విడతగా లక్ష రూపాయలు రావాల్సి ఉందని లబ్ధిదారులు తెలుపగా, వెంటనే లబ్ధిదారుల ఖాతాలలో బిల్లులు మంజూరు చేయించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఇందిరమ్మ ఇళ్లకు విద్యుత్ కనెక్షన్, మిషన్ భగీరథ నీటి సరఫరా వంటి సదుపాయాలను సత్వరమే కల్పించాలని ట్రాన్స్కో ఏ.ఈ మరియు మిషన్ భగీరథ ఏ.ఈ లకు సూచించారు. ప్రారంభోత్సవాల నాటికి, ఏ ఒక్క చిన్న పని కూడా పెండింగ్ లో లేకుండా, అన్ని వసతులు అందుబాటులో ఉండాలన్నారు. ఇళ్ల ఆవరణలో ఖాళీ స్థలం ఉన్న చోట పూలు, పండ్ల మొక్కలు నాటించాలని తెలిపారు. ఇళ్ల నిర్మాణాలకు ముందుకు రాని వారి స్థానంలో, అర్హులైన ఇతర లబ్ధిదారులను గుర్తించాలని అధికారులకు సూచించారు. కాగా, ఇందిరమ్మ ఇంటి నిర్మాణ విషయంలో అవసరమైన ఆదరాబాదకు పోయి అప్పుల ఊబిలో కూరుకుపోవద్దని లబ్ధిదారులకు కలెక్టర్ హితవు పలికారు.ఈ సందర్భంగా కలెక్టర్ స్థానిక విలేఖరులతో మాట్లాడుతూ, జిల్లాలోని అన్ని అసెంబ్లీ నియోజకవర్గాలలో మొదటి విడతలో మంజూరు చేసిన ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు తుది దశకు చేరుకున్నాయని అన్నారు . ప్రభుత్వ ఆదేశాలకు అనుగుణంగా స్థానిక ప్రజాప్రతినిధులతో కలిసి త్వరలోనే వాటికి ప్రారంభోత్సవాలు చేయడం జరుగుతుందని తెలిపారు. జైతాపూర్ లో 15 ఇండ్లు ఇప్పటికే పూర్తయ్యాయని, వారం రోజుల్లో వాటికి ప్రారంభోత్సవాలు చేసేలా చర్యలు తీసుకుంటామని అన్నారు. ఇందిరమ్మ ఇండ్లు మంజూరైన లబ్ధిదారులు అందరూ వెంటనే నిర్మాణాలు చేపట్టి త్వరితగతిన పూర్తి చేసుకోవాలని, ప్రభుత్వపరంగా అన్ని విధాలుగా తోడ్పాటును అందిస్తామని కలెక్టర్ భరోసా కల్పించారు. కలెక్టర్ వెంట జిల్లా గృహ నిర్మాణ సంస్థ పీ.డీ పవన్ కుమార్, నివర్తి, స్థానిక అధికారులు ఉన్నారు.

# పల్లె దవాఖాన, ఎరువుల గోడౌన్ ను తనిఖీ చేసిన కలెక్టర్

పాస్ బుక్ లేకున్నా పంట సాగు చేస్తున్న రైతులకు ఎరువులు పంపిణీ చేయాలని ఆదేశం



నిజామాబాద్, లోకల్ గైడ్ : జిల్లాలోని ఎడపల్లి మండలం జైతాపూర్, ఠానాకలాన్ గ్రామాలలో కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి మంగళవారం ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. జైతాపూర్ గ్రామంలోని పల్లె దవాఖానాను సందర్శించిన కలెక్టర్, ప్రజలకు అందిస్తున్న వైద్య సేవల గురించి అడిగి తెలుసుకున్నారు. రూర్బన్ పథకం కింద సుమారుగా నిర్మించిన పల్లె దవాఖాన భవనానికి విద్యుత్ వసతి లేకపోవడాన్ని గమనించి, తక్షణమే విద్యుత్ సౌకర్యం అందుబాటులోకి తేవాలని అధికారులను ఆదేశించారు. రూ. లక్షల నిధులు వెచ్చించి నిర్మించిన భవనాలకు చిన్నచిన్న సదుపాయాలు కల్పించే విషయంలో తాత్సారం చేయడం వల్ల అసౌకర్యం ఏర్పడుతుందని అన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకుని అన్ని ప్రభుత్వ నూతన భవనాలకు పూర్తి స్థాయిలో వసతులు అందుబాటులో ఉండేలా పర్యవేక్షణ జరపాలని ఇంజనీరింగ్ విభాగం అధికారులకు సూచించారు. అనంతరం కలెక్టర్ ఠానాకలాన్ గ్రామంలోని సహకార సంఘం ఎరువుల గోడౌన్ ను తనిఖీ చేశారు. గిడ్డంగిలో నిలువ ఉన్న ఎరువులను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ప్రస్తుత ఖరీఫ్ తరహాలోనే వచ్చే యాసంగి సీజన్ కు సంబంధించి కూడా ఎరువుల కొరత తలెత్తకుండా రైతుల అవసరాలకు సరిపడా ఎరువులు పంపిణీ జరిగేలా ఇప్పటినుండే ప్రణాళికాబద్దంగా వ్యవహరించాలని నిర్వాహకులకు సూచించారు. ఒకవేళ పట్టా పాస్ పుస్తకాలు లేని రైతులు ఎవరైనా పంటలు సాగు చేస్తుంటే, వారికి కూడా ఎరువులు పంపిణీ చేయాలని ఆదేశించారు. అయితే, వారు పంటలు వేశారా లేదా అన్నది పక్కాగా నిర్ధారించుకోవాలని సూచించారు. జిల్లా వ్యాప్తంగా ఎక్కడ కూడా యూరియా, ఇతర ఎరువుల కొరత లేదని, రైతుల అవసరాలకు సరిపడా ఎరువులు అందుబాటులో ఉన్నాయని కలెక్టర్ ఈ సందర్భంగా స్పష్టం చేశారు.

# ఎన్టీఆర్ కాలనీలో బోనాల పండుగ.



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి . .(లోకల్ గౌడ్).నల్లొండ పట్టణంలోని 13వ వార్డు ఎన్టీఆర్ కాలనీలో మంగళవారం నాడు బోనాల పండుగ నిర్వహించడం జరిగింది అమ్మవారికి బోనం సమర్పించి తమ కోరికలు తీర్చమని ప్రజలు కాలనీవాసులు బోనాల పండుగ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ రావుల శ్రీనివాస్ రెడ్డి ఉట్కూరు వెంకట్ రెడ్డి యాదయ్య కాసాని రాజు వెంకటాచారి, సుదర్శన్, అన్నపూర్ణ పద్మ,సాయి,అజయ్, వసంత, కార్తీక్, పుష్పరాము జానకి రాములు, వీరేశం, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు

# బసవతారకం నగర్ మహిళల ప్రేమకు మంత్రముగ్ధుడైన

-ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న

-పొలిటికల్ జేఏసీ చైర్మన్ సుదగాని హరి శంకర్ గౌడ్



శేరిలింగంపల్లి, (లోకల్ గైడ్ ప్రతినిధి): శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని గచ్చిబౌలి డివిజన్ పరిధిలోని బసవతారకం నగర్ లో గత 40 ఏళ్లుగా కూలి కార్మికుల ఆశ్రయం పొందుతున్నారు. అయితే ఐటీవలి కాలంలో రియల్ ఎస్టేట్ వ్యాపారులు కుతంత్రాలకు వారు బలవుతున్నారు. ఈ కష్ట సమయంలో ప్రజల వెన్నంటి నిలిచిన నాయకుడు ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న. ఇప్పటికే ఒకసారి ఇళ్లను కూలగొట్టి ప్రయత్నం జరిగినప్పుడు వారికి అండగా నిలిచి తిరిగి గుడిసెలు వేసుకునేలా తోడ్పడిన ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న, ఇప్పుడు మళ్లీ ఇబ్బందులు ఎదుర్కొంటున్న బసవతారకం వాసులకు ధైర్యం నూరిపోశారు. ఈ సందర్భంగా కృతజ్ఞతతో వందలాదిగా బసవతారకం నగర్ మహిళలు ఆయన కార్యాలయంలోకి వచ్చి ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్నకు రాఖీ కట్టి సోదరుడిగా గుర్తించుకున్నారు. మహిళల స్నేహబంధానికి చిహ్నమైన ఈ రాఖీ పండుగను అక్కడే ఉత్సవంలా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న మాట్లాడుతూ...మహిళలకు భరోసా ఇస్తు బసవతారక నగర్ వాసులు ఏలాంటి ఇబ్బందులు పడిన నేను మీ వెన్నంటి ఉంటాను అని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పొలిటికల్ జెఏసి నాయకులు నరసయ్య గౌడ్, ఎమ్మెల్సీ మల్లన్న పొలిటికల్ జేఏసీ శేరిలింగంపల్లి అధ్యక్షులు బండారి రమేష్ యాదవ్, పొలిటికల్ జేఏసీ నాయకులు కృష్ణ, నర్సింగ్, రాజు, శ్రీనివాస్, లలిత రాణి, సంగమ్మ, విజయలక్ష్మి, వాసవి, యాదమ్మ, ఖజాలీ, జంగయ్య, శారద, తదితరులు పాల్గొన్నారు. అధిక సంఖ్యలో మహిళలు హాజరై ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్నపై తమ అప్యాయతను వ్యక్తపరిచారు.

# కూలిపోయిన ఇండ్లకు నష్టపరిహారం చెల్లించాలి



నాగర్ కర్నూల్ జిల్లాలోకల్ గైడ్ : అర్హులకు ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలి సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఆర్ శ్రీనివాసులు డిమాండ్ నాగర్ కర్నూల్ జిల్లా పరిధిలోని మరియు వివిధ గ్రామాల్లో అకాల వర్షాలకు కూలిపోయిన ఇండ్లకు వెంటనే నష్టపరిహారం చెల్లించి అర్హులకు ఇందిరమ్మ ఇండ్లు కేటాయించాలని సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఆర్ శ్రీనివాసులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు మంగళవారం ఉదయం నాగర్ కర్నూల్ మండలం బొంద ల పల్లి గ్రామంలో కూలిపోయిన ఇండ్లను పరిశీలించడం జరిగిందితరువాత ఆయన మాట్లాడుతూ మండలంలోని వివిధ గ్రామాల్లో ఇప్పటికీ మట్టి మిద్దెలు దర్శనమిస్తున్నాయని రాజకీయ నాయకులు మాత్రం ప్రతి ఒక్కరికి సొంత ఇండ్లు సా కారమే ప్రభుత్వ లక్ష్యమని చెబుతున్నా పల్లెల్లో మాత్రం ఇంకా గుడిసెలు మట్టి మిద్దెలు దర్శనమిస్తున్నాయని ఆయన అన్నారు. దేశానికి స్వాతంత్రం వచ్చి 79 సంవత్సరాలు గడిచిపోతున్న ఇప్పటికీ పేదలకు సొంత ఇండ్లు లేకపోవడం పాలకుల యొక్క పరిపాలన నిదర్శనమని ఆయన అన్నారు. ఒకవైపు భారతదేశం వెలిగిపోతుందని ప్రపంచ ఆర్థిక వ్యవస్థ లో నాలుగో స్థానంలో ఉన్నామని గొప్పలు చెబుతున్న పేదల జీవితాలు మాత్రం మారడం లేదు అభివృద్ధి అంటే అద్దాల మేడలు సిక్సులైన్ రోడ్లు కావని ఆయన అన్నారు.. ఇప్పటికైనా అధికారులు గ్రామీణ ప్రాంతాలలో అకాల వర్షాలకు కూలిపోయిన ఇండ్లను పరిశీలించి బాధితులకు నష్టపరిహారం అందించి వారికి ఇంది రమ్మ ఇండ్లు మంజూరు చేయాలని ఆయన సందర్భంగా ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు పొదిల రామయ్య సిపిఎం మండల కమిటీ సభ్యులు సురేష్ నాయకులు మధు సుభాష్ కాశన్న సుల్తాన్ ఈశ్వరయ్య వెంకటమ్మ తదితరులు పాల్గొన్నారు

# గంధమల్ల చెరువుకు పూజలు చేసిన ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య



యాదాద్రి జిల్లా తుర్కపల్లి, ఆగష్టు 19 (లోకల్ గైడ్)తుర్కపల్లి మండలం గంధమల్ల చెరువు కు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఈ మధ్య కురుస్తున్న వర్షాలకు చెరువులు నిండి మత్తడిలు దూకుతున్నాయని తుర్కపల్లి మండలంలో అతి పెద్ద చెరువు గంధమల్ల కూడా అలుగు పోస్తుందన్నారు గంగమ్మకు,చీర, కుంకుమ, పసుపు సమర్పించి, హారతులిచ్చి, కొబ్బరి కాయలు కొట్టి ప్రత్యేక పూజలు చేశారు.తెలంగాణ ప్రభుత్వంలో రైతులందరూ సుఖసంతోషాలతో ఉన్నారని , వర్షం లేని సమయంలో గండమల్ల, చెరువును నింపడం జరిగినపోతు మిగతా వర్షను నింపడం జరిగిందన్నారు. ఇప్పుడు వరుణ దేవుడు కరుణించి వర్షం సమృద్ధిగా పడి చెరువులన్నీ నిండి అలుగు పారడం జరుగుతుందని ఈ సందర్భంగా రైతులంతా సంతోషం వ్యక్తం చేస్తున్నట్లు తెలిపారు.

# విద్యార్థినికి సైకిల్ బహుకరణ

షాద్ నగర్ లయన్స్ క్లబ్ ఆఫ్ సేవా సంకల్ప్ ఆధ్వర్యంలో బహుకరణ



( లోకల్ గైడ్ షాద్ నగర్ )రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ లయన్స్ క్లబ్ ఆఫ్ సేవా సంకల్ప్ ప్రెసిడెంట్ లయన్ రవి కుమార్ ఆధ్వర్యంలో నేడు స్థానిక బుగ్గారెడ్డి ఫంక్షన్ హాల్ షాద్ నగర్ నందు రీజియన్ చైర్మన్ ఏ.మనోహర్ రెడ్డి సహకారం తో డిస్ట్రిక్ట్ చైర్ పర్సన్ %ు% షాద్ నగర్ గ్రంథాలయం వైస్ చైర్మన్ లయన్ కొప్పుల మదన్ మోహన్ రెడ్డి సమక్షంలో విద్యార్థిని జాహ్నవి కి సైకిల్ పంపిణీ చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో క్లబ్ సెక్రటరీ లయన్ రాజేందర్ రెడ్డి,లయన్ అశోక్, లయన్ సతీష్, లయన్ వెంకట్, గ్రంథాలయం వైస్ చైర్మన్ నక్క బాల్ రాజ్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు. రీజియన్ చైర్మన్ ఏ.మనోహర్ రెడ్డికి ఘన సన్మానంలయన్స్ క్లబ్ ఆఫ్ సేవా సంకల్ప్ షాద్ నగర్ రీజియన్ చైర్మన్ ఏ.మనోహర్ రెడ్డి సేవలు ఇలాగే మరెందరికో ఉపయోగపడాలని,ఈ సందర్భంగా గ్రంథాలయ కమిటీ వైస్ చైర్మన్ నక్క బాల్ రాజ్ యాదవ్ తాలూకాతో ఘనంగా సన్మానించారు.

# ఎఫ్ ఆర్ ఎస్ హాజరు నమోదు కట్టుదిట్టంగా నమోదు చేయాలి

స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ శ్రీజ



ఖమ్మం : లోకల్ గైడ్:ప్రభుత్వ పాఠశాలల్లోని విద్యార్థులు, ఉపాధ్యాయులకు ఎఫ్ ఆర్ ఎస్ ద్వారా హాజరు కట్టుదిట్టంగా నమోదు చేయాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ అన్నారు. కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్, ఎఫ్ ఆర్ ఎస్ విధానంలో హాజరు నమోదుపై విద్యాశాఖ అధికారులతో మంగళవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ మాట్లాడుతూ విద్యా శాఖ పరిధిలో వచ్చిన నిధులను సద్వినియోగం చేసుకోవాలన్నారు. పాఠశాలల వారీగా పారిశుద్ధ్య నిర్వహణ మెరుగు పర్చాలన్నారు. భవిత కేంద్రాల మరమ్మత్తు అభివృద్ధి పనులు వెంటనే చేపట్టాలన్నారు. పాఠశాలలో విద్యార్థుల గైర్హాజరుకు గల కారణాలు తెలుసుకొని, ఫాలో అప్ చేస్తూ విద్యార్థుల ప్రతిరోజు పాఠశాలకు వచ్చే విధంగా చూడాలని, ఉపాధ్యాయులకు సెలవు మంజూరు అంశంలో ప్రణాళిక బద్ధంగా వ్యవహరించాలన్నారు. టీచర్లు, విద్యార్థుల హాజరు అంశం అత్యంత ప్రాధాన్యతగా పరిగణించడం జరుగుతుందన్నారు. ప్రతి వారం తక్కువ ఎఫ్ ఆర్ ఎస్ ఉన్న 5 మండలాల కాంప్లెక్స్ పరిధిలో ఎఫ్ ఆర్ ఎస్ అమలు, పాఠశాల నిర్వహణ పట్ల సమీక్ష నిర్వహించుకోవాలన్నారు.యు డీ ఐ ఎస్ ఈ పోర్టల్ లో పాఠశాలలకు సంబంధించి వివరాలను అప్ డేట్ చేయాలని, ఎం ఐ ఎస్.ను కో ఆర్డినేటర్లు, హెడ్ మాస్టర్ లతో సమన్వయం చేసుకుంటూ వివరాలు నమోదు చేయాలన్నారు. ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు ఆగస్టు చివరి నాటికి అపార్ నెంబర్ జనరేట్ చేయాలని అదనపు కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా విద్యాశాఖ అధికారిణి నాగ పద్మజ, విద్యాశాఖ ప్లానింగ్ కో ఆర్డినేటర్ రామకృష్ణ, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు

# రాష్ట్రస్థాయి ఫోటోగ్రఫీ అవార్డులు అందుకున్న ముచ్చర్ల విజయ్, ముచ్చర్ల శ్రీనివాస్, కారంగుల శ్రీనివాస్, కారంగుల వెంకటేష్ .



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి . (లోకల్ గైడ్)ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవం 2025 తెలంగాణ రాష్ట్ర సమాచార శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన రాష్ట్ర స్థాయి ఫోటోగ్రఫీ పోటీల్లో నల్గొండ ఫోటో జర్నలిస్టులకు అవార్డులు వచ్చాయి ఆంధ్రజ్యోతి ఫోటోగ్రాఫర్ ముచ్చర్ల విజయ్ కి రైతు భరోసా ఇందిరమ్మ ఇండ్లు



చేయూత రాజీవ్ ఆరోగ్యశ్రీ అంశాలపై మూడు బహుమతులు అందుకున్నారు. ది హిన్స్ ఇండియా ఫోటోజర్నలిస్ట్ ముచ్చర్ల శ్రీనివాస్ కు రాజీవ్ యువ వికాసం లో అవార్డు గెలుచుకున్నారు తెలంగాణ స్టేట్ ఫోటో జర్నలిస్ట్ అసోసియేషన్ నిర్వహించిన పోటీలలో బెస్ట్ న్యూస్ పిక్చర్ అవార్డు ఎఫ్ సి సి ఐ ఐ తెలంగాణ టూరిజం వారు నిర్వహించిన పోటీలలో రాష్ట్ర ప్రథమ బహుమతి గెలుపొందారు మన న్యూస్ ఫోటోగ్రాఫర్ కారింగు శ్రీనివాస్ గౌడ్ రైతు భరోసా అంశంలో మూడో బహుమతి అందుకున్నారు నవతెలంగాణ ఫోటోగ్రాఫర్ కారింగు వెంకటేష్ గౌడ్ చేయూత ఆరోగ్యశ్రీ లో మూడవ బహుమతి అందుకున్నారు . హైదరాబాద్ గ్రీన్ పార్క్ హోటల్ లో మంగళవారం రాష్ట్ర సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి , కమిషనర్ ప్రియాంక ఐఏఎస్ ప్రెస్ అకాడమీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి సి పి ఆర్ ఓ మన్సూర్ చేతుల మీదుగా అవార్డు లు అందుకున్నారు

# దారిదోపిడికి పాల్పడిన భార్యాభర్తల అరెస్ట్




కామారెడ్డి ,లోకల్ గైడ్ : డబ్బు సంపాదన కొరకు దారిదోపిడీలకు పాల్పడుతున్న బార్యాభర్తలిరువుని కామారెడ్డి పోలీసులు అరెస్ట్ చేసి ,మంగళవారం కటకటాల (జైలు )కు పంపారు . వివరాలను జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర మీడియాకు వెల్లడించిన వివరాల ప్రకారం.... ఈనెల 10న రాజంపేట మండలం బస్వన్నపల్లి గ్రామానికి చెందిన రాజు అనే వ్యక్తి కామారెడ్డి ప్యారడైజ్ హోటల్లో పని ముగించుకుని రాత్రి వేళ ఇంటికి వెళ్తుండగా సీఎస్ఐ చర్చి వద్ద ఓ మహిళ బైక్ లిఫ్ట్ అడిగింది. తనను సరంపల్లి వద్ద డ్రాప్? చేయాలని కోరింది. బైక్? ఎక్కిన అనంతరం తన భర్తకు ఫోన్ చేసి బైక్? ఎక్కి వస్తున్నానని సమాచారం అందించింది. హౌసింగ్ బోర్డు ఈఎస్ఆర్ గార్డెన్ వద్దకు వెళ్లగానే ఆ మహిళ భర్త మరొక బైక్?పై వచ్చి రాజు బైక్?ను నిలిపివేసి అతనిపై దాడిచేసి అతని వద్ద ఉన్న రూ.2వేల నగదు, ఫోన్ లాక్కుని భార్యాభర్తలు పారిపోయారు. బాధితుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్న పోలీసులు సీసీ కెమెరాల ఆధారంగా కామారెడ్డి పట్టణంలో నివాసం ఉంటున్న దామరకుంటకు చెందిన బైండ్ల భాగ్య, ఆమె రెండో భర్త లింగంపేట మండలం మత్తడికింది పల్లి గ్రామానికి చెందిన రాయసాని రవికుమార్?లుగా గుర్తించారు. దోపిడీ అనంతరం తప్పించుకు తిరుగుతున్న వారిరువురిని పక్కా సమాచారంతో అరెస్ట్? చేశారని ఎస్పీ తెలిపారు . పోలీసుల విచారణలో డబ్బు సంపాదన కోసమే ఒంటరిగా ఉన్న వాళ్లను లిఫ్ట్ పేరుతో వారి బైక్?పై వెళ్లి డబ్బులు తీసుకుని పారిపోతున్నట్లు ఒప్పుకున్నారని వివరించారు . దారిదోపిడికి పాల్పడిన భార్యభర్తలను అరెస్ట్ చేసి రిమాండ్?కు తరలిస్తున్నట్లు తెలిపారు. వారి నుంచి రూ.600 నగదు, బైక్? స్వాధీనం చేసుకున్నట్లు ఎస్పీ తెలిపారు. సమావేశంలో కామారెడ్డి సబ్? డివిజన్? ఏఎస్పీ చైతన్య రెడ్డి, పట్టణ సీఐ నరహరి పాల్గొన్నారు.

# సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి
## హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్



హనుమకొండ జిల్లా ప్రతినిధి(లోకల్ గైడ్): హనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్,సీజనల్ వ్యాధుల పట్ల వైద్యాధికారులు సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ అన్నారు.మంగళవారం హనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా వైద్యసేవల నిమిత్తం ప్రతిరోజు ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి ఎంతమంది వస్తుంటారని కలెక్టర్ అడిగి తెలుసుకుని ఇన్ పేషెంట్ ఔట్ పేషెంట్ కు సంబంధించిన రికార్డులను తనిఖీ చేశారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో జ్వరాల కేసుల నమోదు, సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ఏ విధమైన చర్యలు తీసుకుంటున్నారు, ఏయే వ్యాధులకు సంబంధించిన రిపోర్టులను ఏ విధంగా తెప్పించుకుంటున్నారనే వివరాలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి సంబంధించి కావాల్సిన మందుల ఇండెంట్ ను సంబంధిత పోర్టల్ లో ఏ విధంగా నమోదు చేస్తున్నారని కలెక్టర్ పరిశీలించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోని మందుల నిల్వను పరిశీలించారు. అదేవిధంగా టీబీ ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా ఇప్పటివరకు ఎంతమందికి వైద్య పరీక్షలు నిర్వహించారని, హై రిస్క్ గ్రూపుల వారికి స్క్రీనింగ్ పరీక్షలు ఏ విధంగా నిర్వహిస్తున్నారని వైద్యాధికారిని కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. టీబీ ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా ఇప్పటివరకు 820 మందికి స్క్రీనింగ్ పరీక్షలు చేశామని, ఇందులో 84 మందికి ఎక్స్రే పరీక్షలు నిర్వహించామని వైద్యాధికారి డాక్టర్ అరుణ దేవి కలెక్టర్కు తెలియజేశారు. కలెక్టర్ స్నేహ శబరీష్ మాట్లాడుతూ హై రిస్క్ గ్రూపుల వారికి స్క్రీనింగ్ పరీక్షలు ఎక్కువగా నిర్వహించాలని సూచించారు. ప్రణాళిక మేరకు ఎక్కువ సంఖ్యలో స్క్రీనింగ్ పరీక్షలు చేయాలన్నారు. గ్రామాలలో జ్వర సర్వే ను నిర్వహించాలన్నారు. సీజనల్ వ్యాధుల బారిన పడకుండా ప్రజలకు అవగాహన ఇప్పించాలని కలెక్టర్ సూచించారు. ఈ సందర్భంగా వైద్యాధికారి డాక్టర్ అరుణ దేవి ,ఆయుష్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ జగదీశ్వర్ ప్రసాద్, వైద్యులు, సిబ్బంది పాల్గొన్నారు

# హిందూ జ్ఞానవేదిక ప్రబోధా సేవా సమితి, చేర్యాల శాఖ
## శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలలో భాగంగా పల్లకీ ఊరేగింపు



జనగామ జిల్లా. లోకల్ గైడ్ (ప్రతినిధి):- శ్రీశ్రీశ్రీ భగవాను స్వామి ఆచార్య ప్రబోధానంద యోగీశ్వరా వారి దివ్య ఆశీస్సులతో, శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు జనగామ జిల్లా కేంద్రంలోని వీవర్స్ కాలనీలో ఘనంగా కొనసాగుతున్నాయి.ఈ వేడుకలలో భాగంగా నేడు స్వామివారి పల్లకీ ఊరేగింపు కార్యక్రమం వీవర్స్ కాలనీ ప్రధాన వీధులలో భక్తుల సందడిలో నిర్వహించబడింది. ఈ సందర్భంగా భజనమండళులు, చిన్నారుల కృష్ణ వేషధారణ, సాంస్కృతిక కార్యక్రమాలు విశేషంగా ఆకట్టుకున్నాయి.శ్రీకృష్ణ జన్మాష్టమి లోని అష్టమి తిథి యొక్క జన్మ రహస్యం "మోక్షం నుండి అనగా పూర్ణత్వం నుండి వచ్చి పుట్టినట్లు గుర్తుగా పౌర్ణమి నుండి చంద్రుడు తగ్గుతూ పోయిన అష్టమి రోజు అనగా కృష్ణ పక్షం లో గల 15 రోజుల్లో మధ్యలో నున్న అష్టమి రోజు శ్రీ కృష్ణుడు జన్మించడం జరిగింది.. శ్రీకృష్ణుడు చెప్పిన జ్ఞానం ను ఆచరించిన వాడు మోక్షం వైపు పోగలడు.. లేదంటే అజ్ఞాని గా ఉండి అమావాస్య చీకటి పోతాడు , అంటే జన్మలలోకి వెళతాడు అని అర్థం.. అందుకే శ్రీ కృష్ణుడు పౌర్ణమి - అమావాస్య లకి మధ్యలో ఉన్న అష్టమి నే ఎంచుకుని జగద్గురువుగా పుట్టడం జరిగింది..". "(జ్ఞాన, అజ్ఞానం లకు వారధిగా శ్రీకృష్ణుడే ఉన్నాడు అని శ్రద్ధ తో జ్ఞానం నేర్చుకోవాలి)ఈ పూజా కార్యక్రమంలో చేర్యాల భువనగిరి జనగామ కమిటీ అధ్యక్షులు పంచాక్షరి, దేవేంద్ర, శ్రీనాథ్, ఉపేందర్ , లింగస్వామి, యాదగిరి, మెరుగు రామరాజు, ఎదునూరి రాజు,లావణ్య, శ్రీవాత్సవ్, శ్రీవిద్య, రమాదేవి, గిరీష్ తదితరులు పాల్గొన్నారు. అలాగే వీవర్స్ కాలనీ ప్రముఖులు జనగామ మున్సిపాలిటీ 11 వ వార్డు మాజీ కౌన్సిలర్ ఎనగందుల వెంకటేష్,12 వ వార్డు అధ్యక్షుడు వంగ యుగేందర్,ప్రముఖులు చిలుమోజు సోమయ్య,చేర్యాల కమిటీ అధ్యక్షులు పంచాక్షరి,దేవేందర్, శ్రీనాథ్,రామరాజు,సాయిరాజ్, లావణ్య,కవిత,లత,రమాదేవి, రజిత,లక్ష్మి ,శ్రీవాత్సవ్,ఋషి, శ్రీజ,లింగస్వామి,బుచ్చిబాబు,శంకరయ్య, ముఖ్య అతిథిలుగా పాల్గొని స్వామివారి ఆశీస్సులు పొందారు.

# షాద్ నగర్ డివిజన్ కు నూతన వ్యవసాయ పరికరాలు..
## రైతులకు అన్ని విధాలుగా ఆదుకుంటాం
## ఏడిఏ రమాదేవితో ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ సమీక్ష సమావేశం..



( లోకల్ గైడ్ షాద్ నగర్ )నియోజకవర్గ పరిధిలోని రైతులను అన్ని విధాల ఆదుకునేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. పట్టణంలోని క్యాంపు కార్యాలయంలో ఏడిఏ రమాదేవి, మండల వ్యవసాయ అధికారి నిశాంత్ కుమార్ తో ఆయన సమీక్ష సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా రైతుల కోసం నూతనంగా వచ్చిన యంత్రాల గురించి అడిగి తెలుసుకున్నారు. రైతులకు వ్యవసాయానికి సంబంధించి ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కోకుండా అన్ని చర్యలు తీసుకోవాలని కోరారు. వ్యవసాయాన్ని ఇలాంటి ఆటంకం లేకుండా ముందుకు నడిపేందుకు తన వంతుకు సహకారాన్ని అందిస్తానని సందర్భంగా ఆయన వెల్లడించారు. పరికరాలు ఇవి.. డివిజన్ కు సంబంధించి నూతనంగా వచ్చిన పరికరాల వివరాలు ఏడీఏ రమాదేవి వివరించారు. బ్యాటరీ/ఫుట్/మ్యానువల్ స్ప్రేయర్ లు 875, పవర్/జ్ఞాపక స్ప్రేయర్ లు165, రోటవేటర్లు 50, కల్టివేటర్/డిస్క్ హారో/ఎంపీ ప్లాన్/కేజ్ వీల్స్/రోటో ప్లెడర్లు 90, సీడ్ కం ఫర్టిలైజర్స్ డ్రిల్ లు 10, బండ్ ఫార్మర్లు (నాన్ పిటిఓ) మూడు, బంటు ఫార్మర్లు రెండు, పవర్ విడర్ నాలుగు, బ్రష్ కట్టర్లు 14, పవర్ టిల్లర్లు ఏడు, మెతి సెల్లర్స్ 5, స్ట్రా బేలర్ లు 18 మంజూరు అయినట్లు వెల్లడించారు. వీటిని రైతుల అవసరాలకు వినియోగించనున్నట్లు స్పష్టం చేశారు. ఈ సమీక్షలో రమాదేవితో పాటు నిశాంత్ కుమార్ తదితర సిబ్బంది పాల్గొన్నారు..

# 24గంటలు ప్రజలకు అందుబాటులో అధికార యంత్రాంగం
## జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్





మంచిర్యాల జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్) గత వారం రోజుల నుండి జిల్లాలో కురుస్తున్న వర్షాల నేపథ్యంలో ప్రజలకు తక్షణ సహాయం అందించేందుకు అధికార యంత్రాంగం ఎల్లప్పుడు అందుబాటులో ఉంటుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు.మంగళవారం జిల్లాలోని మందమర్రి మండలం అందుగులపేట గ్రామంలోని వాగు,కల్వర్టు ప్రాంతాలను మండల తహసిల్దార్ సతీష్ తో కలిసి ఆయన పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతు వరద పరిస్థితులలో ప్రజలకు తక్షణ సహాయం అందించేందుకు సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలో కంట్రోల్ రూమ్ 08736-250501నంబర్ ఏర్పాటు చేసి 24గంటలు అందుబాటులో ఉంటు తగిన చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.అందుగులపేట గ్రామంలో వర్షాల కారణంగా దెబ్బతిన్న కల్వర్టు నిర్మాణం పనులు చేపట్టాలని అధికారులను ఆదేశించారు.పట్టణ ప్రాంతాలలో మురుగు కాలువలు,రహదారులను ఎప్పటికప్పుడు శుభ్రపరచాలని,వాగులలో వరద ఉధృతిని తగ్గించేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు.మురుగునీటి కారణంగా దోమల వృద్ధిని అరికట్టేందుకు నీటి నిలువలను ఎప్పటికప్పుడు తొలగించాలని,బ్లీచింగ్,ఆయిల్ బాల్స్ పిచికారి చేసి దోమల వృద్ధిని నిరోధించాలని,అదేవిధంగా సీజనల్ వ్యాధులు అరికట్టేందుకు తీసుకోవలసిన చర్యలపై ప్రజలకు వివరించాలని తెలిపారు.తాగునీటి కారణంగా వ్యాప్తి చెందే వ్యాధులను నియంత్రించేందుకు క్లోరినేషన్ చేయాలని,కాచి చల్లార్చి వడపోసిన నీటిని తాగే విధంగా ప్రజలకు అవగాహన కల్పించాలని,పారిశుద్ధ్య నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు.భారీవర్షాల కారణంగా వాగులు,నదులు,చెరువులలో వర్షపు నీరు అధికంగా ఉన్నందున చేపల వేటకు వెళ్లకూడదని,వరద పరిస్థితులలో పాటించవలసిన జాగ్రత్తలపై ప్రజలకు టామ్ టామ్ ద్వారా అవగాహన కల్పించాలని తెలిపారు.మీడియా ప్రతినిధులు ప్రజలలో నెలకొన్న ఆందోళన తొలగించే విధంగా వాస్తవ కథనాలను తెలియజేయాలని తెలిపారు.జిల్లాలో మరో 24గంటలు వర్ష సూచన ఉందని,జిల్లాలో దెబ్బతిన్న నివాస గృహాల వివరాలతో నివేదిక రూపొందించి ప్రభుత్వానికి అందించనున్నట్లు తెలిపారు.పొలాలలో ఉన్న వరద నీరు తగ్గిన తర్వాత పంట నష్టాన్ని అంచనా వేసి నివేదిక అందించేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.వాగులు,నది వద్దకు ఎవరు వెళ్లకుండా బందోబస్తు చర్యలు చేపడుతున్నామని,లోతట్టు,వరద ప్రభావిత ప్రాంతాల ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు.అత్యవసర సేవలు అందించేందుకు 90మంది సభ్యులతో కూడిన 3ఎస్ డి ఆర్. ఎఫ్ బృందాలు,రక్షణ పరికరాలతో సిద్ధంగా ఉన్నారని తెలిపారు.

# రెవెన్యూ సదస్సులలో వచ్చిన దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలి
## షాద్ నగర్ ఎమ్మెల్యే "వీర్లపల్లి శంకర్"
## షాద్ నగర్ ఆర్డీవో కార్యాలయంలో అధికారులతో సమీక్ష సమావేశం
## సమావేశానికి హాజరైన అడిషనల్ కలెక్టర్ చంద్రారెడ్డి
## అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులు ఇవ్వాలని ఆదేశాలు





( లోకల్ గైడ్ షాద్ నగర్ )షాద్ నగర్ నియోజక వర్గ వ్యాప్తంగా రెవెన్యూ సదస్సుల్లో వచ్చిన దరఖాస్తుల పరిష్కారంలో వేగం పెంచాలని షాద్ నగర్ ఎమ్మెల్యే రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్ వీర్లపల్లి శంకర్ అధికారులను ఆదేశించారు. మంగళ వారం షాద్ నగర్ ఆర్డీవో కార్యాలయంలో జరిగిన సమీక్ష సమావేశానికి రంగారెడ్డి జిల్లా అడిషనల్ కలెక్టర్ చంద్రారెడ్డి, ఆర్డీవో ఎన్ఆర్ సరిత తదితర స్థానిక అధికారులు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మాట్లాడుతూ.. వచ్చిన దరఖాస్తులను మరో 15 రోజుల్లో పూర్తిగా పరిష్కరించాలని ఏ ఒక్కటికూడా పెండింగ్ ఉండొద్దని ప్రభుత్వం నుంచి ఆదేశాలు ఉన్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. ముఖ్యంగా రేషన్ కార్డుల విషయంలో అధికారులు మీనామేశాలు లెక్కించకుండా అవసరమైతే ఇతర పనులను పక్కనపెట్టి వెంటనే రేషన్ కార్డుల సర్వే ప్రక్రియతో పాటు అన్ని విషయాలను గ్రహించి వాటిని మూడు వారాల లోపల పూర్తి చేయాలని ఎమ్మెల్యే ఆదేశించారు. నిర్లక్ష్యం చేస్తే చర్యలు ఉంటాయని హెచ్చరించారు. అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులు అందించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని ఎమ్మెల్యే అన్నారు. దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించి అర్హులైన వారికి వెంటనే కార్డులు అందే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అదేవిధంగా గత రెవెన్యూ సదస్సులకు సంబంధించి షాద్ నగర్ నియోజకవర్గ వ్యాప్తంగా 3,105 దరఖాస్తులు వచ్చినట్లు సమీక్ష సమావేశాలు అధికారులు ఎమ్మెల్యే దృష్టి తెచ్చారు. ఇందులో 1,937 అప్రూవ్ అయ్యాయని మిగతా 1183 డిజెక్టేడ్ అయ్యాయని పేర్కొన్నారు. ఇప్పటికీ 548 దరఖాస్తులు పరిశీలించి పూర్తిచేసినట్టు అధికారులు ఎమ్మెల్యేకు వివరించారు. కొన్ని సాంకేతిక కారణాలవల్ల పూర్తయిన పనులు కూడా పెండింగ్లో ఉన్నట్లు భూభారతిలో కనిపిస్తున్నాయని ఈ సందర్భంగా అధికారులు ఎమ్మెల్యే తీసుకువచ్చారు. రంగారెడ్డి జిల్లాలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పర్యటన సందర్భంగా జిల్లాకు సంబంధించిన పెండింగ్ దరఖాస్తులు ఏవి ఉండకూడదని ఈ సందర్భంగా ఎమ్మెల్యే శంకర్ అధికారులకు ఆదేశించారు. మిగతా పనులు ఏవైనా ఉంటే వాటిని పక్కన పెట్టాలని ముందుగా రేషన్ కార్డుల దరఖాస్తుల ప్రక్రియను పూర్తి చేయాలని సూచించారు. ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా సంక్షేమ కార్యక్రమాలను ప్రజల కోసం చేపట్టిందని వాటిలో నిర్లక్ష్యం ఉండకూడదని అధికారులకు ఎమ్మెల్యే కరాకండిగా సూచించారు. అదేవిధంగా రెవెన్యూ పరిపాలన పరమైన విషయాలను ఈ సమీక్ష సమావేశంలో అధికారులతో ఎమ్మెల్యే శంకర్ చర్చించారు. పలు ప్రభుత్వ శాఖల అధికారులతో ఎమ్మెల్యే సమీక్ష నిర్వహించారు.

# ఆయిల్ పామ్ సాగు లక్ష్య సాధనకు కృషి చేయాలి
## కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి







నిజామాబాద్ ,లోకల్ గైడ్ : జిల్లాలో నిర్దేశిత లక్ష్యం మేరకు ఆయిల్ పామ్ సాగు జరిగేలా చిత్తశుద్ధితో కృషి చేయాలని కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి సూచించారు. జిల్లా వ్యాప్తంగా ఈ ఏడాది 3500 ఎకరాల విస్తీర్ణంలో ఆయిల్ పామ్ సాగు చేయాలని లక్ష్యం కాగా, ఈ దిశగా రైతులను ప్రోత్సహించాలని అన్నారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని కాన్ఫరెన్స్ హాల్ లో మంగళవారం వ్యవసాయ, ఉద్యానవన శాఖల అధికారులు, మండల వ్యవసాయ అధికారులు, ఏఈఓ లకు ఆయిల్ పామ్ సాగుపై శిక్షణ నిర్వహించారు. ఆయిల్ పామ్ సాగు పురోగతిపై క్లస్టర్ల వారీగా సమీక్ష జరిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఎంతో లాభదాయకమైన ఆయిల్ పామ్ సాగును ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా భావిస్తోందని అన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకొని జిల్లాలో రైతులు వరికి ప్రత్యామ్నాయంగా ఆయిల్ పామ్ సాగు చేపట్టేలా విస్తృత స్థాయిలో అవగాహన కల్పించాలని సూచించారు. ఇప్పటికే జిల్లాలో 5630 ఎకరాలలో ఆయిల్ పామ్ సాగు జరిగిందని, ఈ సంవంత్సరం1500 ఎకరాలలో ఆయిల్ పామ్ గెలలు కోతకు వచ్చాయని తెలిపారు. రైతులతో ఒప్పందం కుదుర్చుకున్న కంపెనీలు నేరుగా పంటను ప్రభుత్వం నిర్ణయించిన ధరకు కొనుగోలు చేయడం జరుగుతుందని అన్నారు. ఆయిల్ పామ్ సాగును ప్రోత్సహించేందుకు ప్రభుత్వం పలు రకాల సబ్సిడీలను అందిస్తోందని అన్నారు. ఈ పంటను ఒకసారి నాటితే 4 సంవత్సరాల తర్వాత దిగుబడులు ప్రారంభం అవుతాయని, 30 సంవత్సరాల పాటు నిరంతర ఆదాయాన్ని ఇస్తుందని, కోతులు ముట్టని, పందుల బెడద, దొంగల బెడద లేని, తక్కువ కూలీలు అవసరమయ్యే పంట ఆయిల్ పామ్ అని కలెక్టర్ తెలిపారు. ఆయిల్ పామ్ మొక్కలకు 90 శాతం రాయితీని ప్రభుత్వం భరిస్తుందని, రైతు కేవలం ఒక ఎకరానికి 1000 రూపాయల చొప్పున జిల్లా ఉద్యాన మరియు పట్టుపరిశ్రమ అధికారి, నిజామాబాద్ పేరిట డీడీ చెల్లిస్తే 50 మొక్కలు ప్రీ యూనిక్ కంపెనీ వారిచే అందిస్తామని తెలిపారు. ఆయిల్ పామ్ మధ్యలో మొక్కజొన్న, జొన్న, పసుపు, కూరగాయలు, సోయా వంటి అంతర పంటలను సాగు చేసుకోవచ్చని, ఆయిల్ పామ్ సాగు చేపట్టే రైతులకు ఎకరానికి రూ. 4200/ చొప్పున రైతు ఖాతాలో సంవత్సరానికి ఒకసారి జమ చేస్తారని వివరించారు. చిన్న, సన్నకారు, ఐదెకరాల లోపు విస్తీర్ణం ఉన్న వారికి 90 శాతం రాయితీ, ఎస్సీ, ఎస్టీ రైతులైతే 100 శాతం రాయితీ, 5 ఎకరాల పైబడి విస్తీర్ణంలో సాగు చేసే వారు 80 శాతం రాయితీ కింద డ్రిప్ సౌకర్యం పొందవచ్చని తెలిపారు. ఈ విషయాలను రైతులకు అర్థమయ్యే విధంగా తెలియజేస్తూ, లక్ష్యానికి మించి అధిక విస్తీర్ణంలో ఆయిల్ పామ్ సాగు చేపట్టేలా ప్రోత్సహించాలని కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి జె.గోవిందు, జిల్లా ఉద్యానవన శాఖ అధికారి శ్రీనివాస్, ప్రీ యూనిక్ కంపెనీ ప్రతినిధులు, అన్ని మండలాల ఏ.ఓ లు, ఏ.ఈ.ఓ లు పాల్గొన్నారు.

## ఘనంగా ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవం



మంచిర్యాల జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్)మంచిర్యాల జిల్లా కేంద్రంలో 186వ ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవ వేడుకలు మంగళవారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఫోటోగ్రఫీ పితామహుడు లూయిస్ మండే డాగురేకు జిల్లా ఫోటోగ్రఫీ యూనియన్ అధ్యక్షుడు అప్పసు రామన్న పూలమాల వేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు మాటల్లో చెప్పలేని మధుర జ్ఞాపకం వేయి మాటలలో చెప్పలేని భావన ఫోటో మాత్రమే చెప్తుందని,మన మధుర జ్ఞాపకాలని తదితరులకు అందిస్తుందని,నిత్యజీవితంలో జరిగే సంఘటనలకు నిలువెత్తు సాక్ష్యం ఫోటో ఒకటేనని తెలిపారు.50సంవత్సరాలు నిండిన ప్రతి ఫోటోగ్రాఫర్ కు ఆసరా పెన్షన్ ఇవ్వాలని,అదేవిధంగా ఫోటో స్టూడియోకు ఉచిత విద్యుత్తు సౌకర్యం కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి శ్వాస తిరుపతి,కోశాధికారి ముక్కర శ్రీనివాస్,పట్టణ అధ్యక్షులు అసంపెల్లి రాజబాబు,వర్కింగ్ ప్రెసిడెంట్ మొగిలి సత్యనారాయణ,మాజీ ప్రధాన కార్యదర్శి దేవి రవీందర్,మాజీ కోశాధికారి సిపతి రవి,విజయ డిజి ప్రెస్ శ్రీనివాస్,విశ్వ ల్యాబ్ విజయ్,పూజ ల్యాబ్ తిరుమల రెడ్డి,సీనియర్ ఫోటోగ్రాఫర్ సోమ బాలాజీ,అంగారి మల్లికార్జున్,కల్లేటి రాజు,ఎంకె రాము,రమణయ్య,ఎస్ ఎన్ లచ్చన్న,పలువురు ఫోటో,వీడియో గ్రాఫర్లు పాల్గొన్నారు.

## తక్షణ సహాయక చర్యలు చేపట్టాలి

### - జిల్లా కలెక్టర్ బి.యం. సంతోష్.



గద్వాల, లోకల్ గైడ్ :భారీ వర్షాల కారణంగా వాగులో నీటి ప్రవాహం తీవ్రమైందని, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా తక్షణ సహాయక చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ బి.యం. సంతోష్ సూచించారు. మంగళవారం మనోపాడ్ మండలంలోని నారాయణపురం గ్రామంలో రైల్వే అండర్ పాస్ వద్ద నిలిచిన నీటిని పరిశీలించారు. ఈ సందర్భంలో అండర్ పాస్ దాటడం ప్రమాదకరంగా ఉంటుందని పేర్కొంటూ, అక్కడి నీటిమట్టాన్ని తగ్గించేందుకు మోటార్ పరికరాలు ఉపయోగించి నీటిని తొలగించే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. నీటి మట్టం మరింత పెరిగిన సందర్భంలో, ప్రజలు సురక్షితంగా గ్రామానికి చేరుకునేందుకు డైవర్షన్ రోడ్డు ఏర్పాట్లు చేసి, ఇతర మార్గం ద్వారా రాకపోకలు సులభం చేయాలని సూచించారు.అండర్‌పాస్ వద్ద పోలీసు, రెవెన్యూ సిబ్బంది ప్రమాదాల సంభవించకుండా పర్యవేక్షించాలని ఆదేశించారు. శాశ్వత పరిష్కారాన్ని త్వరలోనే అమలు చేస్తామని అన్నారు. ప్రజలు భారీ వర్షాల వల్ల ప్రమాదాల సంభవించకుండా జాగ్రత్తలు పాటించాలని, అవసరమైతే అధికారుల సహకారం పొందాలని కలెక్టర్ సూచించారు. ప్రజల భద్రత కోసం జిల్లా యంత్రాంగం ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటుందని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ శ్రీనివాస్ జోషి, ఎస్.ఐ చంద్రకాంత్, తదితరులు పాల్గొన్నారు.

## సజావుగా యూరియా ఎరవుల పంపిణి



గట్టు, లోకల్ గైడ్ : మండల కేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘ కార్యాలయంలో మంగళవారం యూరియా ఎరువుల పంపిణి సజావుగా సాగింది. ఉదయం వర్షం పడుతున్నా లెక్క చేయకుండా రైతులు వివిధ గ్రామాల నుంచి పెద్ద ఎత్తున ఎరువులకోసం తరలి వచ్చి బారులు తీరారు. దీంతో సంఘ అధ్యక్షులు క్యామ వెంకటేష్ స్వయంగా పంపిణి కార్యక్రమం లో పాల్గొని ప్రశాంతంగా పంపిణి చేయించారు. ఎస్ ఐ కేటీ మల్లేష్ పంపిణి కార్యక్రమం ను పరిశీలించి పోలీస్ బందోబస్త్ ఏర్పాటు చేశారు. కాగా ప్రస్తుతం అందజేస్తున్న ఎరువులు తక్కువగా అందిస్తుండటంతో ఇబ్బందులు పడుతున్నామని, రైతులకు సరిపడా సంచులు అలాట్ మెంట్ చేయించి పంపిణి చేయాలని రైతులు అధికారులకు విజ్ఞప్తి చేశారు.

## మరణించిన కుటుంబ సభ్యులను పరమార్శించిన ఝాన్సీ రాజేందర్ రెడ్డి



తొర్రూర్ (లోకల్ గైడ్)తొర్రూర్ పట్టణంలోని 16వ వార్డులో గుర్రాల మధుకర్ రెడ్డి కుమారుడు సాయి నవనిత్ రెడ్డి ఇటీవల మరణించగా మంగళవారం రోజు వారి ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులను టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ ఝాన్సీ రాజేందర్ రెడ్డి పరామర్శించి ప్రఘాడసానుభూతి ని తెలిపారు.అనంతరం తొర్రూర్ పట్టణంలోని 2 వ వార్డులో సీతమ్మ ఇటీవల మరణించగా వారి ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించి తక్షణ ఆర్థిక సహాయం అందజేసిన శ్రీమతి ఝాన్సి రాజేందర్ రెడ్డి వీరి వెంట. పట్టణ అధ్యక్షులు, పట్టణ సీనియర్ నాయకులు, మండల నాయకులు, యువజన నాయకులు, తదితరులు, పాల్గొన్నారు

## లయన్స్ క్లబ్ ఆఫ్ తొర్రూరు ఆధ్వర్యంలో క్లబ్ అధ్యక్షులు లయన్ డాక్టర్ సూర్నం రామనర్సయ్య



తొర్రూర్ (లోకల్ గైడ్)వరల్డ్ ఫోటోగ్రఫీ డే సందర్భంగా మంగళవారం రోజు తొర్రూర్ లోని స్థానిక విశ్రాంతి భవనం లో తొర్రూరు మండలపరిధిలోని ఫోటోగ్రాఫర్స్ 40 మందికి టవల్స్ మరియు ఫోటో ఫ్రేమ్స్ బహుకరించి శాలువాలతో ఘనంగా సన్మానించుకోవడం జరిగింది. ఈ సందర్భంగా క్లబ్ ప్రెసిడెంట్ రామ నరసయ్య మాట్లాడుతూ కెమెరా సృష్టికర్త లూయిస్ డాగురే నీ స్మరించుకుంటూ, ప్రపంచ వ్యాప్తంగా ఫోటోగ్రాఫర్స్ ని ఏకం చేయడానికి మరింత మందిని ప్రోత్సహించే లక్ష్యంతో ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవం జరుపుకుంటారని తెలుపుతూ ఏదైనా ఓ ప్రదేశాన్ని ఫోటో తీసి అందులో ఉన్న అద్భుతాన్ని చూపించవచ్చు అని, మనం చూడని దాన్ని కూడా కళ్ళకు కట్టినట్లు చూపించేదే ఫోటో, అసలు ఫోటో అనేది లేకపోయి ఉంటే మన ముందు తరాల జీవన విధానం వారి చరిత్రను చూసే వాళ్ళం కాదని తెలిపారు. ఈ కార్యక్రమంలో జోన్ చైర్మన్ చిదురాల నవీన్, క్లబ్ సెక్రెటరీ ముదుపు రవీందర్ రెడ్డి, క్లబ్ ట్రెజరర్ వజినపల్లి శ్రీనివాస్ , ఫాస్ట్ ప్రెసిడెంట్ మాదారపు గోపాల్ , జాయింట్ సెక్రెటరీ బోనగిరి శంకర్ , ఫోటోగ్రఫీ అసోసియేషన్ ప్రెసిడెంట్ కరుణాకర్ , జిల్లా అధ్యక్షులు నాగేంద్ర చారి , సెక్రెటరీ రవికుమార్ , ట్రెజరర్ సాయి మరియు ఫోటోగ్రాఫర్స్ యూనియన్ బృందం పాల్గొన్నారు.

# క్రీడలకు ప్రోత్సాహం అవసరం షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

### మారనున్న షాద్ నగర్ మినీ స్టేడియం రూపురేఖలు..

### రూ.2.75 కోట్లు మంజూరు చేసిన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

### స్టేడియం పనులకు రేపు ఉదయం 9 గంటలకు శ్రీకారం..



( లోకల్ గైడ్ షాద్ నగర్ )మూడు దశాబ్దాల కాలంలో శిలాఫలకం నుంచి మొదలుపెట్టి రూపాంతరం చెందేదాక ఎన్నో మలుపులు తిరిగిన షాద్ నగర్ మినీస్టేడియం మరో కొత్త మలుపు తిరగబోతుంది. అదనపు హక్కు హంగులు దిద్దుకొని క్రీడాకారులను మురిపించబోతోంది. షాద్ నగర్ పట్టణంలోని మినీ స్టేడియం తలరాత మార్చేందుకు ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ రూ. 2.75 కోట్లు మంజూరు చేశారు. బుధవారం మినీ స్టేడియం కు సంబంధించిన అదనపు హంగుల పనులకు శంకుస్థాపన చేయబోతున్నారు. దీనితో క్రీడాకారుల నుంచి హర్షం వ్యక్తమవుతోంది.

**ఇదీ చరిత్ర..**

షాద్ నగర్ మినీ స్టేడియం కు చెందిన చరిత్ర చాలా పెద్దది. మొదటిసారి 1992లో అప్పటి చిన్న నీటిపారుదల శాఖ మంత్రి డా. పి శంకర్రావు పాత కోర్టు పక్కన గల మైదానంలో మినీ స్టేడియం నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. అప్పటి క్రీడా శాఖ మంత్రి ధర్మాన ప్రసాదరావు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. కానీ చాలా ఏళ్లపాటు అది కలగానే మిగిలిపోయింది. 2010లో అప్పటి ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాపరెడ్డి మొదట సారి స్టేడియం పనులకు శ్రీకారం చుట్టారు. అది కొంత దూరం వచ్చాక ఆయన అధికారం కోల్పోవడం తో అక్కడికే పనులు ఆగిపోయాయి. తర్వాత అధికారంలోకి వచ్చిన టిఆర్ఎస్ ఎమ్మెల్యే వై. అంజయ్య యాదవ్ ఈ స్టేడియం పనులను పూర్తి చేసి అందుబాటులోకి తీసుకొచ్చారు. ఆ తరువాత పూర్తిస్థాయి సదుపాయాలు లేక ఇబ్బందులు ఎదురవుతున్న ఈ స్టేడియంలో చక్కగా అభివృద్ధి చేసి క్రీడాకారులకు అందించాలని ఉద్దేశంతో ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ తాజాగా ఈ స్టేడియం నిర్మాణానికి నిధులు మంజూరు చేశారు. ఈ నిధుల ద్వారా పూర్తిస్థాయిలో స్టేడియం ను అభివృద్ధి చేయనున్నట్లు తెలిపారు.

**క్రీడలకు ప్రోత్సాహం అవసరం: ఎమ్మెల్యే**

గ్రామీణ యువతను భవిష్యత్తు వైపు నడిపించే క్రీడలకు ప్రోత్సాహం ఎంతో అవసరం అని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అభిప్రాయపడ్డారు. మినీ స్టేడియం నిర్మాణానికి తాజాగా నిధులు మంజూరు చేసిన ఆయన మాట్లాడుతూ క్రీడాకారులు అత్యుత్తమ స్థాయిలో తమ ప్రతిభను కనబరచాలంటే వారికి కావలసిన సదుపాయాలు అందుబాటులో ఉండాలని అన్నారు. గత పాలకులు మినీ స్టేడియం అభివృద్ధి మీద పూర్తిస్థాయిలో దృష్టి సారించలేదన్నారు. స్టేడియం లో ఉన్న సమస్యలు క్రీడాకారులు తన దృష్టికి తేవడంతో స్పందించి అక్కడ సదుపాయాలు కల్పించేందుకు నిధులు మంజూరు చేసినట్లు వెల్లడించారు. వీలైనంత వేగంగా పనులు పూర్తిచేసి స్టేడియం ను అన్ని విధాల సంసిద్ధం చేసి క్రీడాకారులకు అందజేస్తామని ఎమ్మెల్యే వివరించారు. ఎమ్మెల్యే కృషిపై క్రీడాకారుల నుంచి హర్షం వ్యక్తం అవుతుంది..

## నాంపల్లి ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రంలో మౌలిక వసతులు కల్పిస్తాం

### జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి.



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి. (లోకల్ గైడ్). నాంపల్లి ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రంలో మౌలిక వసతులను కల్పిస్తామని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి తెలిపారు. మంగళవారం ఆమె నాంపల్లి పి హెచ్ సి ని ఆకస్మికంగా తనిఖీ చేసి ఓ పి, ఏ ఎన్ సి కేసులు,డ్రగ్స్ తదితర రిజిస్టర్లు తనిఖీ చేశారు.ఆసుపత్రిలో ఈ నెల నిర్వహించిన ప్రసవాల గురించి అడుగగా 2 ప్రసవాలు నిర్వహించినట్టు పి హెచ్ సి డాక్టర్ భవాని కలెక్టర్ కు తెలిపారు. రోగులు వారి సహాయకులకు కల్పిస్తున్న ఆరోగ్య విద్య ,పౌష్టికాహారం,తదితర వివరాలను జిల్లా కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు.పి హెచ్ సి కి సమావేశ మందిరం కావాలని కోరగా 10 లక్షల రూపాయలను మంజూరు చేస్తామని కలెక్టర్ తెలిపారు.ఆసుపత్రిలో నాటిన మొక్కలను పరిశీలించారు. అనంతరం జిల్లా కలెక్టర్ తెలంగాణ మోడల్ స్కూల్,జూనియర్ కళాశాలను తనిఖీ చేశారు.పాఠశాలలో పరిశుభ్రత,వంటగది,డైనింగ్ క్లాస్ రూమ్స్ పరిశీలించి విద్యార్థులతో మాట్లాడి వారి విద్యాసామర్థ్యాలు పరిశీలించారు.పాఠశాలకు కిచెన్ కావాలని కోరగా మంజూరు చేస్తున్నట్లు కలెక్టర్ ప్రకటించారు.కాగా ఈ పాఠశాలకు డైనింగ్ ఇదివరకే మంజూరు చేసిన విషయం తెలిసిందే. చండూరు ఆర్డీవో శ్రీదేవి,పి హెచ్ సి వైద్యురాలు డాక్టర్ భవాని, మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్,తదితరులు ఉన్నారు.

## కట్ట మైసమ్మ ఆలయ అభివృద్ధికి కృషి చేస్తాం - మక్తా గ్రామస్తులు



లోకల్ గైడ్ మియాపూర్ : శేరిలింగంపల్లి నియోజకవర్గంలో గల మియాపూర్ డివిజన్ పరిధిలోనీ మక్త మహబూబ్ పేట్ గ్రామ శివారులో గల మిదికుంట చెరువు కట్ట మైసమ్మ ఆలయాన్నీ అభివృద్ధి చేస్తామని మక్త గ్రామస్థులు తెలిపారు. మంగళవారం రోజు గ్రామస్థులందరూ కలిసి ఆలయ ప్రాంగణాన్ని పరిశీలించారు. త్వరలో ఆలయ అభివ్రుద్ధి కమిటీనీ ఏర్పాటు చేసి, కమిటీ ద్వారా సమష్టి నిర్ణయాలు తీసుకొని మన సంస్కృతి, సంప్రదాయ పండుగలు నిర్వహిస్తూ, భక్తులకు కావాల్సిన అన్ని మౌలిక వసతులు కల్పిస్తామని పేర్కొన్నారు.

# బిజెపి అధికారంలోకి వస్తే వికారాబాద్ జిల్లాను అనంతగిరి కి మారుస్తాం







### - ఉస్మానియా విశ్వవిద్యాలయం విద్యార్థి పోరాటాల ఉద్యమ సూర్యుడు

### - స్థానిక సంస్థ ఎన్నికలో కాంగ్రెస్ పార్టీకి బుద్ధి చెప్పాలి

### - గ్రామ గ్రామాన బిజెపి చేస్తున్న పథకాలను ప్రజలకు చైతన్యం చేయాలి

### తెలంగాణ బిజెపి రాష్ట్ర అధ్యక్షులు ఎన్ రామచంద్ర రావు

వికారాబాద్ జిల్లా (లోకల్ గైడ్ తెలంగాణ) వికారాబాద్ జిల్లా కేంద్రంలోని తేజ ఫంక్షన్ హాల్ లోని జిల్లా బిజెపి విస్తృతస్థాయి కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తెలంగాణ రాష్ట్ర బిజెపి అధ్యక్షులు ఎన్ రామచంద్రరావు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో వికారాబాద్ జిల్లా బిజెపి అధ్యక్షులు కొప్పుల రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ, మన ప్రియతమ నాయకుడు ఉస్మానియా విశ్వవిద్యాలయ విద్యార్థి పోరాటాల ఉద్యమ సూర్యుడు సనాతన ధర్మ పక్షపాతి బడుగుల ఆశాకిరణం బలవంతుడు సింహాసనం రాజ్యాంగ సూక్ష్మల కోవిదుడు ప్రజాసేవలో నిరంతరం కృషి చేస్తున్న వీర యోధుడు, ఎన్ రామచంద్రరావు మన వికారాబాద్ కు రావడం ఎంతో సంతోషం, రాబోయే స్థానిక సంస్థ ఎన్నికల్లో బిజెపి జండా ఎగురవేయాలని గ్రామ గ్రామాన బిజెపి కమిటీలు మండల కమిటీలు విస్తృతంగా పనిచేయాలని అన్నారు. అలాగే వికారాబాద్ బిజెపి నియోజకవర్గ కోఆర్డినేటర్ వడ్ల నందు మాట్లాడుతూ, వికారాబాద్ జిల్లా వ్యాప్తంగా భారీ వర్షాలు కురుస్తున్న ప్రజా ప్రతినిధులు కానీ అధికారులు గానీ భారీ వర్షాల కారణంగా పంటలు మునిగిపోతుంటే, భారీ నష్టం కలుగుతుంటే, రైతులను ఆదుకోవాల్సిన ప్రభుత్వం ఇంతవరకు ఎలాంటి చర్యలు తీసుకోలేదు రైతులను ఆదుకోవాల్సిన సమయంలో ఈ జిల్లా నుండి ముఖ్యమంత్రి, స్పీకర్, ఇద్దరు ఎమ్మెల్యేలు ఉన్న ఇంతవరకు రైతులను రైతుల పంటలను పంట నష్టం గురించి అధికారులకు ఇంతవరకు ఆదేశాలు ఇవ్వలేదు. అంటే ప్రభుత్వం ఎంత మొద్దు నిద్రలో ఉందో ప్రజలు గమనించాలి. రాబోయే రోజుల్లో బిజెపి తరపున వికారాబాద్ జిల్లాలో ఉన్న గ్రామాలను చైతన్యం చేస్తూ ప్రభుత్వం వైఫై ల్యానం ఎండగడుతూ రాబోయే స్థానికలో సంస్థ ఎన్నికల్లో గ్రామ గ్రామాన విస్తృతంగా ప్రజలను చైతన్యం చేస్తూ ఈ ప్రభుత్వం రైతులను ఎంత మోసం చేస్తుందో వివరిస్తాం. అలాగే రైతులకు సకాలంలో ఎరువులు అందక చాలా ఇబ్బందులు పడుతున్నారు. అలాగే ఈ విస్తృత స్థాయి సమావేశానికి హాజరైన ముఖ్య అతిథి రామచంద్రారావు మాట్లాడుతూ, దేశంలో బిజెపి ప్రభుత్వం తెలంగాణకు అన్ని సహాయ సహకారాలు చేస్తూ ఉన్న కానీ ఇక్కడ ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు ఎరువులు యూరియా సకాలంలో అందజేయలేకపోతున్నారు. తెలంగాణకు కొత్తగా రైల్వే, ఔటర్ రింగ్ రోడ్లు బ్రిడ్జిలు రైల్వే బ్రిడ్జిలు మంజూరు చేస్తూ, కేంద్ర ప్రభుత్వంపై కాంగ్రెస్ ప్రభుత్వం ఏమి చేయలేకపోతుందని అనడం సిగ్గుచేటు, తెలంగాణ ప్రభుత్వం ఎన్నికల్లో హామీ ఇచ్చిన ప్రభుత్వ పథకాలలో కేంద్ర ప్రభుత్వం వాటా ఎంతగానో ఉంది కానీ రాష్ట్ర ప్రభుత్వం కేంద్రం నుండి ఏమి నిధులు రావట్లేదని చెప్పుకోవడం విడ్డూరంగా ఉంది అని అన్నారు. రాబోయే స్థానిక సంస్థల్లో తెలంగాణ ప్రభుత్వనీ నిలదీయాలని బిజెపి శ్రేణులకు పిలుపునిస్తున్నాను. ఈ కార్యక్రమంలో వికారాబాద్ బిజెపి జిల్లా అధ్యక్షులు కొప్పుల రాజశేఖర్ రెడ్డి, మాజీ అధ్యక్షులు మాధవరెడ్డి, వికారాబాద్ నియోజకవర్గ కోఆర్డినేటర్ వడ్ల నందు, బిజెపి సీనియర్ నాయకులు నవీన్ వికారాబాద్ జిల్లా నాయకులు, పరిగి అసెంబ్లీ ఇన్చార్జి, బిజెపి నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# యూరియాను వ్యవసాయ సాగుకు మాత్రమే వినియోగించాలి.

## జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



మంచిర్యాల జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్)జిల్లాలో వ్యవసాయ సాగుకు అవసరమైన యూరియా సమృద్ధిగా అందుబాటులో ఉందని,యూరియాను పంట సాగుకు మాత్రమే వినియోగించాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ సూచించారు.మంగళవారం జిల్లాలోని కోటపల్లి మండలం పార్ పల్లి గ్రామ వద్ద ఏర్పాటుచేసిన అంతర్రాష్ట్ర చెక్ పోస్ట్ ను రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ జా,జైపూర్ ఎసిపి వెంకటేశ్వర్లు అధికారులతో కలిసి ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతు జిల్లాలో సమృద్ధిగా యూరియా నిల్వలు అందుబాటులో ఉన్నాయని,రెవెన్యూ,పోలీస్,వ్యవసాయ శాఖల సమన్వయంతో ఏర్పాటు చేసిన టాస్క్ ఫోర్స్ టీం ద్వారా యూరియా అక్రమ రవాణా జరగకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని సూచించారు.జిల్లాలో 2వేల5వందల మెట్రిక్ టన్నుల యూరియా అందుబాటులో ఉందని,గత సంవత్సరం ఆగస్టు19నాటితో పోలిస్తే 500మెట్రిక్ టన్నుల యూరియా ఎక్కువగా విక్రయించినట్లు తెలిపారు.యూరియా లేదనే అవాస్తవాన్ని ఎవరు నమ్మొద్దని,సాగుకు అవసరమైన 3బస్తాలలో 2బస్తాలను ఇప్పటికే రైతులకు అందించామని,మిగిలిన 1బస్తా యూరియాను సకాలంలో అందజేస్తామని తెలిపారు.రైతులకు రాయితీతో 265రూపాయలకు ఒక బస్తా చొప్పున యూరియా అందించనున్నట్లు తెలిపారు.యూరాయా పంట సాగుకు తప్ప ఇతర అవసరాలకు వినియోగించకూడదని తెలిపారు.అధిక మొత్తంలో యూరియా కొనుగోలు చేసే వారి వివరాలను పరిశీలిస్తామని,అక్రమ రవాణా జరగకుండా చర్యలు చేపడుతున్నామని తెలిపారు.ఈనెల14న సరైన ఆధారాలు లేకుండా అక్రమంగా యూరియా రవాణా చేస్తున్న వాహనాన్ని పట్టుకొని సంబంధిత వ్యక్తులపై 6కేసు నమోదు చేసినట్లు తెలిపారు.యూరియా విక్రయ దుకాణదారులు తమ దుకాణంలో యూరియా నిల్వలు,ధరల పట్టికను ప్రదర్శించాలని,వ్యవసాయ శాఖ అధికారులు యూరియా సంబంధిత వివరాలతో ప్రతిరోజు నివేదిక అందించాలని తెలిపారు.డ్రోన్ ల ద్వారా పిచికారి చేసే మినీ యూరియా జిల్లాలోని చెన్నూర్ లో అందుబాటులో ఉందని,అవసరమైన రైతులు వినియోగించుకోవాలని తెలిపారు.జిల్లా కలెక్టర్ వెంట పోలీసు అధికారులు జిల్లా వ్యవసాయశాఖ అధికారులు ఉన్నారు.

# సకాలంలో సభ్యత్వ నమోదు పూర్తి చేయాలి.

## ము.కా.స రాష్ట్ర అధ్యక్షులు పురుషోత్తం రావు.



పెద్దపెల్లి ,ఆగస్టు. 19:( లోకల్ గైడ్)రాష్ట్ర కమిటీ ఎన్నికల నిర్వహణ లోపు సంఘం సభ్యత్వ నమోదు ప్రక్రియ పూర్తి చేయాలని మున్నూరు కాపు సంఘం రాష్ట్ర అధ్యక్షులు సర్దార్ పుటం పురుషోత్తం రావు తెలిపారు. పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని మంగళవారం సభ్యత్వ నమోదు ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా పురుషోత్తం రావు మాట్లాడుతూ జిల్లాలోని ప్రతి నియోజకవర్గంలో లక్ష్యం మేరకు సభ్యత్వం చేయాలని సూచించారు. జిల్లా అధ్యక్షులు మల్క రామస్వామి జిల్లా సభ్యత్వ నమోదును పర్యవేక్షించాలని, రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎల్. రాజయ్య పటేల్ రామగుండం నియోజకవర్గం బాద్యునిగా, అమెరిశెట్టి రామస్వామి పటేల్ మంథని నియోజకవర్గం బాద్యునిగా, మచ్చకుర్తి చంద్రమౌళి పటేల్ పెద్దపల్లి నియోజకవర్గం బాద్యునిగా సభ్యత్వ నమోదు చేయాలని రాష్ట్ర అధ్యక్షులు బాధ్యతలు అప్పజెప్పారు. రాష్ట్ర ఉపాధ్యక్షులు, అధికార ప్రతినిధి మంగళరాపు లక్ష్మణ్ పటేల్, రాష్ట్ర కార్యదర్శి ఇసంపల్లి వెంకన్న పటేల్ మాట్లాడుతూ వచ్చే నెల రాష్ట్ర కార్యవర్గం సమావేశంలోపు ప్రతి నియోజకవర్గం నుండి సభ్యత్వ నమోదు పూర్తి చేయాలని కోరారు. సమావేశములో ఆకుల కిరణ్ పటేల్, బండారి రామూర్తి పటేల్, మీసాల సత్యనారాయణ, రాష్ట్ర కార్యవర్గం సభ్యులు, కోఆర్డినేటర్ తూముల శ్రీనివాస్ పటేల్, వునుకొండ శ్రీధర్ పటేల్, జడల సురేందర్, కరీంనగర్ జిల్లా అధ్యక్షులు బొమ్మ రాధాకృష్ణ, కనకం అమర్ బాబు, దామరకొండ సంతోష్, ముప్పిడి సునీల్, గాదె సత్యనారాయణ, అర్నె సమ్మయ్య, పున్నం చంద్, తదితరులు పాల్గొన్నారు. అనంతరం అతిథులను, నూతనంగా ఇంచార్జీ బాధ్యతలు చేపట్టిన నాయకులను సంఘం నాయకులు ఘనంగా సత్కరించారు

# అచ్చంపేట ప్రాథమిక పాఠశాల నిర్మాణం పూర్తి కై ప్రత్యేక చొరవ



కామారెడ్డి ,లోకల్ గైడ్ : జిల్లాలోని నిజాంసాగర్ మండలం అచ్చంపేట ప్రాథమిక పాఠశాలలో మన ఊరు మన బడి పథకంలో భాగంగా మంజూరైన అదనపు తరగతుల యొక్క నిర్మాణం స్లాబ్ వరకు పూర్తి అయి అసంపూర్తిగా ఉండడంతో, 105 మంది విద్యార్థులు ఆరు బయట కూర్చొని ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని జిల్లా కలెక్టర్ దృష్టి కి రావడం జరిగింది.దీంతో జిల్లా కలెక్టర్ స్పందించి విద్యార్థుల అవసరం దృష్ట్యా కనీసం 2 తరగతులు పూర్తి చేయడానికి రూ. 4,00,000/- మంజూరు చేశారు . అలాగే రెండు తరగతి గదులను విద్యార్థులకు సౌకర్యవంతంగా ఉండేలా నాణ్యతతో వేగంగా నిర్మించి విద్యార్థులకు అందుబాటులోకి తీసుకువచ్చే చర్యలు తీసుకోవాలని జిల్లా విద్యాధికారి రాజు ను ఆదేశించారు.

# పి ఎచ్ సి ని తనిఖీ చేసిన ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి



లోకల్ గైడ్ న్యూస్ ఆగస్టు 20 (కల్వకుర్తి)తలకొండపల్లి మండలం గట్టిప్పలపల్లి గ్రామంలో ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పి ఎచ్ సి లో సిబ్బంది నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని స్థానికుల సమాచారంతో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు డోకూరి ప్రభాకర్ రెడ్డి తో కలిసి ఆకస్మిక తనికీ నిర్వహించిన ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి ఈ సందర్భంగా ఆసుపత్రి సిబ్బందిని విచారించి, అటెండెన్స్ రిజిస్టర్ పరిశీలించి జిల్లా అధికారి డి ఎం ఎచ్ ఓ వెంకటేశ్వర్ రావుతో మాట్లాడి వెంటనే విధులకు హాజరుకాని వారికి తక్షణమే మెమోలు జారీ చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# షాద్ నగర్ పట్టణ అభివృద్ధి తన ధ్యేయం ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

### షాద్ నగర్ మున్సిపాలిటీలోని 2వ వార్డులో ఎమ్మెల్యే పర్యటనలి

### వివిధ సమస్యలను గుర్తించిన ఎమ్మెల్యే

### డ్రైనేజీ, రోడ్లు, విద్యుత్ సమస్యల గుర్తింపు

### వర్షాన్ని లెక్కచేయకుండా వార్డులో ఎమ్మెల్యే పర్యటన





( లోకల్ గైడ్ షాద్ నగర్ )షాద్ నగర్ పట్టణ అభివృద్ధి విషయంలో ఎమ్మెల్యే వీళ్ళపల్లి శంకర్ "తగ్గేదేలే" అంటున్నారు.. సమస్యలు పరిష్కారం కానంతవరకు వాటిని "ఒగ్గేదేలే" అంటూ ముందుకు దూసుకెళ్తున్నారు. మంగళవారం షాద్ నగర్ పట్టణంలోని రెండవ వార్డులో స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మున్సిపల్ కమిషనర్ సునీత రెడ్డి తదితర అధికారులతో కలిసి బస్తీ బాట పట్టారు. ఓవైపు కుండపోతగా వర్షం కురుస్తున్నా తగ్గేదేలే అంటూ సమస్యలను తెలుసుకున్నారు. రెండో వార్డులో పలు కాలనీలలో పర్యటించిన ఎమ్మెల్యే నిండు వర్షంలో ఎంతో ఓపికగా ప్రజల నుండి సమస్యలను విన్నారు. ఇంటింటికి వెళ్లి కాలనీలలో పేరుకుపోయిన సమస్యలు మౌలిక సదుపాయాల విషయంలో ప్రజలను నేరుగా అడిగి తెలుసుకున్నారు. డ్రైనేజీ, అంతర్గత రహదారులు, విద్యుత్ స్తంభాల సమస్యలను ప్రజలు ఎక్కువగా ఎమ్మెల్యే ముందు ఎకరవు పెట్టారు. సమస్యలను సావధానంగా విన్న ఎమ్మెల్యే శంకర్ ప్రజల సంధించిన ప్రశ్నలకు సమాధానంగా చేసి చూపిస్తానని హామీ ఇచ్చారు.

### మౌలిక వసతులను కల్పిస్తా..

రెండో వార్డులో పర్యటించి ప్రజల నుండి వినదులు స్వీకరించిన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అనంతరం మీడియాతో మాట్లాడుతూ.. పట్టణ అభివృద్ధి తన ధ్యేయమని తెలిపారు. మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యం ఇస్తున్నామని ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తుందని పేర్కొన్నారు. పనుల్లో జాప్యం లేకుండా త్వరగా పూర్తిచేసి ప్రజల సమస్యలను పరిష్కరిస్తానని భరోసా ఇచ్చారు. కాలనీలలో అనుసంధానమైన అంతర్గత రహదారులు మెరుగైన రవాణా సౌకర్యం వాతావరణం కల్పించడానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. అన్నివేళలా ప్రజలకు తను అందుబాటులో ఉంటానని అదేవిధంగా తమ పార్టీ శ్రేణులు కూడా ప్రజలకు అందుబాటులో ఉంటారని సూచించారు. ప్రజా సమస్యలు తదితర అంశాలపై స్థానిక మున్సిపల్ కమిషనర్ సునీతారెడ్డి తో నివేదించి వాటికి పరిష్కారం మార్గాలు వెంటనే కనుగొనాలని అక్కడే ఆదేశించారు.

### ఈ వర్షం సాక్షిగా..

మంగళవారం ఉదయం కురుస్తున్న కొండపూత వర్షాన్నీ లెక్కచేయకుండా ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ రెండో వార్డులో పర్యటించడం పట్ల ప్రజలు సంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ఏ ఎమ్మెల్యే ఇలా కుండపోత వర్షంలో సమస్యలను ప్రజల నుండి అడిగి తెలుసుకున్న పాపాన పోలేదని పలువురు ప్రజలు పేర్కొన్నారు. ఇంత వానలో కూడా తమ కాలనీలకు వచ్చి ఇండ్ల వద్దకు చేరుకుని అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులు సమీక్షించడం అదేవిధంగా రోడ్ల సమస్యను అడగడం పట్ల స్థానికులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. ఒక సాదాసీదాగా సామాన్య వ్యక్తిగా వీర్లపల్లి శంకర్ వార్డులో పర్యటించడం అది కూడా వర్షం పడుతున్న లెక్కచేయకుండా వార్డులో తిరగడం ఎంతో సంతోషమని అన్నారు. ప్రజా సమస్యలపై మొక్కవోని దీక్షతో ముందుకు సాగుతున్న ఎమ్మెల్యేకు తమ వంతు సహకారం అందిస్తామని కాలనీ ప్రజలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ సునీత, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బాబార్ అలీ ఖాన్, పట్టణ అధ్యక్షుడు కుంకల్ల చెన్నయ్య మాజీ కౌన్సిలర్లు రాజేందర్ రెడ్డి శ్రీనివాస్ నేతలు చెంది తిరుపతిరెడ్డి శ్రీకాంత్ రెడ్డి, బచ్చలి నరేష్, అందే మోహన్ ముదిరాజ్, బచ్చలి రమేష్, ఖదీర్, రమేష్ గౌడ్, మాధవలు యాదవ్,శ్రీను నాయక్, మురళీ మోహన్ మసూద్ ఖాన్ రవితేజ,శంకర్, శంకర్,భగవాన్ దాస్, మంగ అశోక్, మంగ మధు, తిరుపతి గౌడ్,ముబారక్ అలీ ఖాన్, యాదగిరి, మహబూబ్, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు..

# జిల్లా కలెక్టర్ విస్తృత పర్యటన



కామారెడ్డి ,లోకల్ గైడ్ : గత నాలుగైదు రోజులుగా కురుస్తున్న వర్షాలకు జిల్లాలో జలాశయాలు నిండగా , దెబ్బతిన్న రోడ్డు మార్గాలు తదితర వాటిని పరిశీలన నిమిత్తం కామారెడ్డి జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ జిల్లాలో విస్తృతంగా పర్యటిస్తున్నారు .కేజ్ వేలూ , బ్రిడ్జిల వద్ద నిఘా లో లెవెల్ కాజ్ వేలు, బ్రిడ్జిల వద్ద నిఘా ఉంచి ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆశీష్ సాంగ్వాన్ అధికారులను ఆదేశించారు. మంగళవారం జిల్లా కలెక్టర్ నిజాంసాగర్ మండల కేంద్రం నుండి అచ్చంపేట వెళ్లే దారిలో గల లో లెవెల్ కాజ్ వే ను బాన్సువాడ సబ్ కలెక్టర్ కిరణ్మయి



తో కలిసి పరిశీలించారు. వర్షం నీరు బ్రిడ్జి పై నుండి ప్రమాదకరంగా ప్రవహిస్తుండడంతో స్థానిక అధికారులు ఏర్పాటుచేసిన భారీకేడ్లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఎలాంటి ప్రమాదం జరగకుండా ముందస్తు చర్యగా బారికెడ్లను ఏర్పాటు చేసి ప్రజల రాకపోకలను ఆపివేసి అప్రమత్తం చేసిన అధికారులను అభినందించారు . వర్షాలు తగ్గి వరద ఉధృతి తగ్గే వరకు ఇదేవిధంగా అప్రమత్తంగా ఉండి 24 గంటలు నిఘా ఉంచి ఎట్టి పరిస్థితుల్లో కూడా ఎవరిని బ్రిడ్జి దాటనివ్వరాదని సూచించారు. ఇదేవిధంగా మండలంలో ఎక్కడైనా ఇలా బ్రిడ్జిపై నుంచి వాటర్ వెళితే వెంటనే స్పందించి చర్యలు చేపట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ బిక్షపతి, ఎంపీడీవో గంగాధర్, మండల ప్రత్యేక అధికారి ప్రమీల, ఎస్సై శివకుమార్ తదితరులు ఉన్నారు.ఎకో టూరిజం ప్రాజెక్టు స్థల పరిశీలన నిజాంసాగర్ గోల్ బంగ్లా ప్రాంతంలో పర్యటించి టూరిజం కార్పొరేషన్ ద్వారా నిజాంసాగర్ ప్రాజెక్టు పరిసరాల్లో ఏర్పాటు చేయనున్న ఎకో టూరిజం ప్రాజెక్టుకు కేటాయించిన స్థలాన్ని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ బాన్సువాడ సబ్ కలెక్టర్ కిరణ్మయితో కలిసి మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ త్వరలో రాష్ట్ర మంత్రులతో ఈ ఎకో టూరిజం ప్రాజెక్టు నిర్మాణానికి శంకుస్థాపన చేయడం జరుగుతుందని తెలిపారు . కాబట్టి ఈ ప్రాంతంలోగల భూమిని చదును చేయాలని టూరిజం కార్పొరేషన్ డిఈ విద్యాసాగర్ ను ఆదేశించారు.ప్రాజెక్టు వరద ప్రవాహ పరిశీలనగత కొద్దిరోజులుగా కురుస్తున్న భారీ వర్షాల వలన నిండిన నిజాం సాగర్ ప్రాజెక్టును బాన్స్ వాడ సబ్ కలెక్టర్ కిరణ్మయి , ఇరిగేషన్ చీఫ్ ఇంజనీర్ శ్రీనివాస్ తో కలిసి జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ మంగళవారం పరిశీలించారు. ప్రాజెక్టులోకి 83 వేల క్యూసెక్కుల వరద నీరు రాగా 85 వేల క్యూసెక్కుల వరద నీటిని మంజీరా నదిలోకి 15 వరద గేట్ల ద్వారా వదులుతున్న నీటిని పరిశీలించారు. అలాగే 36 సంవత్సరాల తర్వాత ట్రయల్ రన్ గా నీరు వదిలిన 20 గేట్లను పరిశీలించి ఆయా గేట్లకు అవసరమైతే మరమ్మత్తులు చేయించాలని ఇరిగేషన్ అధికారులకు సూచించారు. ప్రాజెక్టులో పూర్తిస్థాయిలో నీరు ఉన్నది కాబట్టి సందర్శకులు అధిక సంఖ్యలో వచ్చి ప్రమాదాలకు గురయ్యే అవకాశం ఉన్నందున పోలీస్, రెవెన్యూ మరియు ఇరిగేషన్ అధికారులు అప్రమత్తంగా ఉండి తగు చర్యలు తీసుకోవాలని సూచించారు . వరద నీటి నిర్వహణకు పగడ్బందీగా చర్యలు తీసుకోవాలని ఇరిగేషన్ అధికారులను ఆదేశించారు.ఐకేపీ పెట్రోల్ బంక్ స్థలం పరిశీలన నరసింగరావు పల్లె గ్రామ సమీపంలో ఐకెపి మహిళా సంఘాలకు పెట్రోల్ బంక్ నిర్మించేందుకు స్థలాన్ని బాన్సువాడ సబ్ కలెక్టర్ కిరణ్ మై తో కలిసి పరిశీలించారు . అట్టి స్థలానికి సంబంధించిన పూర్తి వివరాలు అందించాలని తాసిల్దార్ బిక్షపతిని జిల్లా కలెక్టర్ ఆశీష్ సాంగ్వాన్ ఆదేశించారు

# రైతులకు యూరియా సరఫరా పగడ్బందీగా నిర్వహించాలి

## జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్

కామారెడ్డి ,లోకల్ గైడ్ : రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా యూరియా సరఫరా పగడ్బంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ ఆదేశించారు . ఈ మేరకు మంగళవారం నిజాంసాగర్ మండలంలో గల ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం, అచ్చంపేట్ పరిధిలో గల నర్సింగరావు పల్లి ఎరువుల గోదామును వ్యవసాయ అధికారులతో కలిసి కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. గోదాములో యూరియా స్టాక్ ను పరిశీలించారు.





71 యూరియా బస్తాలు గోడౌన్లో నిల్వ ఉన్నాయి. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రైతులకు యూరియా సరఫరా లో ఎలాంటి ఇబ్బంది కలగకుండా పకడ్బందీగా నిర్వహించాలని వ్యవసాయ అధికారులను ఆదేశించారు. అలాగే ప్రైవేటు, ప్రాథమిక వ్యవసాయ సంఘాల ద్వారా యూరియా సరఫరా సక్రమంగా ఇచ్చేటట్టు చూడాలని, మన జిల్లాకు ప్రభుత్వం సరఫరా చేసిన చేసిన యూరియా మన జిల్లా రైతులకు మాత్రమే అందేటట్టు చూడాలని దానిలో భాగంగా జిల్లా చెక్పోస్టులలో గట్టి భద్రత ఏర్పాటు చేయాలని అన్నారు.రైతులకు తక్కువ ఖర్చుతో ఎక్కువ లాభాలు పొందే యూరియాకు ప్రత్యామ్నాయంగా నానో యూరియా ను రైతులు ఉపయోగించేలా రైతులను చైతన్యవంతం చేయాలని అన్నారు. నానో యూరియా రేటు తక్కువ ఉండటంతో పాటు 45 కిలోల యూరియా బస్తాకు సమానంగా 500 మిల్లీలీటర్ల నానో యూరియా సరిపోతుందని నానో యూరియా రవాణాకు అదనంగా రవాణా ఖర్చులు కూడా ఉండవు, డ్రోన్ ద్వారా సులభంగా పిచికారి చేయవచ్చు కాబట్టి యూరియా బస్తాలకు బదులు నానో యూరియా ప్రమోట్ చేయాలని సూచించారు. ప్రాథమిక వ్యవసాయ సంఘం వారు వారి యొక్క సొసైటీల ముందు ఎక్కువ జనం ఉండకుండా ఒక ఊరికి ఏ రోజు ఇస్తారో ముందుగానే ప్రకటన చేస్తూ యూరియా మేనేజ్మెంట్ చేయాలని సూచించారు. రైతు యొక్క పాస్ పుస్తకం చూసి ఎవరికి ఎంత యూరియా కావాలో అంత తగు మోతాదులోనే ఇవ్వాలని సూచించారు. ప్రైవేట్ షాపుల వద్ద అధికారులు ఉండి యూరియా డిస్ట్రిబ్యూషన్ పర్యవేక్షించాలని అన్నారు. ఎక్కడా సబ్సిడీ యూరియా పక్కదోవ పట్టకుండా అనగా ఇండస్ట్రీస్ కు, గాని ప్లైవుడ్ ఇండస్ట్రీస్ గాని పెయింట్ ఇండస్ట్రీస్ గాని వెళ్లకుండా అధికారులు పరిశ్రమలను సర్ప్రైజ్ విజిట్స్ చేయమని సూచించారు. జిల్లా కలెక్టర్ వెంట బాన్సువాడ సబ్ కలెక్టర్ కిరణ్మయి , జిల్లా వ్యవసాయ అధికారి మోహన్ రెడ్డి , మండల వ్యవసాయ అధికారి, తహసిల్దార్, సహకార సంఘం అధ్యక్షుడు, కార్యదర్శి తదితరులు ఉన్నారు.

## ఆగస్టు 24 న శేరిలింగంపల్లి నియోజకవర్గంలో

### -బీఆర్ఎస్ ఆత్మీయ సమ్మేళనం

శేరిలింగంపల్లి, (లోకల్ గైడ్ ప్రతినిధి): శేరిలింగంపల్లి నియోజకవర్గంలో బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తల ఆత్మీయ సమ్మేళనం ఆగస్టు 24వ తేదీ (ఆదివారం) ఉదయం 10.00 గంటలకు మియాపూర్ నరేన్ గార్డెన్స్‌లో జరగనుంది. ఈ సభకు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కె.టి. రామారావు ముఖ్య అతిథిగా హాజరవుతున్నారు.మియాపూర్ అల్విన్ కాలనీ చౌరస్తా దగ్గర ఉన్న అతిధి బ్యాంకెట్ హాల్‌లో జరిగిన ప్రాథమిక సమావేశంలో కార్పొరేటర్లు మాధవరం రోజా దేవి, రంగారావు, జూపల్లి సత్యనారాయణ, మాజీ కార్పొరేటర్లు సాయిబాబా, రంగారావు, తదితరులు పాల్గొననున్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ కార్యకర్తల త్యాగం, కృషి, అంకితభావమే పార్టీకి బలం. ఈ సమ్మేళనం ద్వారా పార్టీ భవిష్యత్తు దిశపై స్పష్టత ఏర్పడుతుంది. శేరిలింగంపల్లి నియోజకవర్గ బలోపేతానికి ఇది ఒక వేదిక కానుంది" అని పేర్కొన్నారు.నియోజకవర్గంలోని ప్రతి కార్యకర్త ఈ సభలో తప్పక పాల్గొని విజయవంతం చేయాలని నాయకులు పిలుపునిచ్చారు.

## ఏసీబీ వలలో తహసీల్దార్,తో పాటు సర్వేయర్



లోకల్ గైడ్ న్యూస్ ఆగస్టు 20 (కల్వకుర్తి) ఆమనగల్లు మండల తహసీల్దార్ లలిత, సర్వేయర్ కోట రవి ఏసీబీ వలలో చిక్కుకున్నారు. రైతు భూమి రిజిస్ట్రేషన్ పూర్తి చేసినందుకు, బాధితుడి అమ్మమ్మ పేరుపై ఉన్న భూమిని తన పేరుపై రిజిస్ట్రేషన్ చేయడానికి, కొన్ని కరెక్షన్స్ కొరకు తహసీల్దార్ లలిత, సర్వేయర్ కోట రవి ఫిర్యాదు దారుడి నుంచి రూ. 50 వేలు లంచం డిమాండ్ చేసినట్లు హైదరాబాద్ ఏసిపి శ్రీధర్ పేర్కొన్నారు. ఫిర్యాదుదారుడు నుండి గత నెల 29న తహసీల్దార్ లలిత రూ. 50 వేలు తీసుకున్నట్లు, మరో 50,000 డిమాండ్ చేయడం, అదే విధంగా సర్వేయర్ కోట రవి రూ 50,వేలు డిమాండ్ చేయడంతో ఫిర్యాదుదారుడు ఏసీబీ అధికారులను ఆశ్రయించాడు. ఏసీబీ అధికారులు, కందుకూరు ఆర్డీవో జగదీశ్వర్ రెడ్డి ఆమనగల్ తహసీల్దార్ కార్యాలయానికి చేరుకుని విచారణ చేపట్టారు. విచారణలో తహసీల్దార్, సర్వేయర్ లంచం తీసుకున్నట్లు రుజువు కావడంతో అరెస్టు చేసి రిమాండ్ కు తరలించినట్లు అధికారులు తెలిపారు.

## తెలంగాణ బోనాల పండగకి 600 సంవత్సరాల చరిత్ర

### మాజీ సర్పంచ్ గూడూరు లక్ష్మీనరసింహారెడ్డి



లోకల్ గైడ్ న్యూస్ ఆగస్టు 20 (కల్వకుర్తి) కడ్తాల్ గ్రామపంచాయతీ పరిధిలో నాలుగు రోజులపాటు జరిగే బోనాల ఉత్సవాలు అత్యంత అంగరంగ వైభవంగా జరుగుతున్నాయని కడ్తాల్ మాజీ సర్పంచ్ గూడూరు లక్ష్మీనరసింహారెడ్డి తెలిపారు. మంగళవారం శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి బోనాల సందర్భంగా ఉదయం ఆలయంలో ఆలయ ఉత్సవ కమిటీ సభ్యులు మరియు గ్రామ పెద్దలతో కలిసి అమ్మవారి అభిషేక కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేక పూజలునిర్వహించారు.గ్రామంలో వర్షాలు విరివిగా కురవాలని, పాడి పంటలతో గ్రామం కలకలలాడాలని, గ్రామ ప్రజలు సుఖ సంతోషాలతో ఆర్థికాభివృద్ధి చెందాలని,గ్రామ ప్రజలు పూర్తి ఆరోగ్యంతో ఉండాలని అమ్మవారికి మొక్కులు చెల్లించుకున్నట్లు తెలిపారు. ప్రతి ఒక్కరూ దైవభక్తితో బోనాల కార్యక్రమంలో పాల్గొనడం చాలా సంతోషంగా ఉందని తెలంగాణ సంస్కృతికి ప్రత్యేకమైన గుర్తింపు ఉందని మన సంస్కృతికి విశిష్ట ప్రతీక బోనాలని తెలియజేశారు. తెలంగాణ బోనాల పండగకి 600 సంవత్సరాల చరిత్ర ఉందని తెలిపారు. దేవాలయం దగ్గర మౌలిక సదుపాయాల ఏర్పాటుకు 5,000 రూాల ఆలయ కమిటీకి అందజేశారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి గురిగళ్ళ లక్ష్మయ్య, మంకీ శ్రీను, శ్రీరాములు,కంద నర్సింహ, జంగయ్య,మంకీ మహేష్,ముస్లి మహేష్, చంద్రయ్య,సిద్దిగారి వెంకటేష్,సిద్దిగారి సురేష్, ప్రశాంత్,రాము,నాగార్జున,కరుణాకర్,శ్రీశైలం,పుల్లయ్య మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా చర్ల మైసమ్మ తల్లి బోనాల పండుగ పాల్గొన్న షాద్నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్



( లోకల్ గైడ్ షాద్ నగర్ )రంగారెడ్డి జిల్లా కేశంపెట్ మండల కేంద్రంలోని చర్ల మైసమ్మ తల్లి దర్శించుకొని ప్రజలకు బోనాల పండుగ శుభాకాంక్షలు తెలియజేసిన షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... అమ్మవారి ఆశీస్సులతో నియోజకవర్గంలోని ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండాలని అన్నారు .అనంతరం పోతురాజులతో కలిసి నృత్యం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి విశాల శ్రావణ్ రెడ్డి మండల పార్టీ అధ్యక్షుడు గూడ విరేష్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు జగదీశ్వరప్ప మాజీ సర్పంచ్ శ్రీధర్ రెడ్డి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బాబార్ అలీ ఖాన్ నేతలు చెంది తిరుపతిరెడ్డి, శివశంకర్ గౌడ్ , ఇబ్రహీం,శ్రీకాంత్ రెడ్డి, కృష్ణారెడ్డి ,అందే మోహన్ ముదిరాజ్,గిరి యాదవ్, అనసూయ నర్సింలు, పర్వతాలు ,రూప్ల నాయక్,,శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.



## నీటి ప్రభావాన్ని పరిశీలిస్తున్న ఎస్పీ జానకి



మహబూబ్ నగర్ జిల్లా ఆగస్టు 19(లోకల్ గైడ్):దేవరకద్ర / భూత్పూర్ మండలంలోని ఇటీవల ఉంచిన భారీ వర్షాలకు పోతులమడుగు గోపన్నపల్లి గ్రామాల మధ్య వాగు ఉధృతంగా ప్రవహిస్తూ రాకపోకలకు అంతరాయం కలిగిస్తోంది. తెలుసుకున్న ఎస్పీ స్వయంగా ప్రాంతాన్ని సందర్శించి పరిశీలించారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ:వాగు నీరు అధికంగా ఉన్నందున ప్రజలు అత్యంత



జాగ్రత్తగా ఉండాలని,ప్రాణాలకు ముప్పు కలిగే పరిస్థితుల్లో వాగు దాటే ప్రయత్న చేయవద్దని,వర్షం తగ్గే వరకు అవసరం లేని ప్రయాణాలు మానుకోవాలని,చి న్నారులు, వృద్ధులు, మహిళలు వాగు దాటి వెళ్ళకుండా చూసుకోవాలని,స్థానిక పోలీసు సిబ్బంది నిరంతరం పరిస్థితిని పర్యవేక్షిస్తూ ప్రజల భద్రతను నిర్ధారించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో భూత్పూర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ రామకృష్ణ, మోత్కూర్ ఎస్సై చంద్రశేఖర్, ఇతర పోలీసు సిబ్బంది మరియు గ్రామస్తులు పాల్గొన్నారు

## ఆగస్టు 25 న శేరిలింగంపల్లికి పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ రాక



**-వికలాంగులకు 6వేలు, వితంతు వులకు 4వేలు, వృద్దులకు 4వేలు**

**-అందరికి ఫించన్లు పెంచాలని డిమాండ్**

శేరిలింగంపల్లి, (లోకల్ గైడ్ ప్రతినిధి): సెప్టెంబర్ 09 హైదరాబాద్ పేరెడ్ గ్రౌండ్ లో జరిగే వికలాంగులు, వృద్ధులు, వితంతువుల లక్షలాది మంది తో జరిగే మహాగర్జన భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలని పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ నియోజకవర్గాల వారీగా జరిగే సన్నాహక సదస్సులను విజయవంతం చేయాలని ఆగస్టు 25న శేరిలింగంపల్లి నియోజకవర్గంలో వికలాంగులు, వృద్ధులు, వితంతువులు సన్నాహక సదస్సును నిర్వహిస్తున్నామ ని అన్నారు. ఈ కార్యక్రమం లో పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ పాల్గొంటారని శేరిలింగంపల్లి ఇంచార్జి శ్యామ్లెట్ గణేష్ మాదిగ పిలుపు ఇచ్చారు. శేరిలింగంపల్లి నియోజకవర్గం లో ఉన్న పెన్షన్ దారులు, పెన్షన్ రాని వారు అందరూ కలిసి పెద్ద ఎత్తున తరలి రావాలి అని శేరిలింగంపల్లి ఎంఆర్ పి ఎస్ ఇంచార్జీ శ్యామ్లెట్ గణేష్ మాదిగ ఈ సందర్భంగా తెలిపారు.

## గత సంవత్సరం మాదిరిగా ఈ సంవత్సరం కూడా జిల్లాలో గణేష్ ఉత్సవాలు ప్రశాంత వాతావరణంలో నిర్వహించుకోవాలి.

### జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి.



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి లోకల్ గైడ్ : గత సంవత్సరం లాగే ఈ సంవత్సరం కూడా జిల్లాలో గణేష్ ఉత్సవాలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు అందరు సహకరించాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ లు కోరారు. మంగళవారం కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో నిర్వహించిన శాంతి కమిటీ సమావేశంలో ముందుగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఉత్సవాల నిమజ్జనం సందర్భంగా ఎలాంటి సంఘటనలు జరుగకుండా చూడాలని, విద్యుత్ ప్రమాదాలు జరగకుండా మండపాల నిర్వాహకులు ముందే విగ్రహాల కొలతలతో సహా పోలీస్ కు సమాచారం ఇవ్వాలని, ప్రతి శాఖ రోడ్ మ్యాప్ తయారు చేసుకోవాలని, పర్యావరణహిత మట్టి విగ్రహాలు వాడే విధంగా చూడాలని, ఉత్సవాల నిర్వహణ విషయమై ఆర్డీవోలు డిఎస్పీలతో స్థానికంగాసమావేశాలు నిర్వహించాలని, వినాయక విగ్రహాలను నిమర్జనం చేసే చెరువులలో పూడిక తీసి ముందే చెరువుల్లో నీరు ఉండేలా చూసుకోవాలని, పారిశుధ్యం, తాగునీరు తదితర విషయాలను మున్సిపల్ లో కమిషనర్లు, పంచాయతీ అధికారి చూడాలని, బ్లీచింగ్ పౌడర్ ఏర్పాటు, రహదారులకు చిన్నచిన్న గుంతలు పూడ్చడం వంటివాటిపై దృష్టి సారించాలని, శాంతియుత వాతావరణంలో వినాయక ఉత్సవాలు నిర్వహించేలా చూడాల్సిందిగా కోరారు. జిల్లా ఎస్పీ శరత్చంద్ర పవర్ మాట్లాడుతూ ప్రతి విగ్రహాన్ని పోలీసుల వద్ద రిజిస్ట్రేషన్ చేసుకోవాలని,మండపాల వద్ద రాత్రి సమయంలో ఒకరు తప్పనిసరిగా ఉండాల్సిన ఉండేలా చూడాలని, పోలీస్ తరపున గట్టి బందోబస్తుతో పాటు ,పెట్రోలింగ్ ఏర్పాటు చేస్తామని చెప్పారు. అంతకుముందు శాంతి కమిటీ సభ్యులు మధుసూదన్ రెడ్డి, చంద్రశేఖర్, ఏ ఏ ఖాన్, నేతిరఘుపతి, సలీం ,నాగం వర్షిత్ రెడ్డి, షౌరయ్య, లక్ష్మయ్య తదితరులు మాట్లాడుతూ వినాయక ఉత్సవాలను ప్రశాంతంగా, శాంతియుత వాతావరణంలో నిర్వహించరేందుకు తమ వంతు సహకారం అందిస్తామని, ఇందుకుగాను నిమజ్జనం చేసే చెరువుల వద్ద ఏర్పాట్లు చేయాలని, మున్సిపాలిటీ ద్వారా శానిటేషన్ కార్యక్రమాలు, చెరువుల వద్ద విగ్రహాలు నిమజ్జనం చేసేందుకు క్రేన్లు, జనరేటర్, రోడ్ లపై గుంతలు పూడ్చాలని , విద్యుత్ ప్రమాదాలు జరగకుండా చర్యలు తీసుకోవాలని కోరారు. జిల్లా గ్రంథాలయ సంస్థ అధ్యక్షులు ఆఫీజ్ ఖాన్ మాట్లాడారు. మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ అమిత్, ఏసిపి మౌనిక, ఆర్డీవో లు అశోక్ రెడ్డి, రమణారెడ్డి, శ్రీదేవి, ట్రాన్స్పోర్ట్ డిప్యూటీ కమిషనర్, మున్సిపల్ కమిషనర్ ,ఇతర అధికారులు ,శాంతి కమిటీ సభ్యులు, తదితరులు ఈ సమావేశానికి హాజరయ్యారు.

## గండిపేట విద్యాధికారిగా కె. సునీల్ కుమార్



లోకల్ గైడ్, గండిపేట : గండిపేట మండలం విద్యాశాఖ అధికారిగా నార్సింగి మున్సిపాలిటీ నాగులపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కె సునిల్ కుమార్ గా ప్రభుత్వం నియమించింది, గతంలో ఎం ఈఓగా పనిచేసిన విజయ్ కుమార్ ఇటీవల పదవి విరమణ చేసిన విషయం తెలిసిందే. సోమవారం అయన స్థానం లో కె సునిల్ కుమార్ కిస్మాత్పూర్ లోని కార్యాలయం లో బాధ్యతలు తీసుకున్నారు.

## ఆశా వర్కర్ల పారితోషకాలను వెంటనే చెల్లించాలి...

### ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలి

### ఆశ వర్కర్ల యూనియన్ రాష్ట్ర ప్రభుత్వానికి డిమాండ్.

### సీఐటీయూ సభ్యులు చాపల రమేష్



లోకల్ గైడ్, గండిపేట్: ప్రతినిత్యం ప్రజా సేవలో ఉంటూ ఆరోగ్య సేవలు చేస్తున్న ఆశా వర్కర్లకు పారితోషకాలను వెంటనే చెల్లించాలని సిఐటియు సభ్యులు రమేష్, ఆశా వర్కర్లు ఆశా వర్కర్ అండ్ ఎంప్లాయ్ కార్మికుల మెడికల్ అధికారికి ఓ వినతి పత్రాన్ని మంగళవారం అందించారు. ఈ సందర్భంగా సిఐటియు చాపల రమేష్ మాట్లాడుతూ... ఆశా వర్కర్లకు జులై నెల పారితోషకాలను వెంటనే చెల్లించాలని ఆగస్టు నెలలో పారితోషకాలు ఆలస్యం చేయకుండా గతంలో చెల్లించినట్లు సకాలంలో చెల్లించాలని అన్నారు. ఫిక్స్ వేతనం రూ. 18000 /- లు, 2023 సెప్టెంబర్ అక్టోబర్ నెలలో రాష్ట్రవ్యాప్తంగా 15 రోజులపాటు ఆశ వర్కర్లు నిరవధిక సమ్మె చేశారని గుర్తు చేశారు. ఈ సందర్భంగా ఆనాటి ఉన్నతాధికారులు ఆశ యూనియన్( సిఐటియు) రాష్ట్ర కమిటీతో చర్చలలో ఇచ్చిన కొన్ని నిర్దిష్టమైన హామీలను ఇప్పటికీ అనేకసార్లు రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకువచ్చామని తెలిపారు. గత ప్రభుత్వం ఆశ వర్కర్లకు ఇచ్చిన హామీలతో పాటు అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం తన మేనిఫెస్టోలో ఆశా వర్కర్లకు వేతనాలు పెంచుతామని, ఉద్యోగ భద్రత కల్పిస్తామని ఇచ్చిన హామీలను కూడా అమలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వానికి అనేకసార్లు విజ్ఞప్తి చేశామని పేర్కొన్నారు. సమస్యల పరిష్కారం కోసం కోఠి వద్ద జరిగిన ధర్నాల సందర్భంగా రాష్ట్ర ఉన్నత అధికారులు రూ. 50 లక్షల ఇన్సూరెన్స్ ఇస్తామని, మట్టి ఖర్చులు 50 వేల రూపాయలు ఇస్తామని, రిటైర్మెంట్ బెనిఫిట్ లు, సెలవులను ఇస్తామని, టార్గెట్ రద్దు చేస్తామని, ప్రమోషన్స్ కల్పిస్తామని నిర్దిష్టమైన హామీలు ఇచ్చారు. వెంటనే ఇచ్చిన వాగ్దానాలను అమలు చేయాలని, పెండింగ్లో ఉన్న వేతనాలు చెల్లించాలని లేని పక్షంలో ఆందోళన పోరాటాలకు సిద్ధం అవుతామని వారు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఆశ వర్కర్స్ అండ్ ఎంప్లాయ్ యూనియన్ గండిపేట మండల నాయకురాలు శంకరమ్మ, లత, శ్రీదేవి, కవిత, పద్మ, సులోచన, మమత, అలాగే వీరితోపాటు మంచిరేవుల ఎక్స్ రోడ్ గచ్చిబౌలి రూట్ ఆటో డ్రైవర్స్ యూనియన్ కార్యదర్శి గునుగుర్తి పద్మారావు, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## వినాయక మండపాలలో జాగ్రత్తలు పాటించాలి

**- కరెంట్ తీగల్లో తగిలి ప్రమాదం ఉందని పోలీసులు సూచిస్తున్నారు**

**- వినాయక విగ్రహాలు ఏర్పాటుకు అనుమతి తప్పనిసరి**

**- విగ్రహాల ఏర్పాటు కు ఆన్లైన్ ద్వారా సమాచారం అందించాలి**

**- నిబంధనలకు లోబడి నడుచుకోవాలి డిజె కు పర్మిషన్ లేదు**

**మోమిన్ పెట్ సర్కిల్ ఇన్స్పెక్టర్ బి.వెంకట్**



వికారాబాద్ జిల్లా, లోకల్ గైడ్: ఈ నెల 27న బుధవారం వినాయక చవితి పండుగ సందర్భంగా వికారాబాద్ జిల్లా మోమిన్పేట్, నవాబ్ పేట్ మండల పరిధిలో ఉన్న గణేష్ మండపాలలో వినాయక విగ్రహాలు ఏర్పాటు చేసుకుని ఉత్సవాలు జరుపుకోవాలనుకునేవారు తప్పనిసరిగా పోలీస్ శాఖ నుండి అనుమతి పొందాలని, ఆన్లైన్ ద్వారా విగ్రహాల ఏర్పాటు కు సంబంధించిన పూర్తి సమాచారం ఆన్లైన్ ద్వారా అందించాలని దరఖాస్తు



దారుని వివరాలు, విగ్రహం ఏర్పాటు చేస్తున్న మండపం ఎత్తు, కమిటీ సభ్యులు పేర్లు వారి ఫోన్ నెంబర్లు, విగ్రహం ప్రతిష్టించే రోజు,నిమజ్జనం చేసే తేదీ సమయం, ప్రదేశం, ఆ ప్రదేశానికి ఏ వాహనంలో చేరుకుంటారు, అదేవిధంగా మండప నిర్వహకులు, గణపతి కమిటీ సభ్యులు, వాలంటీర్ల వివరాలు, ఫోన్ నెంబర్లు చిరునామా పూర్తిగా నమోదు చేయాలని సూచించారు.వికారాబాద్ జిల్లాలోని మోమిన్ పేట, నవాబ్ పేట్ మండల పరిధిలోని ఉన్న గ్రామాలలో నిర్వహించే గణపతి మండప నిర్వహకులు ఈ వెబ్సైట్ నందు వివరాలను పొందుపరచాలని సూచించారు.పర్యావరణ పరిరక్షణకు ఉత్సవ కమిటీ సభ్యులు మట్టి వినాయక ప్రతిష్టాపనకు ప్రాధాన్యత కేటాయించాలని తెలిపారు. ఎలాంటి అత్యవసర సమయంలోనైనా వికారాబాద్ జిల్లా పోలీస్ యంత్రాంగం 24 గంటలు అందుబాటులో అప్రమత్తంగా ఉంటుందని వెంటనే డయల్ 100 కు సంప్రదించాలని తెలియజేశారు. మండపాలలో వినాయక విగ్రహాలు ఏర్పాటు చేసుకొని ఉత్సవాలు నిర్వహించే వారు తప్పని సరిగా పోలీస్ శాఖ నిబంధనలకు లోబడి నడుచుకోవాలని మోమిన్ పెట్ సర్కిల్ ఇన్స్పెక్టర్ బి. వెంకటేశం తెలిపారు.

## తెలంగాణ సాంస్కృతి వైభవంలో బోనం ఓ ప్రత్యేకం బీఆర్ఎస్ సీనియర్ నాయకులు రవీందర్ యాదవ్

**కేశంపేట మండల కేంద్రంలో ఘనంగా చౌడమ్మ అమ్మవారి బోనాల ఉత్సవాలు**

**ప్రత్యేక పూజలు చేసి మొక్కులు తీర్చుకున్న వై. రవీందర్ యాదవ్, బీఆర్ఎస్ శ్రేణులు**



( లోకల్ గైడ్ షాద్ నగర్ )తెలంగాణ సంస్కృతి వైభవంలో బోనాల పండుగకు ప్రత్యేక స్థానం ఉందని, బోనం రూపంలో అమ్మవారిని కొలవడం మన సంస్కృతి, సంప్రదాయమని బీఆర్ఎస్ సీనియర్ నాయకులు వై. రవీందర్ యాదవ్ అన్నారు. మంగళవారం కేశంపేట మండల కేంద్రంలో నిర్వహించిన చౌడమ్మ అమ్మవారి బోనాల ఉత్సవాల కార్యక్రమంలో పాల్గొన్న అనంతరం మాట్లాడారు. ఆషాడం, శ్రావణ మాసాలలో గ్రామ దేవతలను పూజించడం, బోనం రూపేన అమ్మవారికి నైవేద్యాన్ని సమర్పించడం మన ప్రాంత ప్రజల సంస్కృతికి నిదర్శనమని, గ్రామదేవతలకు బోనాన్ని సమర్పించి, మొక్కులు తీర్చుకుంటే సకల శుభాలు కలుగుతాయని, పాడి పంటలు పుష్కలంగా పండుతాయని అన్నారు. అంటూ వ్యాధులు సైతం రాకుండా అమ్మవారు కాపాడుతారనే నమ్మకం మన ప్రాంత ప్రజల్లో ఉంటుందని, ప్రతి యేటా అన్ని గ్రామాలలో అంగరంగ వైభవంగా, భక్తి భావనతో బోనాల ఉత్సవాల నిర్వహించుకోవడం సంతోషకరమని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీ వైస్ చైర్మన్ ఈట గణేష్, పీఎసీఎస్ చైర్మన్ జగదీష్, స్థానిక మాజీ సర్పంచ్ వెంకట్ రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు పర్వత్ రెడ్డి, మల్లేష్ యాదవ్, జమాల్, గోపాల్, మురళీ, శేఖర్, ప్రవీణ్ రెడ్డి, నరేష్ , రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## జగద్గిరిగుట్ట పోలీసు పరిధిలో గొలుసు దొంగ అరెస్ట్

### -డిసిపి కె.సురేష్ కుమార్





శేరిలింగంపల్లి, (లోకల్ గైడ్ ప్రతినిధి): జగద్గిరిగుట్ట మధ్యాహ్నం 1.30 గంటల సమయంలో ఈస్ట్ సాయి నగర్, అల్విన్ కాలనీకి చెందిన అల్వాల్ మౌనిక (23) తన టైలరింగ్ షాప్ నుంచి ఇంటికి వస్తుండగా, వాసర హైస్కూల్ వద్ద రాజన్న సిరిసిల్ల జిల్లాకి చెందిన మామిడి సురేష్ ఆమె మెడలోని 3 తులాల బంగారు మంగళసూత్రం లాక్కెళ్లాడు.సమాచారం అందుకున్న వెంటనే కె.సురేష్ కుమార్ డిసిపి బాలానగర్ ఆదేశాల మేరకు ఏసీపీ పి.నరేష్ రెడ్డి పరిశీలించి, క్రైమ్ స్టాఫ్‌కు ప్రత్యేక సూచనలు ఇచ్చారు. గంటన్నరలోనే పోలీసులు నిందితుడిని పట్టుకొని, బంగారు మంగళసూత్రాన్ని స్వాధీనం చేసుకున్నారు. వెంటనే గొలుసు దొంగను పట్టుకున్నందుకు డీసీపీ కె.సురేష్ కుమార్ ఏసీపీ నరేష్ రెడ్డి, ఎస్ హెచ్ఓ కె.నరసింహ, డీఐ నరేందర్ రెడ్డి, క్రైమ్ స్టాఫ్ ను అభినందించారు.

## రాష్ట్ర బ్రాహ్మణ సేవా సంఘం ఎన్నికలు

### అధ్యక్షుడు మోత్కూరి రాము



హనుమకొండ జిల్లా ప్రతినిధి(లోకల్ గైడ్):రాష్ట్ర బ్రాహ్మణ సేవా సంఘ సమాఖ్య అధ్యక్షుడిగా వరంగల్ కి చెందిన మోత్కూరి రాము ఏకగ్రీవంగా నియామకం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రమాణ స్వీకారం చేర్మేన్ గా జగన్మోహన్ శర్మ, ప్రధానకార్యదర్శి గా వైద్య ప్రభాకర్ శర్మ,కోషాధికారి గా సముద్రాల విజయసారథి, మహిళా అధ్యక్షురాలిగా గాయత్రి కులకర్ణి,ప్రధాన కార్యధర్షి గా జయ తులసి, ఇతర కార్యవర్గ సభ్యులు ప్రమాణస్వీకారం చేసినారు.ఇట్టి కార్యక్రమం కి విశిష్ఠ అథిదులుగా మరుమాముల వెంకటరమణ శర్మ, పాలకుర్తి గౌతం శర్మ, ప్రత్యేక అథిధులు గా రాష్ట్ర అర్చక సంఘం జేయేసి చేర్మేన్ గంగు ఉపేందర్ శర్మ రాష్ట్రం లోని వివిధ జిల్లాల బ్రాహ్మణ సంఘ నేతలు పాల్గోన్నారు. ఈ కార్యక్రమానికి సభాధ్యక్షులుగా వరంగల్ జిల్లా అధ్యక్షులు ఉదయమర్రి కృష్ణమూర్తి శర్మ వ్యవహరించారు.బ్రాహ్మణుల శ్రేయస్సు గురించి సెవ చేస్తానని బ్రాహ్మణ హక్కుల గురించి అవసరమైన సమయంలో పోరాటం చేస్తానని రాష్ట్ర అధ్యక్షులు మోత్కూరి రాము తెలియజేసారు. కార్యక్రమంలో ఇతర జిల్లా బ్రాహ్మణ సంఘాల సభ్యులు పాల్గొన్నారు

# విగ్రహ తరలింపులో విషాదం. యువకుని అకాల మృతి



కామారెడ్డి ,లోకల్ గైడ్ : కామారెడ్డి జిల్లా కేంద్రం మీదుగా రహదారి పై వినాయక విగ్రహం తీసుకెళ్తుండగా మంగళవారం విషాదం చోటు చేసుకుంది. విగ్రహానికి కరెంట్? వైర్లు తగలడంతో విద్యుత్? షాక్?తో ఒకరు మృతి చెందారు. ఈ ఘటన పాల్వంచ మండలం ఆరేపల్లి గ్రామ శివారులో చోటుచేసుకుంది. వినాయక చవితి ఉత్సవాలకు యువత సిద్ధం అవుతున్నారు. మరికొన్ని రోజుల్లో పండుగ ఉండటంతో విగ్రహాలను తీసుకెళ్తున్నారు. మండపాలను సిద్ధం చేసి వినాయక ప్రతిమలను కూర్చోబెట్టడానికి ఏర్పాట్లు చేస్తున్నారు. అయితే భారీ వినాయక విగ్రహాలను తీసుకెళ్తున్న క్రమంలో పలువురు ప్రమాదాల బారిన పడుతున్నారు. సిరిసిల్లకు చెందిన 15 మంది యువకులు ఆర్మూర్ పట్టణ పరిధిలోని పెర్కిట్?లో వినాయక విగ్రహాన్ని కొనుగోలు చేశారు. అక్కడి నుంచి ట్రాక్టర్?లో తీసుకెళ్తుండగా కామారెడ్డి జిల్లా పాల్వంచ మండలం ఆరేపల్లి శివారులో గల కస్తూర్బా పాఠశాల సమీపంలో ట్రాక్టర్?లో ఉన్న ఇద్దరికి విద్యుత్ వైర్లు తగిలి కింద పడిపోయారు. వెంటనే వారిని కామారెడ్డి ఆసుపత్రికి తరలించగా సిరిసిల్ల గోపాల్ నగర్?కు చెందిన లక్ష్మీనారాయణ (19) మృతి చెందాడు. సుభాష్ నగర్?కు చెందిన సాయికి తీవ్ర గాయాలయ్యాయి. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

### భారీ వర్షాల మోమిన్ పెట్ మండల
# ప్రజలు అప్రమతంగా ఉండాలి.
### వికారాబాద్ జిల్లా ఎస్పీ శ్రీ నారాయణ రెడ్డి,



మోమిన్ పెట్/ వికారాబాద్ జిల్లా లోకల్ గైడ్ తెలంగాణ : మోమిన్ పెట్ మండల పరిధిలోని కస్లాబాద్ చెరువు (నందివాగు ప్రాజెక్టు) వద్ద ప్రస్తుత పరిస్థితిని సమీక్షించారు. ఇటీవల కురుస్తున్న భారీ వర్షాల కారణంగా చెరువులో నీటి మట్టం గణనీయంగా పెరిగింది. ఈ నేపథ్యంలో, ఎస్పీ స్వయంగా చెరువు కట్టను, ఉధృతంగా ప్రవహిస్తున్న నీటిని మరియు చుట్టుపక్కల ప్రాంతాలను పరిశీలించారు.ఈ సందర్శనలో, ఎస్పీ అక్కడి పరిస్థితులపై సంబంధిత అధికారులతో చర్చించారు. ప్రజల భద్రతకు అత్యధిక ప్రాధాన్యత ఇస్తూ, ఆయన కొన్ని కీలక సూచనలు జారీ చేశారు.అనవసర ప్రయాణాలు మానుకోండి: చెరువు పరిసర ప్రాంతాలకు అవసరం లేని పక్షంలో ప్రజలు వెళ్లకూడదు. అపరిచితులు, పర్యాటకులు ఈ ప్రాంతానికి దూరంగా ఉండాలని సూచించారు.పిల్లలు, వృద్ధుల భద్రత ముఖ్యం: చెరువులో నీటి మట్టం పెరిగినందున, తల్లిదండ్రులు తమ పిల్లలను, అలాగే వృద్ధులను చెరువు దగ్గరికి వెళ్లనివ్వకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలి. రాత్రి వేళల్లో కార్యకలాపాలు వద్దు: మత్స్యకారులు మరియు రైతులు రాత్రి వేళల్లో చెరువు దగ్గర కార్యకలాపాలు చేయకూడదని ఎస్పీ స్పష్టం చేశారు.ప్రమాదాల గురించి సమాచారం ఇవ్వండి: చెరువు వద్ద ఎటువంటి ప్రమాదకర పరిస్థితులను గమనించినా, వెంటనే డయల్ 100 లేదా సమీపంలోని పోలీసు స్టేషన్‌కు సమాచారం ఇవ్వాలి. తద్వారా తక్షణ సహాయక చర్యలు చేపట్టవచ్చని ఎస్పీ తెలిపారు. నిరంతర గస్తీ: ప్రజలకు తక్షణ సహాయం అందించడానికి, చెరువు వద్ద క్రమం తప్పకుండా పోలీసు గస్తీ బలగాలు అందుబాటులో ఉంచాలని ఎస్పీ పోలీసు అధికారులకు ఆదేశించారు.ఈ సమీక్షా కార్యక్రమంలో వికారాబాద్ సబ్ డివిజన్ డీఎస్పీ శ్రీ శ్రీనివాస్ రెడ్డి గారు, మరియు మోమిన్‌పేట్ సర్కిల్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ శ్రీ జి. వెంకట్ పాల్గొన్నారు.పోలీసు శాఖ ఎల్లప్పుడూ ప్రజల భద్రతకు కట్టుబడి ఉందని, విపత్కర పరిస్థితుల్లో అందరూ సహకరించాలని ఎస్పీ కె నారాయణ రెడ్డి అన్నారు.

# గొర్రెలను ఢీ కొట్టిన గుర్తు తెలియని వాహనం



మిడ్జిల్ ఆగస్టు 19:(లోకల్ గైడ్):మిడ్జిల్ మండల పరిధిలో ని బోయిన్ పల్లి గ్రామానికి చెందిన కేశ శ్రీనివాసులు కు చెందిన 150 గొర్రెలను వేరే చోటుకి తరలిస్తుండగ మంగళవారం జడ్చర్ల నుంచి కల్వకుర్తి వెళుతున్న గుర్తుతెలియని వాహనం నిర్లక్ష్యంగా ఓవర్ స్పీడ్ థో డీ కొట్టింధి.ఈ ప్రమాధం లో దాదాపు 10 గొర్రెలు మృత్తిచెంధాయి మరియు 20 గొర్రెలు వరకు గాయపడ్డాయి.శ్రీనివాసులు పిర్యాదు మెరకు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించినట్లు ఎస్ ఐ శివ నాగేశ్వర్నాయుడు తెలిపారు.

# ఆన్లైన్ బెట్టింగ్పై కేంద్రం కీలక నిర్ణయం



హనుమకొండ జిల్లా ప్రతినిధి(లోకల్ గైడ్):ఆన్లైన్ బెట్టింగ్ను అరికట్టడానికి కేంద్రం కీలక నిర్ణయం తీసుకుంటామని. ఆన్లైన్ బెట్టింగ్ను నేరంగా పరిగణించే 'ఆన్లైన్ గేమింగ్ బిల్లు'కు కేంద్ర మంత్రివర్గం ఆమోదం తెలిపింది. ప్రధాని మోదీ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఈ నిర్ణయం తీసుకున్నారు. ఈ బిల్లును బుధవారం లోక్‌సభలో ప్రవేశపెట్టే అవకాశం ఉందన్నారు.

# చెరువుల తూములు తీసేవారిపై పోలీసు కేసులు

### ఇళ్లు, ప్లాట్లు, పొలాల కోసం నీళ్లు వృధా చేస్తే చర్యలు
### అక్రమంగా తూములు తీస్తే తక్షణమే అధికారులు చర్యలు తీసుకోవాలి
### రైతులు కూడా ఈ విషయంగా అప్రమత్తంగా ఉండాలి
### అవసరమైతే అధికారులకు వెంటనే ఫిర్యాదు చేయాలి
### ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి స్పష్టీకరణ



జడ్చర్ల/మిడ్జిల్ ఆగష్టు 19:(లోకల్ గైడ్): చెరువుల్లో నిండుతున్న నీళ్ల కారణంగా తమ ఇళ్లు, పొలాలు, ప్లాట్లు మునిగిపోతున్నాయని ఎవరైనా చెరువుల తూములను అక్రమంగా తీసి నీళ్లు వృధాగా వెళ్లిపోయేలా చేస్తే సహించేది లేదని జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్ రెడ్డి స్పష్టం చేసారు. అక్రమంగా తూములు తీసేవారిపై కేసులు పెడతామని హెచ్చరించారు.జడ్చర్ల నియోజకవర్గం వ్యాప్తంగా కురుస్తున్న భారీ వర్షాల కారణంగా అన్ని చెరువులు నీటితో నిండుతున్న నేపథ్యంలో మంగళవారం మీడియాకు విడుదల చేసిన ఒక ప్రకటనలో చెరువుల ఎఫ్టీఎల్, బఫర్ జోన్లలో ఉన్న ఆక్రమణలను తొలగించడానికి చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ప్రస్తుతం కురుస్తున్న వర్షాలతో చిన్నా, పెద్దా చెరువులన్నీ నిండిపోతున్నాయని చెప్పారు. పూర్తిగా నిండిన చెరువులు అలుగులు పారుతున్న సమయంలో అధికారికంగా తూములు తీస్తారని అన్నారు. అయితే చెరువులు పూర్తిగా నిండి అలుగులు పారకముందే కొంతమంది వ్యక్తులు చెరువుల్లో చేరుతున్న నీళ్ల కారణంగా తమ ఇళ్లు, పొలాలు మునిగిపోతాయని, రియల్ ఎస్టేట్ వ్యాపారులు తాము అక్రమంగా వేసిన ప్లాట్లు ముంపునకు గురవుతాయని చెరువుల తూములను ఎవరి అనుమతి లేకుండా తీసేసి నీళ్లు వృధాగా వదిలేసిన సంఘటనలు గతంలో జరిగాయని అనిరుధ్ రెడ్డి తెలిపారు. ఇప్పుడు ఎవరైనా ఆ విధంగా తూములను తీస్తే వారిపై పోలీసు కేసులు పెడతామని హెచ్చరించారు. చెరువులు పూర్తిగా నిండి అలుగులు పారకముందే తూములు తీసి నీళ్లను వదిలితే వర్షాలు ఆగిపోయిన తర్వాత చెరువుల్లో నీళ్లు ఉండవని, ఈ కారణంగా రైతులు నష్టపోతారని వివరించారు. ఇరిగేషన్ శాఖ అధికారులు ఈ విషయంగా అప్రమత్తంగా ఉండాలని ఇలాంటి సంఘటనలు ఎక్కడ జరిగినా వాటిపై తక్షణం చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. అలాగే రైతులు కూడా ఇలాంటి సంఘటనలు ఎక్కడా జరగకుండా చూసుకోవాలని, అవసరమైతే అధికారులకు పోలీసులకు ఫిర్యాదు చేయాలని అనిరుధ్ రెడ్డి సూచించారు.

**యుద్ధప్రాతిపదికన చర్యలు:**

కాగా సోమవారం జడ్చర్ల ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జరిగిన అధికారుల సమీక్షా సమావేశంలో ఎమ్మెల్యే ఆదేశించిన విధంగానే నియోజకవర్గవ్యాప్తంగా ఉన్న ఇరిగేషన్, రెవెన్యూ, మున్సిపల్ తదితర శాఖల అధికారులు ప్రత్యేకంగా ఒక వాట్సాప్ గ్రూప్ ను క్రియేట్ చేసారు. నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న చెరువుల్లోకి చేరుతున్న నీళ్లు ఇతర వివరాలను ఈ గ్రూప్ ద్వారా ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డితో సహా ఇతర అధికారులందరికీ ఎప్పటికప్పుడు చేరవేస్తున్నారు. ఎక్కడైనా బలహీనమైన చెరువు కట్టలు తెగిపోయే ప్రమాదం ఏర్పడినప్పుడు వాటిపై తక్షణమే స్పందించి యుద్ధప్రాతిపదికన చర్యలు తీసుకోవడానికి ఈ గ్రూప్ ను క్రియేట్ చేయించినట్లు అనిరుధ్ రెడ్డి ఈ సందర్భంగా వెల్లడించారు.

### మహిళలపై జరుగుతున్న దాడులను అరికట్టడంలో
# కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విఫలం అవుతున్నాయి..
### ఐద్వా రాష్ట్ర కార్యదర్శి మల్లు లక్ష్మి.



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్) స్థానిక తిప్పర్తి నర్రా రాఘవరెడ్డి స్మారక భవనంలో ఐద్వా జిల్లా స్థాయి శిక్షణ తరగతులు నిర్వహించడం జరుగుతుంది. ఈ సందర్భంగా ఐద్వా రాష్ట్ర కార్యదర్శి మల్లు లక్ష్మి మాట్లాడుతూ ప్రతిరోజు ఎక్కడో ఒకచోట మహిళలపై లైంగిక దాడులు జరుగుతున్న కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పట్టించుకోవడంలో పూర్తిగా విఫలమైపోయాయి మహిళలను నేటి ఆధునిక సమాజంలో కూడా వంటింటికి పరిమితం చేయాలన్న ఆలోచనలో ఈ సమాజం ఉందని ముఖ్యంగా కేంద్రంలో బిజెపి ప్రభుత్వం వచ్చిన నాటి నుండి మహిళల పైన దాడులు అత్యాచారాలు హత్యలు రోజురోజుకి పెరిగిపోతున్నాయి మహిళలని మగవారి బానిసలుగా చూస్తున్నారే తప్ప ఈ సమాజం అభివృద్ధిలో భాగ్య స్వామిని చేయడం లేదు బిజెపి ప్రభుత్వం మత రాజకీయాలతోటి మహిళలని అంటరానివారు గా ఈ సమాజానికి దూరంగా నెట్టి వేయడం జరుగుతుంది కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం పరిపాలిస్తున్న రాష్ట్రాలలో ఎక్కువ శాతం మహిళలని వివస్త్రను చేసి ఊరేగింపులు చేస్తున్న ఘటనలు చూస్తున్నాం ప్రభుత్వాలు మహిళల పట్ల చిన్నచూపు చూడడంతో మహిళలు వెనుక పాటకు గురవుతున్నారు ఈ సమాజానికి పురుషుడు కంటే మహిళను ముఖ్యమని గుర్తించాలి తను ఏ రకమైనటువంటి వృత్తిలోనైనా రాణించడంలో ముందుంటుంది అలాంటి మహిళలను పాతకాలపు మతాచారాలను ముందుకు తీసుకొచ్చి మహిళలని చిన్నచూపు చూస్తున్న ఈ ప్రభుత్వానికి ఐద్వా మహిళా సంఘం సరియైన గుణపాఠం చెప్తుందని ఇకనైనా మహిళలకు రక్షణగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు బాధ్యత వహించాలని, ప్రజాప్రతినిధులు మహిళల పట్ల ప్రవర్తనలు మార్పు రాకపోతే రానున్న కాలంలో ఉద్యమాలకు సిద్ధమవుతామని వారన్నారు. ఐద్వా నల్గొండ జిల్లా కార్యదర్శి పాలడుగు ప్రభావతి మాట్లాడుతూ మండల కేంద్రంలో ఐద్వా శిక్షణా తరగతులు నిర్వహించడం జరుగుతున్నాయని ఈ శిక్షణ తరగతుల్లో మహిళల పట్ల జరుగుతున్నటువంటి దాడులను ఎలా ఎదుర్కోవాలి సంఘం బలోపేతం కోసం ఎలా ఉండాలి రానున్న కాలంలో మహిళ లను చైతన్యవంతం చేయడం కోసం నిర్వహించే ఈ క్లాసులు ఉపయోగపడతాయని ఇలాంటి క్లాసులు నిర్వహించడం ద్వారా మహిళలు మూఢత్వాన్ని మూఢనమ్మకాలని వీడి చైతన్యవంతులై వారి కుటుంబాలని అభివృద్ధి పథంలో నడిపించడం కోసం మహిళ ముందు భాగంలో ఉంటుందని వారన్నారు ఈ లికార్యక్రమంలో జిల్లా అధ్యక్షురాలు పోలే బోయిన వరలక్ష్మి జిల్లా సహాయ కార్యదర్శి కొండ అనురాధ జిట్టా సరోజ నిమ్మల పద్మ జిల్లా నాయకురాలు తుమ్మల పద్మ సిహెచ్ నాగమణి పాదూర్ గోవర్ధన ఎస్.కె సుల్తానా కారం పూడి ధనలక్ష్మి, దామెర లక్ష్మి ఐద్వా తిప్పర్తి మండల కార్యదర్శి జంజారాల ఉమా అధ్యక్షురాలు మాలే భార్గవి నాయకురాలు అరుణ ఊర్మిళ పోకల ఝాన్సీ మంగమ్మ తదితరులు పాల్గొన్నారు

### సీనియర్ ఫొటోగ్రాఫర్ నరేందర్ ను
# అభినందించిన డిప్యూటీ సీఎం



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి . (లోకల్ గైడ్).ఫొటోగ్రఫీ పోటీల్లో రాష్ట్రస్థాయిలో మొదటి బహుమతి అందుకున్న సీనియర్ ఫొటోగ్రాఫర్ ను ప్రత్యేకంగా అభినందించిన ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క. ప్రపంచ ఫొటోగ్రఫీ దినోత్సవం సందర్భంగా రాష్ట్ర సమాచార ప్రసారశాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన పోటీలో మొదటి బహుమతి అందుకున్న నరేందర్ ను ప్రజాభవన్ లో అభినందించారు. ఈ సందర్భంగా శాలువా కప్పి ఫొటోగ్రఫీలో మరింత ఉన్నత స్థానాలకు చేరుకోవాలని ఆకాంక్షించారు

# ఎల్లారెడ్డి రైతులకు ఎమ్మెల్యే మదన్ మోహన్ భరోసా

ఎల్లారెడ్డి నియోజకవర్గంలో కొనసాగుతున్న భారీ వర్షాల నేపథ్యంలో పంటలు నీట మునిగి రైతులు ఎదుర్కొంటున్న సమస్యలపై ఎమ్మెల్యే మదన్ మోహన్ గారు ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్యంగా నాగిరెడ్డిపేట మండలంలోని పోచారం ప్రాజెక్ట్ పరిధిలో వరద నీరు అధికంగా వచ్చి పంట భూములకు నష్టం కలిగించిన ఘటనపై వెంటనే స్పందించిన ఎమ్మెల్యే గారు, తగిన చర్యలు తీసుకున్నారు.రైతుల ఇబ్బందులను తీర్చేందుకు, నిన్నటి రోజు నుండి ఎమ్మెల్యే గారు ఈ విషయం పై పర్యవేక్షిస్తున్నారు. నిజాం సాగర్ ప్రాజెక్ట్ వద్ద గేట్లు ఎత్తి నీటిని దిగువకు విడుదల చేయాలని ప్రాజెక్ట్ %ఐజు% శ్రవణ్ కుమార్, జుక్కల్ ఎమ్మెల్యే లక్ష్మి కాంతారావు, జిల్లా చీఫ్ ఇంజనీర్ శ్రీనివాస్ గారితో చర్చలు జరిపారు. అధికారుల సహకారంతో తక్షణమే నిజాం సాగర్ ప్రాజెక్ట్ 20 గేట్లు ఎత్తి వరదనీటిని విడుదల చేయడం జరిగింది.ఈ అంశంపై మంత్రి గారితో మాట్లాడి అధికారికంగా నివేదిక (%తీవజూతీవంవత్ఫ్అశీఅ%) కూడా పంపడం జరిగింది. ఎల్లారెడ్డి నియోజకవర్గ రైతులు ఎలాంటి ఆందోళన అవసరం లేదని, పరిస్థితిని ఎప్పటికప్పుడు సమీక్షిస్తూ అధికారులతో సమన్వయం చేస్తానని ఎమ్మెల్యే గారు భరోసా ఇచ్చారు. రైతులకు అండగా ఉంటానని స్పష్టం చేశారు

# మండల కేంద్రంలో ఘనంగా ప్రపంచ ఫోటోగ్రఫీ డే

గాంధారి మండల కేంద్రంలో మంగళవారం రోజు వరల్డ్ ఫోటోగ్రఫీ డేను ఘనంగా నిర్వహించారు. గాంధారి మండల ఫోటోగ్రఫీ యూనియన్ ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకలో పలువురు ఫోటోగ్రాఫర్లు పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ %-% ఫోటోగ్రఫీ కేవలం ఒక వృత్తి మాత్రమే కాకుండా, సమాజానికి అద్దం పట్టే కళ అని తెలిపారు. ఫోటో ఒక క్షణాన్ని శాశ్వతంగా నిలుపుతూ, తరాల తరబడి గుర్తు చేసుకునే విధంగా చేస్తుందని చెప్పారు.సమాజంలో జరుగుతున్న సంఘటనలను నిజానిజాలుగా ప్రజల ముందుకు తీసుకువచ్చే శక్తి ఫోటోగ్రఫీకి ఉందని వివరించారు.ప్రస్తుతం డిజిటల్ యుగంలో ఫోటోగ్రఫీ ప్రాధాన్యత మరింతగా పెరిగిందని, ప్రతి ఒక్కరు ఫోటోలు తీయగలిగే స్థాయికి చేరుకున్నా, ప్రొఫెషనల్ ఫోటోగ్రాఫర్ల కృషి మాత్రం ప్రత్యేకమైందని యూనియన్ సభ్యులు అభిప్రాయపడ్డారు.అంతర్జాతీయ స్థాయిలో ప్రతి ఆగస్టు 19న వరల్డ్ ఫోటోగ్రఫీ డేను జరుపుకుంటున్న నేపథ్యంలో, ఈ రోజును స్ఫూర్తిగా తీసుకుని యువత ఫోటోగ్రఫీ రంగంలో మరింత ముందుకు రావాలని కోరారు.ఈ కార్యక్రమం లో ప్రభు, రమేష్,నవీన్,లాభాన రాము, స్వామి, రాకేష్, తదితరులు పాల్గొన్నారు

# పొన్నూరులో ప్రపంచ ఫోటోగ్రాఫర్ల దినోత్సవం..

ప్రపంచ ఫోటోగ్రఫీ డే ను పురస్కరించుకొని పొన్నూరు ఫోటో అండ్ వీడియో గ్రాఫర్స్ సోషల్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా నిర్వహించుకోవడం జరిగింది . అమ్మ సేవా నిలయం నందలి వృద్ధులకు పండ్లు ,రొట్టెలు పంపిణీ చేయడం జరిగింది. అనంతరం స్థానిక పల్సెస్ మర్చంట్ అసోసియేషన్ హాలు నందు ఫోటో కెమెరా సృష్టికర్త డాగురె చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. కేక్ కట్ చేయడం జరిగింది. అసోసియేషన్ అధ్యక్షుడు మహమ్మద్ జిలాని అధ్యక్షతన జరిగిన సభ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న పొన్నూరు మున్సిపల్ కమిషనర్ ముప్పాళ్ళ రమేష్ బాబు మాట్లాడుతూ సమాజంలో ఫోటోగ్రాఫర్ వీడియో గ్రాఫర్ ల అవసరం ఆవశ్యకత ఉన్నదన్నారు. మారుతున్న కాలానికి అనుగుణంగా ఫోటోగ్రాఫర్లు అప్డేట్ అవ్వాల్సిన అవసరం ఉన్నదన్నారు. సంఘటితంగా ఉన్నప్పుడే సమస్యలను పరిష్కరించుకోవచ్చు అన్నారు. అసోసియేషన్ సభ్యుల అభ్యున్నతికి తన వంతు సహాయ సహకారాలు అందిస్తానన్నారు. అధ్యక్షులు మొహమ్మద్ జిలాని మాట్లాడుతూ ఫోటోగ్రఫీ వృత్తిలో ఉన్న వారు మారుతున్న టెక్నాలజీ ని అందిపుచ్చుకొని మరింత అభివృద్ధి వైపు ముందుకు సాగాలన్నారు. సభ్యుల అభ్యున్నతి కోసం వర్క్ షాప్ లు నిర్వహించడం ద్వారా వృత్తిలో నైపుణ్యాలను ఉనికిపుచ్చుకోవాలన్నారు . కార్యదర్శి డిబిజి తిలక్ మాట్లాడుతూ ఫోటోగ్రఫీ వృత్తి ఎంతో గొప్ప కళ అని ఇటువంటి వృత్తిలో కొనసాగటం గొప్ప విషయం అన్నారు . ప్రతి సభ్యులు మంచి దృక్పథంతో ముందుకు సాగడం ద్వారా అభివృద్ధి సాధ్యమన్నారు. సీనియర్ ఫోటోగ్రాఫర్ రామకృష్ణ మాట్లాడుతూ నిత్యం వర్క్ షాపుల ద్వారా నైపుణ్యాలను పెంపొందించుకోవడంతో పాటు వృత్తిలో ప్రత్యేకత ద్వారా కస్టమర్లను మెప్పించవచ్చు అన్నారు. అప్పుడే మన మనుగడ సాధ్యమని ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా పలువురు సీనియర్ ఫోటోగ్రాఫర్లను మున్సిపల్ కమిషనర్ ముప్పాళ్ళ రమేష్ బాబు చేతుల మీదుగా ఘన సత్కారం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కార్యదర్శి డిబిజీ తిలక్, రామకృష్ణ, వెంకటేశ్వరరావు, సిసి సాంబయ్య, జి సుధీర్, బి రవి, గేరా చంటి, నరసింహారావు, వెంకట్ బి .రామాంజనేయులు, వెంగళరెడ్డి ,నాగార్జున , బాలరాజు, చింతలపూడి శీను ,కిషోర్, బుజ్జి ,ఆంజనేయులు ,గుల్జార్ ,శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

### మంత్రి వాకిటి శ్రీ హరిని కలిసిన
# చంద్రఘడ్ లిఫ్టు రైతులు

:అమరచింత మండలంలోని చంద్రఘడ్ లిఫ్ట్ నిర్వహణపై గ్రామ రైతులు మంగళవారం హైదరాబాదులోని మినిస్టర్ క్వార్టర్ మంత్రి డాక్టర్ వాకిటి శ్రీహరిని కలిశారు. మినిస్టర్ గదగ్గర లిఫ్ట్ ను రిపేర్ చేసి రైతులకు సకాలంలో మోటర్లు నడవాలని భారీ నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డిని కోరారు. మంత్రి వాకిటి శ్రీహరిని కలిసిన వారి చంద్రఘడ్ రైతులు నల్లారెడ్డి, ప్రభాకర్ రెడ్డి, శివారెడ్డి, పసుల రవి ఉన్నారు.

# వీధి కుక్కల వీరంగం రెండు గొర్రెల మృతి.

:వి ఆర్ పురం మండలం రేఖపల్లి పంచాయతీ గొల్లగూడెం గ్రామం లో వీధికుక్కలు వీరంగం 2 గొర్రెలు మృతి, భాదిత రైతు కంపసాటి. లక్ష్మణ్ రావు, వీధి కుక్కలు ని కట్టడి చేయాలనీ కోరుతున్న గొర్రెల కాపరులు. వీధి కుక్కల దాడిలో కొన్ని నికి గాయాలు అయినాయి. ఇంతకు ముందు జరిగిన కుక్కల దాడిలో 25 గొర్రెలు చెడిపోవడం కూడా జరిగింది ఆరోజు పంచాయతీ సెక్రెటరీ, తక్షణమే స్పందించి వీధి కుక్కల్ని పట్టుకుని దూర ప్రాంతాలకు తరలించడం జరిగింది. అలా చేయగలిగితే గొర్రెల కాపరులు ఊపిరి పీల్చుకునే అవకాశం ఉంటుంది. అది జరిగిన ఎడల ఏ క్షణం ఏం జరుగుతుందోనని భయపడు తున్నారు. పంచాయతీ అధికారులు తక్షణమే స్పందించి ఈ వీధి కుక్కలను అరికట్టాలని గొర్రెల కాపరులు కోరి ప్రార్థిస్తున్నారు. రైతు మూడు నరేష్, కాటిబోయిన వినోద్ కుమార్, మేడం వెంకటేష్, కట్టిపోయిన రాజు, మోడెంవీరస్వామి, మోడంపిచ్చయ్య తదితరులు కోరుకుంటున్నారు.

# ఐదుగురు అధ్యాపకులకు ఉస్మానియా విశ్వవిద్యాలయం డాక్టరేట్

.ఉస్మానియా విశ్వవిద్యాలయం 84 వ స్నాతకోత్సవం విశ్వవిద్యాలయం లోని ఠాగూర్ ఆడిటోరియం లో జరిగింది. ఛాన్సలర్ హోదాలో తెలంగాణ గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ,ముఖ్య అతిథిగా ఇస్రో చైర్మన్ డా.వి.నారాయణన్ పాల్గొని డాక్టరేట్ లను అందజేశారు.ప్రభుత్వ డిగ్రీ కళాశాల హయత్ నగర్ లో పనిచేస్తున్న ఐదుగురు అధ్యాపకులకు ఉస్మానియా విశ్వవిద్యాలయం పీహెచ్డీ డాక్టరేటును ఇస్రో చైర్మన్ డాక్టర్. వి.నారాయనన్, మరియు ఉస్మానియా విశ్వవిద్యాలయ వైస్ ఛాన్సర్ ప్రొఫెసర్ ఎం.కుమార్ చేతుల మీదుగా డాక్టరేట్ అవార్డు అందుకున్నారని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సురేష్ బాబు గారు తెలిపారు. పిహెచ్డి అవార్డులు అందుకున్న వారిలో కళాశాల అధ్యాపకులు డాక్టర్ అవేస్ మొహియుద్దీన్, డాక్టర్ డి .మధు, భౌతిక శాస్త్ర అధ్యాపకులు, డాక్టర్ మక్ల, ఇంగ్లీష్ అధ్యాపకులు, డాక్టర్ ఇ .యాదగిరి రెడ్డి, డాక్టర్ వి .నాగరాజ్, రాజనీతి శాస్త్ర అధ్యాపకులు ఉన్నారు. కళాశాల నుంచి ఐదుగురు అధ్యాపకులకు ప్రతిష్టాత్మక ఉస్మానియా విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సర్ ప్రొఫెసర్ కుమార్, మరియు ఇండియన్ స్పేస్ రీసెర్చ్ ఆర్గనైజేషన్(ఇస్రో) చైర్మన్ డాక్టర్ నారాయనన్ చేతుల మీదుగా పిహెచ్డి డాక్టరేట్ అందుకోవడం సంతోషదాయక విషయమని, కళాశాల అధ్యాపకులు పరిశోధనలో రాణించటం, ఆ ఫలితాలు విద్యార్థుల విజ్ఞానానికి, పరిశోధనలకు జిజ్ఞాస ప్రాజెక్టులలో ఎంతగానో ఉపయోగమని, పీహెచ్డీ డాక్టరేట్ అవార్డు గ్రహీతలకు కళాశాల ప్రిన్సిపల్, మరియు అధ్యాపక , అధ్యాపకేతర సిబ్బంది అభినందనలు తెలియచేశారు

# నూతన వధూవరులను ఆశీర్వదించిన దుర్గాప్రసాద్ మాదిగ

తెలంగాణ రాష్ట్ర అంబేద్కర్ యువజన సంఘం.సభ్యుడు కొత్తగట్టు శ్యామ్ కుమారుడి పెండ్లికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన రేణుకుంట్ల దుర్గాప్రసాద్ మాదిగ, వారి బృందం ఈ కార్యక్రమంలో అంబేద్కర్ సంఘ నాయకులు. ఉపాధ్యక్షుడు వెలిసోజు రమణాచారి, కోశాధికారి ఎర్ర నాగరాజు, సంఘం

## కృష్ణమ్మ పరుగులు - లంక ప్రజలకు హెచ్చరికలు



విజయవాడ : పైనుండి చేరుతోన్న వరద నీటి కారణంగా ప్రకాశం బ్యారేజ్ వద్ద కృష్ణమ్మ పరుగులు తీస్తోంది. ప్రస్తుత ఇన్ ఫ్లో, ఔట్ ఫ్లో 3.25 లక్షల క్యూసెక్కులుగా ఉంది. ఇది 5 లక్షల క్యూసెక్కులు వరకు చేరవచ్చని అధికారులు భావిస్తున్నారు.మంగళవారం మధ్యాహ్నంలోపు మొదటి ప్రమాద హెచ్చరిక జారీ చేసే అవకాశం కనిపిస్తోంది. కృష్ణమ్మ ఉగ్రరూపం దాల్చే అవకాశం ఉండడంతో.. ప్రభావిత జిల్లా అధికార యంత్రాంగం అప్రమత్తమైంది. " కృష్ణానది పరీవాహక ప్రాంత ప్రజలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలి. లంక గ్రామ ప్రజలు అప్రమత్తంగా ఉండాలి. వాగులు.. కాలువలు దాటే ప్రయత్నం చేయవద్దు " అని విపత్తుల నిర్వహణ సంస్థ ఎండీ ప్రఖర్ జైన్ ఒక ప్రకటనలో ప్రజలను హెచ్చరించారు. వాయుగుండం ప్రభావంతో గడచిన 24 గంటల్లో.. పాడేరులో 16 సెంమీ వర్షపాతం నమోదైంది. రాష్ట్రమంతటా ఇవాళ తేలికపాటి నుంచి ఓ మోస్తరు వానలు, అలాగే కోస్తా జిల్లాల్లో అక్కడక్కడ భారీ వానలు పడతాయని వాతావరణ శాఖ తెలిపింది. తీరం వెంబడి ఈదురు గాలులు కొనసాగుతాయని పేర్కొంది. వాయువ్య బంగాళాఖాతంలో వాయుగుండం మంగళవారం మధ్యాహ్నానికి దక్షిణ ఒడిశా వద్ద తీరం దాటనుంది. ఈ క్రమంలో.. గడిచిన 24 గంటల్లో ఎపిలో కుండపోత వానలు కురిశాయి. నిన్న రాత్రి నుంచి వానలు తగ్గుముఖం పట్టినప్పటికీ.. ఈరోజు అక్కడక్కడ భారీ వానలు కురుస్తాయని విశాఖ వాతావరణ కేంద్రం తెలిపింది.

## స్త్రీ శక్తి పథకం..మరో గుడ్‌న్యూస్ చెప్పిన ఏపీ సర్కార్



**అమరావతి,:** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రాష్ట్రంలోని మహిళలకు మరో శుభవార్త చెప్పింది. ఉచిత బస్సు ప్రయాణంలో ఘాట్ రూట్లలో కూడా స్త్రీ శక్తి పథకం వర్తింపునకు సీఎం చంద్రబాబు ఆమోదం తెలిపారు. కాగా స్త్రీ శక్తి పథకం కింద ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం విజయవంతంగా కొనసాగుతోంది. రాష్ట్రవ్యాప్తంగా బస్సులు ప్రయాణికులతో నిండిపోయాయి. ఈ పథకం వల్ల బస్సుల్లో రద్దీ బాగా పెరిగింది. సోమవారం ఒక్క రోజే 18 లక్షల మంది ఉచిత ప్రయాణాలు జరిగినట్లు ప్రభుత్వం వెల్లడించింది. జీరో ఫేర్ టికెట్ ద్వారా మహిళలకు రూ.7 కోట్లకు పైగా ఆదా అయినట్లు తెలిపింది. 4 రోజుల్లో 47 లక్షల మంది ప్రయాణం..రూ.19 కోట్ల లబ్ది చేకూరినట్లు తెలిపింది. కాగా ఉచిత ప్రయాణానికి గుర్తింపు కార్డు సాఫ్ట్ కాపీ చూపినా ఉచిత ప్రయాణానికి అనుమతించాలని ఆర్టీసీ అధికారులను సీఎం చంద్రబాబు ఆదేశించారు. తమ ఆధార్ కార్డును డిజిలాకర్‌లో చూపిస్తే ఉచితంగా ప్రయాణించడానికి అనుమతిస్తారు. గుర్తింపు కార్డు సాఫ్ట్ కాపీ చూపినా బస్సుల్లో ఉచిత ప్రయాణానికి ఓకే చెబుతారు. ఘాట్ రూట్లలో కూడా పథకం వర్తింపజేయాలని సూచించారు చంద్రబాబు.

## హీరో విజయ్ ధీమా.. అసెంబ్లీ ఎన్నికల్లో విజయం మాదే..



చెన్నై: రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో విజయం తమదేనని టీవీకే అధ్యక్షుడు, సినీ హీరో విజయ్ ధీమా వ్యక్తం చేశారు. ఈ మేరకు ఆయన సోమవారం ప్రకటన విడుదల చేశారు. పార్టీ స్థాపించినప్పటి నుంచి ప్రజలతో కలిసిపోయి, వారితో మమేకమైన పార్టీగా వచ్చే ఎన్నికల్లో నిరూపించబోతున్నట్టు విజయ్ వెల్లడించారు. మన లక్ష్యాన్ని చేరుకునేందుకు, మన కలల్ని నెరవేర్చుకునేందుకు కొన్ని నెలల సమయం మాత్రమే ఉందన్నారు. 1967, 1977లో వచ్చిన ఎన్నికల ఫలితాలను మళ్లీ 2026లో చూడబోతున్నామని వెల్లడించారు. మహా ప్రజాశక్తిగా ఉన్న మీరంతా కలిసి ఈ కలను నెరవేర్చబోతున్నట్టు పేర్కొన్నారు. 'తమిళ ప్రజలను ప్రాణానికి ప్రాణంగా భావించే ఈ విజయ్ గురించి మీకు బాగా తెలుసు. వచ్చే ఎన్నికల్లో మన పార్టీ విజయం కోసం అభిమానులు, యువతీ యువకులు, మహిళలు, పురుషులు, వృద్ధులు ఇలా చిన్నా పెద్దా అనే తేడా లేకుండా ప్రతి ఒక్కరూ కృషి చేయాలి' అని పిలుపునిచ్చారు. కేవలం ప్రజా సంక్షేమమే ధ్యేయంగా మనసాక్షి ఉన్న ప్రజాపాలన అందిస్తామని, ఇందుకోసం అధికార లక్ష్యం దిశగా పయనిస్తామని, వచ్చే ఎన్నికల్లో తమిళ గడ్డపై సరికొత్త ఫలితాన్ని చూపించడం ఖాయమన్నారు. ఎన్నికలు అనే రాజకీయ యుద్ధంలో గెలుస్తామని, అంతా మంచే జరుగుతుందని, విజయం తథ్యమని విజయ్ ధీమా వ్యక్తం చేశారు.

## సీపీ రాధాకృష్ణన్‌కు మద్దతు కోరిన ప్రధాని మోదీ



న్యూఢిల్లీ: ఉపరాష్ట్రపతి అభ్యర్థిగా పోటీకి దిగిన సీపీ రాధాకృష్ణన్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకోవాలని ప్రధాని మోదీ కోరారు. నేషనల్ డెమోక్రటిక్ అలయన్స్ (ఎన్డీఏ) పార్లమెంటరీ పార్టీ సమావేశం అనంతరం కేంద్ర మంత్రి కిరెన్ రిజిజు మీడియాతో మాట్లాడుతూ.. సీపీ రాధాకృష్ణన్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకోవాలని ప్రతిపక్షాలతో సహా అన్ని పార్టీలకు ప్రధాని నరేంద్ర మోదీ విజ్ఞప్తి చేశారని తెలిపారు. ఎన్డీఏ పార్లమెంటరీ పార్టీ సమావేశానికి హాజరైన సీపీ రాధాకృష్ణన్‌ను ఎన్డీఏ ఎంపీలు, ఫ్లోర్ లీడర్లు స్వాగతించారు. ఆయనకు అభినందనలు తెలియజేశారు. ఎన్డీఏ తరపున ఉపరాష్ట్రపతి అభ్యర్థిగా సీపీ రాధాకృష్ణన్‌ను ఎంపిక చేసినందుకు ప్రధానికి కృతజ్ఞతలు తెలిపారు. ఎన్డీఏ పార్లమెంటరీ పార్టీ సమావేశంలో ప్రధానమంత్రి మోదీ.. సీపీ రాధాకృష్ణన్ పరిచయం చేశారు. ఎన్డీఏతో పాటు అన్ని పార్టీల ఎంపీలు ఉపరాష్ట్రపతి ఎన్నిక కోసం ఎన్డీఏ నిర్ణయించిన అభ్యర్థికి ఏకగ్రీవంగా మద్దతు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. 'ఉపరాష్ట్రపతి ఎన్నికలో తాము రాధాకృష్ణన్‌కు ఏకగ్రీవంగా మద్దతు ఇవ్వాలనుకుంటున్నాం. ఇది మన ప్రజాస్వామ్యానికి, మన దేశానికి, రాజ్యసభను నడపడానికి చాలా ఉపయోగకరంగా ఉంటుందని' ప్రధాని మోదీ పేర్కొన్నారు.

## ఆ ఒక్కటీ నేర్చుకుంటే.. ఏఐతో నో రిస్క్!



పనిచేస్తున్న స్కాట్ గాల్లోవే సొంతంగా ఓ కంపెనీని స్థాపించి దానిని విజయవంతంగా నడిపారు. తరువాత దానిని 130 మిలియన్ డాలర్లకు విక్రయించి భారీ లాభాలు ఆర్జించారు. ఆయన నేటి తరం యువతీ యువకుల కోసం కొన్ని కీలక విషయాలు తెలిపారు. ఉద్యోగం కోసం ప్రయత్నించే అభ్యర్థులకు 'స్టోరీ టెల్లింగ్' నైపుణ్యం చాలా కీలకం. ఇది నా అనుభవంతో

నేటి జాబ్ మార్కెట్లో మెషీన్ లెర్నింగ్, కోడింగ్‌ల హవా నడుస్తోంది. వీటిలో మంచి నైపుణ్యం ఉన్న వారికి ఉద్యోగ అవకాశాలు ఎక్కువగా ఉంటున్నాయి. అయితే ఈ ఉద్యోగాలకు కూడా ఏఐ నుంచి ముప్పు వాటిల్లే ప్రమాదం ఉందని పలువురు అభిప్రాయపడుతున్నారు. కానీ ఓ స్కిల్‌ని మాత్రం ఎట్టి పరిస్థితుల్లోనూ ఏఐ రీప్లేస్ చేయలేదని మీకు తెలుసా? ప్రపంచ వ్యాప్తంగా సాంకేతికత కొత్త పుంతలు తొక్కుతోంది. ప్రతి రంగంలోనూ టెక్నాలజీ ఆధారంగా సేవలు మొదలైపోయాయి. ఇక, టెక్నాలజీకి కొత్త అప్డేట్‌లా అభివృద్ధి చేసిన ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (కృత్రిమ మేధ) అద్భుతాలు చేస్తోంది. గంటల్లో చేసే పనిని నిమిషాలు, సెకండ్లలో చేస్తూ ఆ పనిచేసే మనుషులకు ముచ్చెమటలు పట్టిస్తోంది. ప్రత్యేకించి సాఫ్ట్‌వేర్ లాంటి రంగాల్లో అయితే ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఉద్యోగులకు సవాల్ విసురుతోంది. ఇప్పటికే కొన్ని సాంకేతిక, ప్రోగ్రామింగ్ పనుల్లో ఉద్యోగులకు కృత్రిమ మేధ ప్రత్యామ్నాయంగా మారిపోయింది. కానీ ఓ స్కిల్‌ని మాత్రం ఎట్టి పరిస్థితుల్లోనూ ఏఐ రీప్లేస్ చేయలేదని అమెరికాకు చెందిన మార్కెటింగ్ ప్రొఫెసర్ స్కాట్ గాల్లోవే చెబుతున్నారు..

### కాలం చెల్లని నైపుణ్యం..

న్యూయార్క్ లోని ఓ యూనివర్సిటీలో మార్కెటింగ్ ప్రొఫెసర్‌గా

తెలుసుకున్నాను. పూర్తిగా టెక్నాలజీపైనే ఆధారపడుతున్న ఈ రోజుల్లోనూ, మన మనసులో ఉన్నది అత్యంత ప్రభావవంతంగా చెప్పగలగడం చాలా కీలకం. తగిన సమాచారం, చిత్రాలు, ఇన్ఫోగ్రాఫిక్స్‌తో మన ఆలోచనలను వ్యక్తపర్చడం, ఇతరులకు వాటిపై అవగాహన కల్పించడం చాలా అవసరం. వాస్తవం ఏమిటంటే, కమ్యూనికేషన్ మాధ్యమాలు మారవచ్చు. కానీ చెప్పే విధానానికి మాత్రం ఎప్పుడూ ప్రాధాన్యం తగ్గదు. అందుకే ఈ స్టోరీ టెల్లింగ్ అనేది ఎప్పటికీ కాలం చెల్లని ప్రత్యేకమైన నైపుణ్యమని స్కాట్ వివరించారు.

### అతిగా టెక్నాలజీపై ఆధారపడవద్దు!

నేటి యువత చాట్ జీపీటీ లాంటి ఏఐ టూల్స్‌పై అతిగా ఆధారపడుతున్నారు. కానీ ఇది ప్రయోజనకరమైన అలవాటు కాదు. ఏఐ, కోడింగ్ అవసరమైనప్పటికీ, స్టోరీ టెల్లింగ్ లాంటి విలువైన నైపుణ్యాలను పెంపొందించుకోవాలి. ఒక బ్రాండ్ ప్రతిష్టను పెంచడం లేదా తగ్గించడం అనేది స్టోరీ టెల్లింగ్ పైనే ఆధారపడి ఉంటుంది. రానున్న రోజుల్లో చాట్ జీపీటీ లాంటి అత్యాధునిక టెక్నాలజీలు సైతం కనుమరుగయ్యే అవకాశం లేకపోలేదు. న్యూరల్ నెట్‌వర్క్ వంటి సరికొత్త టెక్నాలజీలు తెరపైకి రావచ్చు, అప్పుడు కోడింగ్‌కు పూర్తిగా ప్రాధాన్యం తగ్గిపోతుంది. కానీ స్టోరీ టెల్లింగ్‌కు ఎప్పుడూ కాలం చెల్లదు.. ఈ కీలక నైపుణ్యాన్ని ప్రతి ఒక్కరూ అలవర్చుకోవాలి. అందుకే.. స్కిల్స్ పెంచుకోవడంపై దృష్టి పెట్టాలి. ఏఐని వాడుకోవాలి కానీ.. దానిపైనే ఆధారపడకూడదు.

### మనిషిలా ఆలోచించలేని రంగాలు..

ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) ఎంత అభివృద్ధి చెందినా కొన్ని వృత్తులకు మాత్రం ప్రత్యామ్నాయంగా మారలేకపోతోంది. ఆయా వృత్తుల్లో మానవులదే పై చేయిగా నిలుస్తోంది. సృజనాత్మకత, భావోద్వేగాలకు సంబంధించిన మేధస్సు, ప్రాబ్లమ్ సాల్వింగ్ లాంటి ముఖ్యమైన పనుల్లో మనుషులను ఏఐ రీప్లేస్ చేయలేదు. అందులోనూ కౌన్సిలింగ్, ట్రస్ట్, ఎమోషనల్ కనెక్షన్‌తో సంబంధం ఉన్న పనులను చేయడం ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ తరం కాదు. ఎందుకంటే చికిత్సకు సంబంధించిన పనులు, కౌన్సిలింగ్, సలహాలు ఇచ్చేందుకు మనసు, భావోద్వేగాలతో ముడిపడి ఉంటుంది. ఆర్టిస్టుల విషయంలో అంతే.. ఆర్ట్ అనేది పూర్తిగా ఓ మానవ స్పర్శ. దానిని మనుషులు మాత్రమే ఫీల్ అయ్యి వేయగలరు. ఆర్ట్‌లో హ్యూమన్ టచ్ చూపించిన ప్రభావం ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ చూపించలేదు. అలాగే వ్యూహకర్తలు, విశ్లేషకులు విషయంలోనూ అంతే. వీరు ప్రతికూల సమయాల్లో వ్యూహాత్మకంగా ఆలోచించి పరిస్థితికి తగినట్టుగా క్లిష్టమైన నిర్ణయాలు తీసుకుంటారు. కానీ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ అలా కాదు. అది కేవలం డేటాను మాత్రమే విశ్లేషిస్తుంది. మనిషిలాగా దూరదృష్టితో ఆలోచించలేదు. ఇలా ఎన్నో రంగాలు ఏఐ మనుషులను రిప్లేస్ చేయలేనివి ఎన్నో ఉన్నాయి.

### ఫండమెంటల్స్‌పై పట్టు సాధించాలి!

ఏఐ శక్తిసామర్థ్యాలు రోజురోజుకూ గణనీయంగా పెరుగుతున్నప్పటికీ ఫౌండేషనల్ కంప్యూటేషనల్ థింకింగ్, సిస్టమ్ డిజైన్ నైపుణ్యాలు ఇప్పటికీ చాలా కీలకం. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ కోడింగ్‌లో సహాయం చేయగలిగినప్పటికీ.. అది ఇప్పటికీ లాజికల్‌గా ఆలోచించే, నిర్మాణాత్మక మార్గదర్శకత్వాన్ని అందించే సామర్థ్యంపై ఎక్కువగా ఆధారపడుతుంది. కాబట్టి మీరు సాఫ్ట్‌వేర్ ఇంజనీర్ అయితే నిజమైన ఫండమెంటల్స్‌పై పట్టు సాధించమని సత్య నాదెళ్ల సందేశం ఇచ్చారు. కాకపోతే ఏఐతో మనం చేసే పని విధానం మారుతుంది. ఇప్పటివరకు మనం కోడ్ రాశాం. ఏఐతో ఆ అవసరం ఉండకపోవచ్చు. మనమందరం మరింత సాఫ్ట్‌వేర్ ఆర్కిటెక్ట్‌లుగా మారబోతుండవచ్చు అని వివరించారు. ప్రపంచంలో ఎన్ని నూతన సాంకేతికలు వచ్చినా, మనుషులు మాత్రమే చేయగలిగిన రంగాలు ఎన్నో ఉన్నా యి. కాబట్టి నిరుద్యోగులు నిరాశ చెందకుండా మారుతున్న టెక్నాలజీకి అనుగుణంగా కొత్త కొత్త కోర్సులు నేర్చుకుంటే ఏఐ రిప్లేస్ చేయలేని ఉద్యోగాలలో సెటిల్ కావొచ్చు!

## తెలంగాణ బీసీ రిజర్వేషన్ బిల్లు.. చట్టం ముందు నిలిచేనా..?




తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పంచాయతీ రాజ్ చట్టంలోని సెక్షన్ 285%ూ%ను సవరించి స్థానిక సంస్థల ఎన్నికల్లో వెనుకబడిన తరగతుల (బీసీ) రిజర్వేష న్లను 42 శాతానికి పెంచాలని నిర్ణయిం చింది. అయితే ఈ ప్రయత్నం రాజకీ యంగా ఆకర్షణీయమైనప్పటికీ, రాజ్యాంగబద్ధమైన పరిమితులు, సుప్రీంకోర్టు తీర్పులు, గత అనుభవాలు దీని చట్టపరమైన బలాన్ని సందేహాస్ప దంగా చేస్తున్నాయి. ఈ వ్యాసం బీసీ రిజర్వేషన్ల చరిత్ర, రాజ్యాంగ నిబంధనలు, సుప్రీంకోర్టు తీర్పులు, తెలంగాణ జనాభా డేటా, తమిళనాడు మోడల్‌ను పరిశీలిస్తూ, సామాజిక న్యాయం కోసం సాధ్యమైన మార్గాలను సమగ్రంగా విశ్లేషిస్తుంది.

### చారిత్రక నేపథ్యం..

భారత రాజ్యాంగం ఆర్టికల్ 38 ప్రకారం, సామాజిక, ఆర్థిక, రాజకీయ సమానత్వాన్ని సాధించడానికి బలహీన వర్గాల సంక్షేమం కోసం ప్రభుత్వం పని చేయాలి. ఆర్టికల్ 15(4), 16(4)లు విద్య, ఉద్యోగ రంగాల్లో బీసీలకు రిజర్వేషన్లను కల్పించే అధికారాన్ని రాష్ట్రాలకు ఇస్తాయి. అయితే, బీసీ రిజర్వేషన్ల చట్టపరమైన ప్రయాణం అనేక సవాళ్లను ఎదు ర్కొంది. మొదటగా చంపకం దొరై రాజన్ వర్సెస్ స్టేట్ ఆఫ్ తమిళనాడు (1951), ఈ కేసులో తమిళనాడులో బీసీ రిజర్వేషన్లను సుప్రీంకోర్టు చెల్లవని తేల్చింది. దీనివల్ల ఆర్టికల్ 15(4)ను చేర్చేందుకు మొదటి రాజ్యాంగ సవరణ జరిగింది. ఇక అనంతరామన్ కమిషన్ (1970), బీసీలకు రిజర్వేషన్ల అమలుకు శాస్త్రీయ ఆధారాలను సిఫారసు చేసింది. అలాగే ఇందిరా సహాని వర్సెస్ యూనియన్ ఆఫ్ ఇండియా (1992) ప్రకారం, రిజర్వేషన్లు 50 శాతం సీలింగ్‌ను మించకూడదని, కులాన్ని బీసీల గుర్తింపుకు ప్రధాన ఆధారంగా పరిగణించ వచ్చని సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చింది. కృష్ణమూర్తి కేసు (2010) ప్రకారం స్థానిక సంస్థల రిజర్వేషన్లకు 'ట్రిపుల్ టెస్ట్' (సమగ్ర సర్వే, శాస్త్రీయ డేటా, 50% సీలింగ్) నిబంధనను పేర్కొంది. జై శ్రీలక్ష్మణరావు పాటిల్ వర్సెస్ స్టేట్‌ఆఫ్ మహా రాష్ట్ర (2021) ప్రకారం మహారాష్ట్రలో మరాఠాలకు 16 శాతం రిజర్వేషన్ 50% సీలింగ్‌ను మించినందున రద్దు చేయబడింది. మహారాష్ట్ర స్థానికసంస్థల కేసు (2021) 27 శాతం బీసీ రిజర్వేషన్ కూడా సీలింగ్‌ను మించినందున కొట్టివేయబడింది.

### లేటైతే వీరికే ఎక్కువ నష్టం!

ప్రస్తుతం తెలంగాణరాష్ట్రంలో బీసీలకు ఇస్తున్న రిజర్వేషన్లు 29 శాతం. వాటిని 2023 ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ కామారెడ్డి బీసీ డిక్లరేషన్‌లో స్థానిక సంస్థల్లో 42 శాతం రిజర్వేషన్, విద్య, ఉద్యోగ రంగాల్లో సముచిత రిజర్వేషన్లను కల్పిస్తామని హామీ ఇచ్చింది. ఇప్పుడు ఆ పార్టీనే ప్రభుత్వం ఏర్పచగా ఇచ్చిన హామి మేరకు 42 శాతం రిజర్వేషన్‌కు సవరణ ప్రయత్నం జరుగుతోంది, కానీ ఇది చట్టపరమైన సమీక్షలో నిలబడే అవకాశం తక్కువ. ఎందుకంటే రాష్ట్ర ప్రభుత్వం కుల గణన సర్వే పూర్తి చేసినప్పటికీ, డేటా బయట పెట్టలేదు. రాష్ట్రంలో బీసీలు జనాభాలో సగానికి పైగా ఉన్నప్పటికీ, విద్య, ఉద్యోగ, రాజకీయ రంగాల్లో వారి ప్రాతినిధ్యం తక్కువగా ఉంది. అయితే, ఈ కుల గణన డేటా బహిర్గతం కాకపోవడం వల్ల, అత్యంత వెనుకబడిన కులాల సామాజిక, ఆర్థిక, విద్యా స్థితిగతులను గుర్తించడం కష్టం. అలాగే తెలంగాణలో 42 శాతం బీసీ రిజర్వేషన్, ఎస్సీ (15.45%), ఎస్టీ (9.34%) రిజర్వేషన్లతో కలిపితే 66.79%కు చేరుతుంది, ఇది 50% సీలింగ్‌ను మించుతుంది. డేటా విడుదల చేయకపోవడంతో శాస్త్రీయ ఆధారాలు లేవని ఈ రిజర్వేషన్ చట్టపరమైన సమీక్షలో రద్దయ్యే ప్రమాదం ఉంది. స్థానిక సంస్థల ఎన్నికలు 12,900 గ్రామ పంచాయతీలకు పరిమితం. కానీ ప్రభుత్వం 2026 నాటికి లక్ష ఉద్యోగాల భర్తీ చేస్తామని ప్రకటన చేసింది. ఆ లోపు 42 శాతం రిజర్వేషన్ అమలు కాకపోతే బీసీలు తీవ్ర నష్టం చవి చూస్తారు. విద్య, ఉద్యోగ రంగాల్లో వేలాది బీసీలు అవకాశాలను కోల్పోతారు.

### తమిళనాడు మోడల్ అమలు కావాలంటే..

తమిళనాడు 69 శాతం రిజర్వేషన్‌ను (ఎస్సీ18%, ఎస్టీ1%, బీసీ 50%) అమలు చేస్తోంది, ఇది 50% సీలింగ్‌ను అధిగమించింది. ఈ విజయం వెనుక కారణాలు.. అంబ శంకర్ కమిషన్ (1980). ఆ కమిషన్ నివేదిక ప్రకారం ఎం.జి. రామచంద్రన్ బీసీ రిజర్వేషన్‌ను 31% నుండి 50%కి పెంచారు. అగ్రకులాల నిరసనలు, సుప్రీంకోర్టు పిటిషన్ల తర్వాత, అంబశంకర్ కమిషన్ శాస్త్రీయ డేటాతో రిజర్వే షన్‌ను సమర్థించింది. ఇక జయలలిత చొరవతో ఆ రాష్ట్రంలో రిజర్వేషన్ చట్టాన్ని రాజ్యాంగంలోని 9వ షెడ్యూల్‌లో చేర్చారు. దీనివల్ల సుప్రీంకోర్టు సమీక్ష నుండి రక్షణ లభించింది. తెలంగాణలోనూ తమిళనాడు మాదిరిగా 42 శాతం రిజర్వేషన్ అమలు కావాలంటే కుల గణన డేటాను బహిర్గతం చేసి, అత్యంత వెనుకబడిన కులాల స్థితిగతులను శాస్త్రీయంగా నిర్ధారించాలి. అలాగే అంబ శంకర్ కమిషన్ తరహాలో రిజర్వేషన్‌ను సమర్థించే స్వతంత్ర కమిషన్ నివేదికను సిద్ధం చేయాలి. రాజకీయ వ్యూహంలో భాగంగా కాంగ్రెస్ ప్రభుత్వం రాజకీయ సమైక్యతను ప్రదర్శించి అఖిలపక్ష సమావేశం బీఆర్ఎస్, బీజేపీతో సహా అన్ని పార్టీల మద్దతును సమీకరించి, ఏకాభిప్రాయం కుదర్చాలి. అన్నీ పార్టీలు కలిసి కేంద్రంపై ఒత్తిడి ఈ రిజర్వేషన్‌ను 9వ షెడ్యూల్‌లో చేర్చేందుకు చొరవ తీసుకోవాలి. బీసీ సమాజం అప్రమత్తంగా ఉండి, రాజ్యాంగ బద్ధమైన ఉద్యమం ద్వారా సామాజిక, ఆర్థిక, రాజకీయ న్యాయాన్ని సాధించాలి.

## అన్నదాతలకు ఎరువుల కరువు




ఖరీఫ్ రైతుకు అదనకు అవసరమైన యూరియా పుట్టని దుస్థితి దాపురించడం 'డబుల్ ఇంజిన్' సర్కార్ తలకెత్తుకున్న విధానాల తాలూకు దుష్పరిణామం. ఎరువులపై రైతులకు ఇచ్చే సబ్సిడీని భారంగా భావించిన కేంద్ర బిజెపి ప్రభుత్వం బడ్జెట్‌లో నిధులను దిగ్గోసి, తన దుర్మార్గం నుంచి రైతుల దృష్టి మళ్లించేందుకు పర్యావరణం, ప్రజల ఆరోగ్యం అనే సుభాషితాలను లంకించుకుంది. ప్రకృతి సేద్యం, సేంద్రియ సాగు, జీవ ఎరువుల ముసుగులో రాష్ట్రాల ఎరువుల కేటాయింపులకు కోతలు విధించింది. గతేడాది అమ్మకాలపై పది శాతం కేటాయింపులు కత్తిరించింది. మన రాష్ట్రంలో నిరుడు 39 లక్షల టన్నుల అమ్మకాలు జరగ్గా 35 లక్షల టన్నులకు ఈ ఏడాది కేటాయింపులు కుదించబడ్డాయి. నాలుగు లక్షల టన్నులు తగ్గిపోయాయి. కేంద్రంలో, రాష్ట్రంలో 'డబుల్ ఇంజిన్' సర్కార్ అని పరవశించిపోతున్న టిడిపి కూటమి కేంద్రం ఎరువుల కేటాయింపులను తగ్గిస్తే మారు మాట్లాడకుండా తలాడించింది. ఎ.పి.కి చెందిన కేంద్ర మంత్రులు, ఎన్‌డిఎ ఎంపిలు ప్రధాని మోడీని మాటమాత్రం అడగలేదు. అన్యాయం జరిగితే ప్రశ్నిస్తాననే జనసేన అధినేత, డిప్యూటి సిఎం పవన్ నోరు మెదపలేదు. వ్యవసాయ రాష్ట్రమైన ఆంధ్రప్రదేశ్‌కు, ఇక్కడి రైతాంగానికి మోడీ ప్రభుత్వం అన్యాయం తలపెట్టినా కూటమి నేతలు చోద్యంచూస్తూ తమది 'మంచి ప్రభుత్వం' అనడం సుతరాం నప్పదు. ఏటికేడు ఐదు నుంచి పది శాతం ఎరువుల వినియోగం పెరుగుతున్న విషయం తెలియనిది కాదు. ఆ మేరకు కేంద్రం కేటాయింపులు పెంచాల్సిందిపోయి కుదించడటం సేద్యాన్ని, రైతులను ఉద్దేశపూర్వకంగా నిర్లక్ష్యం చేయడమే. 2024 ఖరీఫ్‌లో ఎ.పి. యూరియా వినియోగం 6.32 లక్షల టన్నులు కాగా 2025లో 6.22 లక్షల టన్నులకు కేటాయింపు తగ్గింది. నెలనెలా కేటాయింపులు, వచ్చినది చూస్తే కోత ఇంకా ఎక్కువే.ఉదాహరణకు జులైలో 3.05 లక్షల టన్నుల యూరియా రావాల్సి ఉండగా 2.85 లక్షల టన్నులే వచ్చాయి. ఈ కోతలు ఒక వైపు కొనసాగుతుండగా, గతేడాది ఖరీఫ్‌లో ఎప్పటి కంటే నైరుతి రుతుపవనాలు ఈ మారు మే 26న రాష్ట్రంలోకి ప్రవేశించడంతో సీజన్ నెల రోజులు ముందుకొచ్చింది. రాయలసీమ, మరికొన్ని ప్రాంతాల్లో రైతులు ముందస్తుగా పంటలు సాగు చేయడంతో ఒక్కసారిగా యూరియాకు డిమాండ్ వచ్చింది. ధరలు, తెగుళ్లు, నీటి సదుపాయం ఇత్యాది కారణాలతో రైతులు పంటలను మారుస్తున్నారు. యూరియా డిమాండ్‌కు పంటల సరళిలో చోటు చేసుకున్న మార్పులు కొంత వరకు కారణం. కేంద్రం కోతలను మేనేజ్ చేసే పనిలో వ్యవసాయశాఖ తలమునకలై ఈ పరిస్థితులను అంచనా వేయలేకపోయింది. ఇవన్నీ కలిసి ఖరీఫ్ రైతును ఎరువుల కోసం రోడ్డెక్కేలా చేన్నాయి. ఎరువులు అందుబాటులో ఉన్నాయని కొరత లేదని ప్రభుత్వం ఎంతగా మభ్యపెట్టాలని ప్రయత్నించినా ఆ ప్రచారంలో నిజం లేదనడానికి పెద్ద పెద్ద క్యూలైన్లలో గంటల కొలది పడిగాపులు పడుతున్న అన్నదాత అవస్థలు కళ్లకుకడుతున్నాయి. సగం జిల్లాల్లో యూరియా, డిఎపి లభ్యత అవసరం కంటే తక్కువగా ఉందని ప్రభుత్వ గణాంకాలే వెల్లడిస్తున్నాయి. ప్రభుత్వం డిబిటి లెక్కలతో పొంతన లేకుండా మాట్లాడుతోంది. మార్క్‌ఫెడ్ వద్ద బఫర్ స్టాక్ అంటున్నా ఎటు తరలుతున్నాయో తెలీదు. పిఎసిఎస్‌లు, ఇతర ప్రభుత్వ సంస్థలకు చేరిన ఎరువులు స్థానిక అధికార కూటమి నేతల అదుపులోకి వెళుతున్నాయి. ఇదే అదనుగా ప్రైవేటు డీలర్లు బ్లాక్ చేసి అధిక ధరలకు అమ్ముతున్నారు. వేరే ఎరువుకు లింక్ పెట్టి సొమ్ము చేసుకుంటున్నారు. కేంద్ర ప్రభుత్వమే పెద్ద ఎత్తున నానో ఎరువులను అంటగట్టడంతో వాటిని వదిలించుకునేందుకు తంటాలు పడుతున్నారు. క్షణాల్లో సమాచారం అందించే ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, వాట్సాప్, రియల్ టైం గవర్నెన్స్‌లు, డాష్ బోర్డులు రైతుల యూరియా కష్టాలను ఎందుకు పసిగట్టలేకపోతున్నాయో ముఖ్యమంత్రికి, ప్రభుత్వానికే తెలియాలి. టిడిపి కూటమి ప్రభుత్వం కేంద్రంపై ఒత్తిడి చేసి రాష్ట్రానికి అవసరమైన ఎరువులను సాధించడమే సమస్యకు పరిష్కారం. శాస్త్రీయంగా రుజువుకాని, రైతులు ఇష్టపడని నానో ఎరువులను తిరస్కరించాలి. రైతులకు మేలు చేసే విధంగా వ్యవసాయశాఖతో పని చేయించాలి. సన్నద్ధతే ఎరువుల వెతల నుంచి అన్నదాతలకు ఉపశమనం.



Edited, Printed, Published & Owned by CH.RAM REDDY Published from CRR publications, D.No.1-144/1, Near Apple Hospital Mothinagar, Balanagar Mandal, Ranga Reddy Dist.Telangana State and printed at Gayatri Printers, near Apple Hospital Mothinagar, Balanagar Mandal, Rangareddy Dist,Telangana state.RNI NO:APBIL/2013/50718 Editor CH.RAM REDDY EMAIL: Localguide9999@gmail.com web:www.localguidenews.com,contact:8977761499